


www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY — నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 16 ఆదివారం | ఫిబ్రవరి 2025 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 152

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur




# నేనలా అనలేదు

- మోడీపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయలేదు
- ఢిల్లీ పర్యటనలో మీడియాతో సీఎం రేవంత్ చిట్‌చాట్
- మోడీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పా
- పుట్టుకతో బీసీ కాదు కాబట్టే బీసీల పట్ల ప్రధాని మోదీకి చిత్తశుద్ధి లేదని అన్నా..

2



న్యూదిల్లీ-నవభూమిబ్యూరో

ప్రధాని నరేంద్ర మోడీపై తాను వ్యక్తిగతంగా ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేయలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఢిల్లీ పర్యటనలో భాగంగా శనివారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సుమారు గంటపాటు సమావేశమయ్యారు సీఎం రేవంత్ రెడ్డి. తాజా రాజకీయ పరిస్థితులపై ఆయన చర్చించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలపై ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. రాహుల్ గాంధీతో భేటీ అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కులగణన దేశానికి రోడ్ మ్యాప్ అని అన్నారు. కులగణన ద్వారా ప్రజా సంక్షేమానికి బాటలు వేస్తున్నామని చెప్పారు. కులగణన, ఎస్సీ వర్గీకరణలో తెలంగాణ ఒక రోల్ మోడల్ అని అన్నారు. రాహుల్ గాంధీ చెప్పింది తాను ఖచ్చితంగా చేస్తానని చెప్పారు. తెలంగాణలో కులగణన సమగ్రంగా నిర్వహించామని సీఎం రేవంత్ తెలిపారు. ఇందులో వెల్లడైన వివరాల ఆధారంగా భవిష్యత్తులో కమిషన్ గానీ కమిటీ గానీ వేసి ప్రజలకు ఏ విధంగా సంక్షేమ ఫలాలు చేరువ చేయాలనే దానిపై కసరత్తు చేస్తామన్నారు. ఇక, ప్రధాని నరేంద్ర మోడీపై తాను వ్యక్తిగతంగా ఏమీ దూషించలేదని రేవంత్ రెడ్డి తెలిపారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పానని అన్నారు. పుట్టుకతో బీసీ కాదు కాబట్టే బీసీల పట్ల ఆయనకు చిత్తశుద్ధి లేదని అన్నట్లు తెలిపారు. తన వ్యాఖ్యలను కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ వక్రీకరించారన్నారు. ప్రధాని హోదాను తగ్గించే వ్యాఖ్యలు చేయలేదన్నారు. ప్రధాని మోడీ లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని అన్నాను.. కిషన్ రెడ్డి కూడా అదే మాట చెప్పారు అని రేవంత్ తెలిపారు. కాకపోతే ఎప్పుడు బీసీగా మారారు అన్న తేదీ సమయం విషయంలో తేడా ఉండొచ్చన్నారు. ఈ

# నేటి నుంచి కులగణన రీ-సర్వే

- ఫోన్ చేస్తే ఇంటికొచ్చి సర్వే చేస్తారు
- 16-28 వరకు కులగణన వివరాల నమోదు
- జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ప్రత్యేక కాల్ సెంటర్ నెం:040-21111111 ఏర్పాటు

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ సర్కారు నిర్వహించిన సర్వేలో దాదాపు 3 లక్షల కుటుంబాలకు పైగా తమ వివరాలను నమోదు చేసుకోలేదు. కులగణన సర్వేలో పాల్గొనని వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. కులగణనలో నమోదు చేసుకోని వారు ఈ నెల 16 నుంచి 28 వరకు నమోదు చేసుకోవచ్చని ప్రభుత్వం సూచించింది. కులగణన వివరాల నమోదుకు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ప్రత్యేక కాల్ సెంటర్ 040-21111111ను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కాల్ సెంటర్ పని చేయనుంది. ఇప్పటి వరకు కులగణన సర్వేలో నమోదు కాని కుటుంబ సభ్యులు మాత్రమే కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి పూర్తి వివరాలు ఇవ్వాలి. ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, అడ్రస్‌తో పాటు పోస్టల్ పిన్ కోడ్ నంబర్‌ను తెలియజేయాల్సి ఉంటుంది. ఫోన్ చేసిన వాళ్లు ఇచ్చిన అడ్రస్ ప్రకారం ఎన్యుమరేటర్లు వారి ఇంటికి వెళ్లి కులగణన చేయనున్నారు. మొబైల్ నంబర్‌తో సెర్చ్ చేసి సంబంధిత వ్యక్తి పాత డేటా బేస్‌లో నమోదు అయ్యారా లేదా అనే వివరాలను పరిశీలించనున్నారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఇతర జిల్లాల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్ ను స్వీకరించి ఆయా జిల్లా కలెక్టర్లకు ఫార్వార్డ్ చేయనున్నారు. మరోవైపు ఎంపీడీవో కార్యాలయం, వార్డు ఆఫీసులకు వెళ్లి కూడా వివరాలు నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించారు. తెలంగాణలో 3,56, 323 కుటుంబాలు కులగణన సర్వేలో పాల్గొనలేదని అధికారులు చెప్పారు గతేడాది నవంబర్ 6 నుంచి డిసెంబర్ 25 వరకు ప్రభుత్వం మొదటి సారి కులగణన సర్వే నిర్వహించిన సంగతి తెలిసిందే. దాదాపు 50 రోజుల పాటు ఈ సర్వేలో భాగంగా వివరాలను సేకరించారు. వివరాలు సేకరించిన అనంతరం ఓ రిపోర్టును ప్లానింగ్ కమిషన్

## లవ్ జిహాద్‌కు వ్యతిరేకంగా
# మహా అడుగులు

- ఇప్పటికే లవ్ జిహాద్ నిరోధక చట్టాలను అమలు చేస్తున్న పలు రాష్ట్రాలు
- ఓ ప్రత్యేక కమిటీని వేసిన మహారాష్ట్ర ప్రభుత్వం
- ప్రత్యేక చట్టాన్ని రూపొందించనున్న కమిటీ

2

ముంబై-నవభూమిబ్యూరో

మన దేశంలో పలు చోట్ల లవ్ జిహాద్ వ్యవహారాలు కలకలం రేపుతున్నాయి. తాజాగా లవ్ జిహాద్ పై ఉక్కుపాదం మోపేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. లవ్ జిహాద్ కు వ్యతిరేకంగా చట్టాన్ని తీసుకురాబోతోంది. దీనికి సంబంధించి డీజీపీ సంజయ్ వర్మ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఏడుగురు సభ్యులతో కూడినన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో మహిళా శిశు సంక్షేమం, మైనార్టీ వ్యవహారాలు, సామాజిక న్యాయం, న్యాయ వ్యవస్థ, హోం

## అక్షరాలా
# రూ.100 కోట్లు

- విద్యుత్ శాఖ ఏడీఈ ఆస్తుల విలువ రూ.100 కోట్లకు పైనే
- రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఏడీఈ
- హైదరాబాద్, రంగారెడ్డి, కరీంనగర్ జిల్లాల్లో స్థిరాస్తులు
- 22 ఎకరాల వ్య.భూమి, ఖాళీ స్థలాలు, విల్లా, భవనాలు

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో లంచం తీసుకుంటూ పట్టుబడిన విద్యుత్ శాఖ ఏడీఈ సతీశ్ రెడ్డి ఆస్తులు రూ.100 కోట్లకు పైగా ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఏడీఈ సతీశ్ రెడ్డి రూ.50 వేలు లంచం తీసుకుంటూ నిన్న ఏసీబీకి

# విస్తరణ నా చేతుల్లో లేదు

- తెలంగాణ కేబినెట్ విస్తరణ అనేది నా ఒక్కడి చేతుల్లో లేదు
- పీసీసీ కార్యవర్గం, మంత్రివర్గ విస్తరణ తదితర అంశాలపై కొందరు పైశాచిక ఆనందం కోసం ఊహాగానాలు వ్యాప్తి
- అధిష్టానం ఎవరిని నిర్ణయిస్తే వారిని తీసుకుంటాం
- రాహుల్‌గాంధీ ఆదేశాల మేరకు నడుచుకుంటాం

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా శనివారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని సీఎం రేవంత్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా సుమారు గంటపాటు వివిధ అంశాలపై చర్చించారు. రాహుల్‌తో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ ఆదేశాలను పాటిస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో బహిరంగ సభ ఉంటుందని, దానికి రాహుల్ గాంధీని ఆహ్వానించినట్లు చెప్పారు. తెలంగాణ కులగణనపై సమగ్రంగా రాహుల్ గాంధీకి వివరించినట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ కులగణన దేశానికి రోల్ మోడల్ అని అన్నారు. ప్రతిపక్షా లు కావాలనే కులగణనపై రాద్ధాంతం చేస్తున్నా యని మండిపడ్డారు. రాజకీయ కోణంలో కాదు.. ప్రజా సంక్షేమ కోణంలోనే కులగణన జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజలను ఉద్రేకపరిచే ప్రయత్నం ప్రతిపక్షాలు చేస్తున్నాయన్నారు. సర్వేలో ఎక్కడా తప్పు జరగలేదన్నారు. అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు బిల్లు పంపిస్తామని చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా నడిచుకుం టామన్నారు. సుప్రీంకోర్టు తీర్పు కంటే ముందే కేటీఆర్ ఏదేదో చెప్తున్నాడని సీఎం రేవంత్ అన్నారు. సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లు ఏ పార్టీలో గెలిచి, ఏ పార్టీలో మంత్రులుగా పనిచేశారని రేవంత్ ప్రశ్నించారు. ఇక, తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై ఆయన మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను కొందరికి నచ్చకపోవచ్చని.. తనను కొందరు అంగీకరించకపోవచ్చని సీఎం రేవంత్ అన్నారు. కానీ, తన పని తాను చేస్తున్నట్లు చెప్పారు. తనను ప్రశ్నించే పరిస్థితి తెచ్చుకోనని అన్నారు. కాంగ్రెస్ తరపున ప్రజలకు హామీ ఇచ్చింది తాను.. అమలు చేయకపోతే అడిగేది తననే అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కొంతమంది తనపై అబద్ధపు ప్రచారాలు చేసి.. పైశాచిక ఆనందం పొందుతున్నారని రేవంత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ

## ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో
# తొక్కిసలాట

- తొక్కిసలాటలో 15 మంది మృతి
- స్పృహకోల్పోయిన మహిళలు..పలువురికి గాయాలు
- ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాకు వెళ్లేందుకు
- పెద్ద ఎత్తున ప్రయాణికులు రావడంతో రద్దీ

2



న్యూదిల్లీ-నవభూమిబ్యూరో

న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో శనివారం రాత్రి తొక్కిసలాట చోటు చేసుకుంది. భారీ సంఖ్యలో ప్రయాణికులు తరలిరావడంతో ప్లాట్‌ఫాం నెంబర్ 14, 15లో తొక్కిసలాట చోటు చేసుకుంది. 15మంది ఈ ఘటనలో చనిపోయారు. మరో నలుగురు మహిళలు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. మరో 15 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. వెంటనే అప్రమత్తమైన అధికారులు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. స్పృహ కోల్పోయిన మహిళలకు సీపీఆర్ చేసి సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. ఇతర గాయపడిన ప్రయాణికులను కూడా ఆస్పత్రులకు తరలితంచి చికిత్స అందిస్తున్నారు. కాగా, ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాకు వెళ్లేందుకు పెద్ద ఎత్తున ప్రయాణికులు న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌కు రావడంతోనే తొక్కిసలాట చోటు చేసుకుందని తెలుస్తోంది. ఈ తొక్కిసలాట ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. కానీ, దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. అయితే, రైల్వే అధికారులు మాత్రం ఎలాంటి తొక్కిసలాట జరగలేదని చెబుతున్నారు. టికెట్లు లేని ప్రయాణికులు ఒక్కసారిగా రావడమే ఇందుకు కారణమని అధికారులు అనుమానిస్తున్నారు. న్యూఢిల్లీ రైల్వే స్టేషన్లో పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు రైల్వే అధికారులు, ఢిల్లీ పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే అంబులెన్స్‌లు రైల్వేస్టేషన్ వద్దకు చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించాయి. ఈ ఘటన నేపథ్యంలో రైల్వే స్టేషన్‌కు భారీగా పోలీసులు చేరుకున్నారు. టికెట్లు లేకుండా ప్రయాణికులు ఎలా వచ్చారో తెలుసుకునేందుకు దర్యాప్తు జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. 50 కోట్లు దాటిన

## రహస్యంగా జగన్ బిల్డింగ్
# కాంట్రాక్టర్ బిల్లుల క్లియర్?

- రుషికొండ ప్యాలెస్ కాంట్రాక్టరుకు బిల్లులు చెల్లింపు
- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సీరియస్..
- కాంట్రాక్టరుకు బిల్లులు ఎందుకు చెల్లించారో వివరణ ఇవ్వాలని మంత్రి పయ్యావుల బాధ్యులకు ఆదేశం

2



న్యూదిల్లీ-నవభూమిబ్యూరో

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఇంకా వైసీపీ హవా కొనసాగుతుందనే విమర్శలకు మరో ఆధారం లభించింది. రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వంలో కీలక శాఖల్లో పనిచేసిన అధికారులు ఇంకా అక్కడే కొనసాగుతున్నారు. వారిలో కొందరు ఇప్పటికీ విపక్ష వైసీపీకి సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో ఆర్థికశాఖలో ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. దీంతో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ఇందుకు కారణమైన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల ఏర్పాటులో భాగంగా విశాఖలో రుషికొండపై సీఎం జగన్ కోసం భారీ భవనం నిర్మించారు. విలాసవంతమైన ఈ భవనాన్ని ఇప్పటికే పలుమార్లు తనిఖీలు చేసిన సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు.. దీన్ని ఏం చేయాలనే దానిపై మాత్రం ఇప్పటికీ నిర్ణయం తీసుకోలేకపోయారు. ఇలాంటి సమయంలో గతంలో ఈ భవనం కట్టిన కాంట్రాక్టర్లకు ఆర్థిక శాఖలో అధికారులు పెండింగ్ లో ఉన్న బిల్లులు చెల్లించేసినట్లు తెలుస్తోంది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలు లేకుండా, అనుమతి కూడా లేకుండా కొందరు అధికారులు రుషికొండ ప్యాలెస్ కు ససంబంధించిన కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించేసినట్లు తెలుస్తోంది.

# వైసీపీకి భారీ ఎదురుదెబ్బ

- ఒక్కసారిగా 10 మంది కార్పొరేటర్లు జంప్..

**కాకినాడ-నవభూమిబ్యూరో:** జిల్లాలో వైసీపీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఒక్కొక్కరిగా వైసీపీని వీడుతూ ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి షాక్ ఇస్తున్నారు. ఇప్పటికే తుని పట్టణానికి చెందిన ముగ్గురు వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరగా.. అదే పార్టీకి చెందిన మరో 10 మంది కౌన్సిలర్లు తాజాగా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో మొత్తం 13 మంది కౌన్సిలర్లు వైసీపీకి గుడ్ బై చెప్పినట్లు అయ్యింది. వీరందరికీ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. త్వరలో తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఒక్కసారిగా ఇంత మంది ఫ్యాన్ పార్టీని వీడడంపై జిల్లాలో ఇప్పుడు పెద్దఎత్తున చర్చ నడుస్తోంది. జిల్లాకు చెందిన మరికొంతమంది ముఖ్య నేతలు సైతం కూటమిలోని ఏదో ఒక పార్టీలో చేరేందుకు చూస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, గతేడాది జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలైన సంగతి తెలిసిందే. అప్పట్నుంచి వైఎస్ జగన్ తాడేపల్లి ప్యాలెస్?కు పరిమితం అయ్యారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైసీపీ శ్రేణులు కూటమి వైపు చూస్తున్నారు. మరోవైపు ఎన్నికల్లో ఘోర ఓటమి, జగన్ తీరుపైనా నేతలు, కార్యకర్తల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిపోతోంది. దీంతో చాలా మంది నేతలు ఆయనకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల గురువారం రోజున ఏపీ మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని సైతం టీడీపీలో చేరారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్‌కు పవన్ కళ్యాణ్
# భారీ విరాళం



- తలసేమియా బాధితులకు సహాయార్థం ఎన్టీఆర్ ట్రస్టుకు 50 లక్షల విరాళం
- విజయవాడలో యుఫోరియా పేరిట తమన్ సంగీత విభావరి
- విభావరికి హాజరైన సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్,బాలకృష్ణ
- 28 ఏళ్లుగా నిర్విరామంగా నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తున్న ఎన్టీఆర్ ట్రస్టు

2

**విజయవాడ-నవభూమిబ్యూరో:** తలసేమియా బాధితులకు సహాయం అందించేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'యుఫోరియా' పేరుతో ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ విజయవాడలో నిర్వహించిన మ్యూజిక్ కన్సర్ట్ కార్యక్రమంలో ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్‌ను ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి సాదరంగా స్వాగతించారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన 'యూఫోరియా మ్యూజికల్ నైట్' కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ ప్రసంగించారు. నారా భువనేశ్వరి అంటే తనకు అపారమైన గౌరవం ఉందన్నారు. కష్టాలు, ఒడుదుడుకుల్లోనూ చెక్కు చెదరకుండా బలమైన సంకల్పంతో ఉన్న ఆమెను దగ్గర నుంచి చూశానని అన్నారు. అలాంటి వ్యక్తి ఎన్టీఆర్ ట్రస్ట్ నేతృత్వంలో తలసేమియా బాధితుల కోసం కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. బాలకృష్ణ అలా పిలవమంటారు.. బాలకృష్ణను ఎప్పుడు కలిసినా.. బాలయ్య అని పిలువు అంటారు కానీ.. తనకు సర్ అనే పిలవాలనిపిస్తుందని పవన్ చెప్పారు. ఎవరినీ లెక్కచేయని వ్యక్తిత్వం ఆయనదని అన్నారు. తాను అనుకున్నది బలంగా ముందుకు తీసుకెళ్లే వ్యక్తి అని అన్నారు. ఎన్ని తరాలు వచ్చిన ప్రేక్షకులు ఆకర్షించే నటన బాలకృష్ణ సొంతమని కొనియాడారు. సినిమాల్లోనూ కాదు.. సేవల్లోనూ ముందుంటారన్నారు. ఇవన్నీ గుర్తించే ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆయనను పద్మభూషణ్‌తో గుర్తించిందని పవన్ కళ్యాణ్ చెప్పారు. ఎన్టీఆర్ ట్రస్‌కు రూ. 50 లక్షల విరాళం ప్రచార హంగామా లేకుండా ఎన్టీఆర్ ట్రస్ సేవ చేసుకుంటూ వెళ్తోందని పవన్ తెలిపారు. ఎన్టీఆర్ మన మధ్య లేకపోయినా ట్రస్ట్ ద్వారా మన గుండెల్లో ఉన్నారన్నారు. ఆయన అమరజీవి అని అన్నారు. ఒక మంచి పని ప్రారంభించడం, దాన్ని కొనసాగించడం చాలా కష్టమని అన్నారు. అలాంటిది 28 ఏళ్లుగా ఎన్టీఆర్ ట్రస్ట్ కొనసాగించడం.. ఇప్పుడు



హైదరాబాద్-నవభూమి:చికెన్ గిరాకీ లేక దుకాణాలు వెలవెలబోతున్నాయి. గత 15 రోజుల నుంచి కస్టమర్లు తగ్గడంతో

## కోడి.. తిందామా.. వద్దా..

దుకాణదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల బర్డ్‌ఫ్లూ వ్యాధిపై వస్తున్న వదంతుల నేపథ్యంలో వినియోగదారులు చికెన్ కొనడం తగ్గించారు. దీంతో యజమానులు తీవ్ర నష్టాలలో కూరుకుపోయే ప్రమాదం ఉంది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రోజువారీగా వందల కిలోల చికెన్ అమ్ముడుపోయేది. ప్రస్తుతం పదుల సంఖ్యలో కూడా వినియోగం లేకపోవడంతో దుకాణదారులు ఇబ్బందులు పడుతున్నారు. అసలు బర్డ్‌ఫ్లూ కోళ్లకు తాకిందా లేదా అనే విషయం నిర్ధారణ లేదు. కానీ వివిధ మాధ్యమాలలో వస్తున్న వదంతులతో చికెన్ వాడకం తగ్గింది. ప్రతి రోజు దుకాణాలు తెరిచి ఉంచడమే కానీ గిరాకీ సరిగా ఉండడం లేదు. ఇలా అయితే దుకాణాలు నడుపడం కష్టమేనని పలువురు అంటున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, చందానగర్, శేరిలింగంపల్లి, మియాపూర్ హఫీజ్‌పేట్ డివిజన్లలో పదిరోజుల నుంచి చికెన్ వాడకం తగ్గింది. వేలల్లో ప్రతి నెల దుకాణాల అద్దె కడుతున్నామని గిరాకీ లేకపోవడంతో అద్దె ఎలా చెల్లించాలని పులువురు అంటున్నారు. ఇలా అయితే తమ పొట్ట గడవడం కూడా కష్టంగానే మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## మస్తాన్ సాయికి 14 రోజుల రిమాండ్



**హైదరాబాద్-నవభూమి:** నగ్న వీడియోలు, డ్రగ్స్ కేసులో మస్తాన్ సాయికి కోర్టు రిమాండ్ విధించింది. మస్తాన్ సాయికి రంగారెడ్డి కోర్టు న్యాయమూర్తి 14 రోజుల పాటు రిమాండ్ విధించారు. ఈ కేసులో మస్తాన్ సాయిని మూడు రోజుల పాటు పోలీసులు కస్టడీకి తీసుకుని విచారించారు. నేటితో కస్టడీ పూర్తి కావడంతో మస్తాన్ సాయిని నార్సింగ్ పోలీసులు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం రంగారెడ్డి కోర్టు న్యాయమూర్తి ఎదుట అతడిని పోలీసులు హాజరపర్చారు. ఈ క్రమంలో 14 రోజుల పాటు న్యాయమూర్తి రిమాండ్ విధించారు. దీంతో మస్తాన్ సాయిని చంచల్‌గూడ జైలుకు పోలీసులు తరలించారు.కాగా.. మూడు రోజుల కస్టడీ విచారణలో కీలకమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. దాదాపు 45 మందికి పైగా అమ్మాయిల ప్రైవేటు వీడియోలు మస్తాన్ సాయి హార్డ్ డిస్క్‌లో ఉన్నట్లు గుర్తించారు. అలాగే మస్తాన్ సాయి ఇంట్లో జరిగిన డ్రగ్స్ పార్టీలపై కూడా కస్టడీలో విచారించారు పోలీసులు. కేవలం నార్సింగ్ పోలీసులతో పాటు నార్కోటిక్ పోలీసులు కూడా డ్రగ్స్ వ్యవహారంలో విచారణ జరిపి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. డ్రగ్స్ పార్టీకి సంబంధించి వీడియోలో ఉన్న వారందరూ ప్రస్తుతం పరారీలో ఉన్నారు. వారందరి కోసం రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## తెలంగాణలో మరోసారి కులగణన సర్వే




**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో మరోసారి కులగణన సర్వే మొదలుకానుంది. రేపటి (ఆదివారం) నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రెండో సారి కులగణన సర్వే ప్రారంభంకానున్న నేపథ్యంలో తెలంగాణ సర్కార్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మొదటి విడతలో కులగణన సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశం ఇవ్వనున్నారు. ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు సర్వే కొనసాగనుంది. మూడు విధాలుగా వివరాల నమోదుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఎన్యూమరేటర్లను పిలిపించుకునే ఛాన్స్ కూడా ఇచ్చింది.
ఈ రోజు సాయంత్రం 4 గంటలకు జిల్లాల కలెక్టర్లతో సీఎస్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. సర్వేపై కీలక సూచనలు చేసి టోల్ ఫ్రీ నంబర్‌ను సీఎస్ ప్రకటించనున్నారు. ఆన్ లైన్‌లో ఫామ్స్ డౌన్‌లోడ్ చేసుకుని వివరాలు ఇచ్చే అవకాశం కూడా ఉంటుంది. నేరుగా మండల పరిషత్ కార్యాలయం వెళ్లి వివరాలు సమరించేందుకు అవకాశం ఉంది. కాగా.. గత ఏడాది నవంబర్ 6 నుంచి డిసెంబర్ 25 వరకు మొదటి సారి కులగణన సర్వే నిర్వహించింది ప్రభుత్వం. బీసీ జనాభా లెక్కల కోసం ప్రభుత్వం ఈ కులగణన సర్వేను చేసింది. అందుకు సంబందించిన వివరాలను కూడా సర్కార్ బయటపెట్టింది. ఈ సర్వేలో 3 కోట్ల 54 లక్షల పై చిలుకు మంది తమ వివరాలను నమోదు చేసుకున్నట్లు ప్రభుత్వం వివరించారు. ఇది రాష్ట్ర జనాభాలో 96.9 శాతంగా నమోదు అయ్యింది. మరొక 3.1శాతం జనాభా కుటుంబ సర్వేలో పాల్గొనలేదని స్పష్టం చేసింది. అందులో ప్రధానంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన కీలక నేతలు కూడా సర్వేలో వివరాలు నమోదు చేసుకోలేదని వెల్లడించింది. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వంటి నేతలు ఈ సర్వేలు వివరాలు నమోదు చేసుకోలేదు. 3.1 శాతం ప్రజలు వివిధ కారణాలతో ఈ సర్వేలో పాల్గొనలేదు. దీనిపై సమగ్రంగా వివరాలు వచ్చి తర్వాతే బీసీ రిజర్వేషన్లపై ముందు్న వెళ్లాలనే డిమాండ్లు వచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మరోసారి కులగణన సర్వే చేయాలని నిర్ణయించింది. అందులో భాగంగా రేపటి నుంచి సర్వే ప్రారంభంకానుంది. దాదాపు 12 రోజుల పాటు సర్వేను జరుగనుంది. కులగణన సర్వేలో పాల్గొనని వారు మరోసారి వివరాలు నమోదు చేసుకునే అవకాశం ఇచ్చింది సర్కార్.

## కంపెనీలను వదలని సైబర్ నేరగాళ్లు.. ఏం జరిగిందంటే

**హైదరాబాద్-నవభూమి:**ఇప్పటి వరకు మనుషులను టార్గెట్ చేస్తూ మోసం చేస్తున్న సైబర్ నేరగాళ్ల కన్ను ఇప్పుడు కంపెనీలపై పడింది. పకడ్బందీగా ప్లాన్ చేసి ఇంతో ఈజీగా నమ్మిస్తూ డబ్బులు వసూలు చూసి మోసాలకు పాల్పడుతుంటారు సైబర్ నేరగాళ్లు. అలాగే కొత్త కొత్త దారులు వెతుక్కుంటూ నేరాలకు పాల్పడుతుంటారు. సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతోంది. సైబర్ నేరగాళ్ల మోసంతో కష్టపడి సంపాదించిన డబ్బులు మొత్తాన్ని క్షణాల్లోనే పోగొట్టుకుంటున్నారు బాధితులు. ఈ కేటుగాళ్ల ఉచ్చులో ఇప్పటికే అనేక మంది చిక్కుకున్నారు. ఎంతగానో అప్రమత్తంగా ఉన్నప్పటికీ ఈజీగా సైబర్ నేరగాళ్ల ట్రాప్‌లో పడిపోతుంటారు కొందరు.పోలీసులు సైబర్ నేరాల విషయంలో ఎన్ని మార్లు అవగాహన కల్పించినా.. పదే పదే మోసపోతూనే ఉన్నారు. తాజాగా వ్యక్తులనే కాదు.. ఏకంగా ఓ కంపెనీ కూడా సైబర్ నేరగాళ్ల గాలానికి చిక్కింది. నకిలీ ఈమెయిల్ ద్వారా కోట్లను కొల్లగొట్టారు కేటుగాళ్లు. ఎవరిది ఆ కంపెనీ.. ఏ విధంగా సైబర్ నేరగాళ్లు డబ్బులు కొట్టేశారో ఇప్పుడు చూద్దాం.
జగన్.. ఇక నీ చాప్టర్ క్లోజ్
నకిలీ ఈమెయిల్‌తో...ప్రముఖ మేఘా కంపెనీ సైబర్ నేరగాళ్ల మోసానికి బలైంది. నకిలీ ఈమెయిల్ ద్వారా దాదాపు రూ.5 కోట్ల 47 లక్షలు కొట్టేశారు సైబర్ నేరగాళ్లు. ఈ విషయాన్ని గుర్తించిన సదరు కంపెనీ... తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోను ఆశ్రయించింది. సైబర్ మోసంపై మేఘా సంస్థ అకౌంట్ మేనేజర్ శ్రీహరి... సైబర్ సెక్యూరిటీ బ్యూరోకి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.
**టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డికి బిగ్ షాక్.. అసలు కారణమిదే..**
ఇదీ జరిగింది...మేఘా కంపెనీకి అవసరమైన ఎక్విమెంట్‌ను నెదర్లాండ్స్‌కు చెందిన కంపెనీకి ఆర్డర్స్ ఇచ్చారు. ఆ కంపెనీకి ఆన్‌లైన్ ద్వారా డబ్బులు చెల్లింపులు చేశారు. చెల్లింపుల తర్వాత ప్రతిసారి కన్ఫర్మేషన్ మెయిల్ వచ్చేది. ఇక్కడే సైబర్ నేరగాళ్లు ఆ కంపెనీ లాగానే ఈ మెయిల్‌లో ఒక అక్షరం మార్చి మెయిల్ చేశారు. కొన్ని కారణాల వల్ల మీరు పంపించే అకౌంట్ పనిచేయడం లేదు. మరో అకౌంట్‌కు డబ్బులు చెల్లించాలంటూ మేఘా కంపెనీకి మెయిల్ పంపించారు. అది నిజమని నమ్మి దాదాపు రూ.5 కోట్ల 47 లక్షలు రెండు విడతలుగా చెల్లించారు కంపెనీ ప్రతినిధులు. అయితే అదే కంపెనీ నుంచి డబ్బులు చెల్లించలేదని మరో మెయిల్ వచ్చింది. దీంతో మోసపోయామని గ్రహించిన మేఘా కంపెనీ.. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో ఫిర్యాదు చేశారు.

## కొత్త రేషన్ కార్డులపై బిగ్ అప్‌డేట్.. జరగబోయేది ఇదే..



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియ ఇంకా కంటిన్యూ అవుతోంది. ఇప్పటిదాకా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి కొత్త కార్డులు జారీ చేసిన సర్కారు.. నూతనంగా దరఖాస్తు చేసే చాన్స్ కూడా కల్పిస్తోంది. దీంతో మీ-సేవా కేంద్రాల దగ్గర భారీగా జనం బారులు తీరుతున్నారు. గత రెండ్రోజుల నుంచి మీ-సేవా సెంటర్ల దగ్గర భారీగా రద్దీ నెలకొంటోంది. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నా కార్డు రాకపోవడంతో వాళ్లలో చాలా మంది మీ-సేవలో తిరిగి అప్లయ్ చేసుకుంటున్నారు. ఈ తరుణంలో కొత్త రేషన్ కార్డులపై బిగ్ అప్‌డేట్ వచ్చింది. ఇప్పట్లో నూతన రేషన్ కార్డులు లేనట్లేనని తెలుస్తోంది. దీనిపై మరిన్ని వివరాలు ఇప్పుడు చూద్దాం..
**అప్పటివరకు కొత్తవి లేనట్లే!**
ప్రస్తుతం తెలంగాణలోని పలు జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ స్థానానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక జరగనుంది. అటు మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంగనర్‌లో టీచర్ ఎమ్మెల్సీకి నగారా మోగింది. ఫిబ్రవరి 27వ తేదీన పోలింగ్ జరగనుంది. ఎన్నికల కారణంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చింది. దీంతో ఇది ముగిసేవరకు రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిలిచిపోనుంది. గ్యాడ్యుయేట్, ఎమ్మెల్సీ ఎలక్షన్ ముగిశాకే నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలవనుందని తెలుస్తోంది. అయితే కార్డుల కోసం దరఖాస్తు ప్రక్రియ మాత్రం కొనసాగుతుందని.. ఇది నిరంతర ప్రక్రియ అని, మీ-సేవా కేంద్రాల్లో అప్లయ్ చేసుకోవాలని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిశీలించి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అంటున్నారు.

## జేసీకి షాక్.. మాధవీలత ఫిర్యాదుపై కేసు



**హైదరాబాద్-నవభూమి:**సినీ నటి, బీజేపీ మహిళా నాయకురాలు మాధవీలత ఫిర్యాదుతో తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డిపై హైదరాబాద్ లో కేసు నమోదైంది. సోషల్ మీడియాలో తనను బెదిరిస్తున్నారని, చంపుతామని బెదిరిస్తున్నారని గత నెల 21న హైదరబాద్ సీసీఎస్ పోలీసులకు మాధవీలత ఫిర్యాదు చేశారు. జేసీ అనుచరులు తనను అసభ్య పదజాలంతో దూషించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో హైదరాబాద్ పోలీసులు టీడీపీ నేత జేసీపై కేసు నమోదు చేశారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా తాడిపత్రిలో మహిళల కోసం ప్రత్యేక వేడుకలు నిర్వహించడం, ఈ విషయంలో మాధవీలతతోపాటు బీజేపీ మహిళా నేతలు విమర్శలు చేయడం తెలిసిందే. ఆ సందర్భంగా జేసీ బీజేపీ మహిళా నేతలపై ఎదురుదాడి చేశారు. అప్పట్లో ఈ సంఘటన రెండు పార్టీల మధ్య మాటల యుద్ధానికి తెరతీసింది. బండి సంచలన కామెంట్లు తాడిపత్రిలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జేసీ నిర్వహించిన వేడుకులు వివాదాస్పదమయ్యాయి. ఆ సమయంలో జేసీ ట్రావెల్స్ బస్సు కూడా దగ్ధమైంది. అప్పట్లో ఆ సంఘటనపై ఫిర్యాదు తీసుకునేందుకు జేసీ ఇంటికి పోలీసులు వెళ్లగా, ఆయన సుమోటాగా కేసు నమోదు చేసుకోమన్నారు. ఈ సందర్భంలో ఆయన తనను విమర్శించిన బీజేపీ మహిళా నేతలపై విరుచుకుపడ్డారు. జేసీ పరుష వ్యాఖ్యల వీడియో వైరల్ అయ్యింది. దీనిపై స్పందించిన మాధవీలత జేసీ వ్యాఖ్యలు కౌంటర్ ఇచ్చారు. ఇలా జేసీ, మాధవీలత మధ్య మాటల యుద్ధం జరుగుతుండగా, కొంతమంది ఆమెను బెదిరించినట్లు ఆరోపించారు. సంఘటన జరిగి చాలా రోజులు అవుతున్నా బెదిరింపులు ఆగడం లేదని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు బాధితురాలు ఫిర్యాదు మేరకు జేసీతోపాటు ఆయన అనుచరులపై కేసు నమోదు చేశారు. గత నెలలో సంచలనం రేపిన ఈ వ్యవహారంపై జేసీ బహిరంగ క్షమాపణలు కూడా చెప్పారు. కానీ, ఎవరో గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు కాల్స్ వస్తూనే ఉండటంతో అవి జేసీ అనుచరులవే అని మాధవీలత అనుమానిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ వ్యవహారం ఎలాంటి మలుపు తిరుగుతుందనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం టీడీపీ, బీజేపీ మిత్రపక్షాలుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇరుపార్టీల పెద్దలు రంగంలోకి దిగి రాజీకుదుర్చుతారా? లేక వ్యక్తిగత విషయమని ఆ ఇద్దరూ తేల్చుకోవాలని వదిలేస్తారా? అన్నది చూడాల్సిందే..

## మహిళల జోలికొస్తే మరణదండనే!

### డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తీవ్ర హెచ్చరిక

**అమరావతి-నవభూమి:** రాష్ట్రంలో మహిళల జోలికి ఎవరొచ్చినా, అబలలపై అఘాయిత్యాలకు పాల్పడినా మరణశిక్ష నుంచి తప్పించుకోలేరని డీజీపీ హరీషకుమార్ గుప్తా హెచ్చరించారు. ఇటీవల అన్నమయ్య, గుంటూరు, పల్నాడు సహా పలు జిల్లాల్లో మహిళలపై జరిగిన దాడులను రాష్ట్ర పోలీసుశాఖ సీరియస్‌గా తీసుకుంది. ఈ దాడులకు పాల్పడినవారిని అరెస్టు చేసి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా వీలైనంత త్వరగా మరణశిక్ష పడేలా పకడ్బంధీ దర్యాప్తు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీసు కమిషనర్లు, న్యాయనిపుణులతో చర్చించిన డీజీపీ మహిళలపై నేరాలకు పాల్పడేవారికి తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు. కృత్రిమ మేధ(ఏఐ) సాయంతో ఎక్కడికక్కడ నిఘా పెంచాలని, సైకో రోమియోలపై ప్రత్యేక నిఘా పెట్టి కట్టడి చేయాలని క్షేత్రస్థాయి పోలీసులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. న్యాయస్థానాలు, న్యాయవాదులు, జైళ్లు, ఎన్‌జీవోలు, మహిళా సంఘాలు, సమాజంలో బాధ్యత కలిగిన ప్రతి వ్యక్తితో సమన్వయం చేసుకుంటూ దేశంలోనే మహిళలకు అత్యంత రక్షణ ఉన్న రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతామన్నారు. హిందూపురం నుంచి ఇచ్ఛాపురం వరకు ఏ ఒక్క మహిళ భయపడాల్సిన అవసరం లేదని, ఏ చిన్న ఆపద ఉన్నా వెంటనే పోలీసులను సంప్రదిస్తే పూర్తి రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఆడబిడ్డల విషయంలో తమ బిడ్డలు అదుపు తప్పకుండా యువకుల తల్లిదండ్రులు కూడా జాగ్రత్త పడాలని, వారి వల్ల కాకపోతే పోలీసులతో కౌన్సెలింగ్ ఇప్పించేందుకు కూడా సంకోచించవద్దని సూచించారు. మైనర్లు, వృద్ధులపై యాసిడ్ దాడులు, లైంగిక వేధింపులకు పాల్పడేవారి వయసు 20 నుంచి 75 సంవత్సరాల వరకు ఉంటోందని, వీరి వల్ల బాధిత కుటుంబాలతోపాటు సమాజంలోనూ శాంతి, సామరస్యాలకు విఘాతం కలుగుతోందని, ప్రజల్లో భయం, అభద్రతా వాతావరణం నెలకొంటోందని చెప్పారు.
ఇలాంటి ఘోరమైన నేరాలను సీరియస్‌గా తీసుకోవడంతోపాటు నిందితులపై కఠిన చర్యలు తీసుకోడానికి రాష్ట్ర పోలీసుశాఖ కట్టుబడి ఉందన్నారు. ఇలాంటి కేసుల్లో చట్ట ప్రకారం జీవితకాలం జైలు, మరణశిక్ష కూడా పడేలా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.
**చట్టం నుంచి తప్పించుకోలేరు**
లైంగిక వేధింపులు, యాసిడ్ దాడులు, ఇతర తీవ్రమైన నేరపూరిత స్వభావం, ధోరణులను కలిగి ఉన్న ఎవరైనా సరే చట్టం నుంచి తప్పించుకోలేరని డీజీపీ హెచ్చరించారు. అలాంటివారు వెంటనే తమ మార్గాలను సరిదిద్దుకోవాలని సూచించారు. వారిపట్ల పోలీసులకు ఉదాశీనత ఉండదని స్పష్టం చేశారు. అలాంటి నేరస్థులను గుర్తించడం, ట్రాక్ చేయడం, న్యాయస్థానం ముందుకు తీసుకురావడంలో పోలీసు యంత్రాంగం చురుగ్గా పనిచేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో నేరాలను పూర్తిగా అదుపులోకి తెచ్చేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, సైబర్ సెల్స్ చురుగ్గా పని చేస్తున్నాయన్నారు. ఈ నేరస్థులకు ఆశ్రయం కల్పించడం, మద్దతు, వనరులను అందించే వ్యక్తులు, సమూహాలు, నెట్‌వర్క్‌లపైనా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.
**నిఘా తీవ్రతరం**
నేటి డిజిటల్ యుగంలో నేరస్థులు తమ అక్రమ కార్యకలాపాలకు సైబర్ స్పేస్‌ను ఉపయోగించుకుంటున్నారని డీజీపీ తెలిపారు. ఈ నేపథ్యంలో పోలీస్ సైబర్ క్రైం విభాగాన్ని మరింత పటిష్టం చేసి, వివిధ డిజిటల్ ఫ్లాట్ ఫారాలలో అనుమానాస్పద కార్యకలాపాలపై నిఘాను తీవ్రతరం చేసినట్లు వివరించారు.
ఆన్‌లైన్‌లో లైంగిక వేధింపుల(డిజిటల్ వేధింపులు) కు పాల్పడటం, హింసాత్మక దాడులకు ప్లాన్ చేసేవారిని ట్రాక్ చేసి చట్టంలోని సంబంధిత సెక్షన్ల ప్రకా రం కేసులు నమోదు చేసి విచారిస్తామని వివరించారు. నేరాల విషయంలో జీరో టాలరెన్స్ విధానంలో రాష్ట్ర పోలీసుశాఖ పని చేస్తుందని డీజీపీ చెప్పారు.

## వంశీ ఇంట్లో సుదీర్ఘ సోదాలు



**విజయవాడ-నవభూమి:** హైదరాబాద్ గచ్చిబౌలిలో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఇంట్లో విజయవాడ పోలీసులు శనివారం సుదీర్ఘంగా సోదాలు నిర్వహించారు. అరెస్టుకు ముందు పోలీసుల నుంచి నోటీసు అందుకున్న తర్వాత తన సెల్ ఫోన్లను ఆయన మాయం చేశారు వాటి కోసం విజయవాడ పటమట పోలీసులు వేట మొదలుపెట్టారు. ఇన్‌స్పెక్టర్, ఎస్సై, ముగ్గురు కానిస్టేబుళ్లతో వెళ్లిన బృందం రాయదుర్గం పోలీసుల సహకారంతో గచ్చిబౌలిలోని మైహోమ్ భూజా గేటెడ్ కమ్యూనిటీ 11వ అంతస్తులోని వంశీ ఇంట్లో తనిఖీలు నిర్వహించింది. గంటన్నర సోదాలు జరిపి కీలక ఆధారాలు సేకరించింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై వైసీపీ దాడి కేసులో ఫిర్యాదుదారుగా ఉన్న ముదునూరి సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి, బెదిరించి.. ఫిర్యాదుతో తనకు సంబంధం లేదంటూ ఆయనతో న్యాయాధికారికి అఫిడవిట్ ఇప్పించాక.. ఆయన్ను కారులో హైదరాబాద్‌కు తరలించారని పోలీసులు కోర్టుకు ఇచ్చిన రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. సత్యవర్ధన్‌ను తీసుకెళ్లిన కారును ఇప్పటికే వారు గుర్తించారు. మైహోం భూజాలోకి ఏ మార్గంలో తీసుకెళ్లారో ఆరా తీస్తున్నారు. అందులో మూడు సెల్లార్లున్నాయి. ఎఫ్ బ్లాక్‌కు సంబంధించిన పార్కింగ్ సెల్లార్‌కు వెళ్లే.. వచ్చే మార్గాల్లో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీలను పోలీసులు పరిశీలించారు. వంశీ ఇంట్లో ఫోన్లను ఎక్కడ రహస్యంగా ఉంచారో తెలుసుకునేందుకు సోదాలు నిర్వహించారు. ఏడీసీపీ జి.రామకృష్ణ ఈ నెల 13న హైదరాబాద్‌లో వంశీ ఇంటికి వెళ్లి ఆయనకు 47ఏ నోటీసు అందజేసిన విషయం తెలిసిందే. అది అందుకున్నాక.. వంశీ డ్రెస్ మార్చుకొని వస్తానని చెప్పి బెడ్ రూమ్‌లోకి వెళ్లి సుమారు 45 నిమిషాలు ఫోన్‌లో పలువురితో మాట్లాడారు.
తర్వాత దానిని మాయం చేసినట్లు పోలీసులు గుర్తించారు. వంశీని ఎలాంటి ఆటంకాలు లేకుండా అరెస్టు చేసి విజయవాడకు తరలించాలన్న హడావుడిలో పోలీసులు వంశీ ఫోన్‌ను స్వాదీనం చేసుకోలేదు. విజయవాడ చేరుకున్నాక ఫోన్ ఇవ్వాలని కోరగా.. ఆయన తన వద్ద లేదని చెప్పారు. కేసుకు సంబందించిన కీలక సమాచారం ఫోన్ ద్వారా తెలిసే అవకాశం ఉండటంతో పాటు ఇంకా విలువైన సమాచారం లభించే అవకాశం ఉండడంతో పోలీసులు గచ్చిబౌలిలో తనిఖీలు నిర్వహించారు. ఇంట్లోని సీసీ ఫుటేజ్‌ను స్వాదీనం చేసుకున్నట్లు సమాచారం. ఆయన దాదాపు 5 ఫోన్లు ఉపయోగిస్తున్నట్లు అనుమానిస్తున్నా రు. వాటిని ల్యాబ్‌కు పంపితే మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు. పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడ్డారు. వంశీ అనుచరుల అరెస్టుకు ఒక బృందం, వంశీవద్ద కీలక సమాచారాన్ని సేకరించే పనిలో ఇంకో బృందం ఉన్నట్లు సమాచారం.

## విస్తరణ నా చేతుల్లో లేదు

(1వపేజీ తరువాయి)కేబినెట్ విస్తరణ అనేది తన ఒక్కడి నిర్ణయం కాదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎవరు ఏమనుకున్నా.. ఎలాంటి విమర్శలను తాను పట్టించుకోనని అన్నారు. పీసీసీ కార్యవర్గం, మంత్రివర్గ విస్తరణ తదితర అంశాలపై కొందరు పైశాచిక ఆనందం కోసం ఊహాగానాలు వ్యాప్తి చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, రేవంత్ విషయంలో అధిష్టానం అసంతృప్తిగా ఉందని, ఈ కారణం చేతనే రాహుల్ గాంధీతో ఆయనకు గ్యాప్ నెలకొందనే ప్రచారం జరిగింది. అయితే, తాజాగా రాహుల్-రేవంత్ భేటీతో అదంతా అసత్యమేనని తేలిపోయింది.

## ఎన్టీఆర్ ట్రస్ట్‌కు పవన్ కళ్యాణ్ భారీ విరాళం

(1వపేజీ తరువాయి)తలసేమియా బాధితుల కోసం ఈవెంట్ ఏర్పాటు చేయడం గొప్ప విషయమని పవన్ కళ్యాణ వ్యాఖ్యానించారు. తన దగ్గరకు వచ్చే బాధితులకు సాయం చేయమని కోరుతూ సీఎం చంద్రబాబు కార్యాలయానికి లేఖరాస్తే.. వారు స్పందించే తీరు అద్భుతంగా ఉంటుందన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్‌ను ఎన్నో ఏళ్లుగా చంద్రబాబు కాపాడుకుంటూ వచ్చారన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ సభ్యులందరికీ ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ అభినందనలు తెలియజేశారు. తామంతా ఎన్టీఆర్ ట్రస్ట్ కోసం తమవంతు సాయం చేస్తామని పవన్ చెప్పారు. తాను కూడా తలసేమియా బాధితుల కోసం ఎన్టీఆర్ ట్రస్ట్‌కు రూ. 50 లక్షలు విరాళం ఇస్తున్నట్లు పవన్ కళ్యాణ్ ప్రకటించారు. యూఫోరియాకు తాను టికెట్ కొనకుండా వచ్చానని.. ఇది తనకు గిల్టిగా అనిపించిందన్నారు. అందుకే రూ. 50 లక్షలు విరాళం అందిస్తున్నట్లు చెప్పారు.

## లవ్ జిహాద్‌కు వ్యతిరేకంగా మహా అడుగులు

(1వపేజీ తరువాయి)వంటి కీలక శాఖలను చెందిన అధికారులు ఉన్నారు. ఈ కమిటీ ఇప్పటికే ఉన్న చట్టాలను, ప్రస్తుత పరిస్థితులను అధ్యయనం చేసి లవ్ జిహాద్, బలవంతపు మత మార్పిడిపై ఒక ప్రత్యేక చట్టాన్ని రూపొందిస్తుంది. ఆ తర్వాత తదుపరి చర్యల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తుంది.
ఇప్పటికే పలు రాష్ట్రాలు లవ్ జిహాద్‌కు వ్యతిరేకంగా చట్టాలను తీసుకొచ్చాయి. గుజరాత్, ఝార్కండ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, ఒడిశా, హర్యానా, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు లవ్ జిహాద్ నిరోధక చట్టాలను అమలు చేస్తున్నాయి.

## అక్షరాలా రూ.100 కోట్లు

(1వపేజీ తరువాయి)చిక్కాడు. దీంతో నిన్నటి నుండి ఆయన నివాసంలో, ఆయనకు సంబంధించిన ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆయనకు రూ.100 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు.హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, కరీంనగర్ జిల్లాల్లో ఆయనకు స్థిరాస్తులు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. 22 ఎకరాల వ్యవసాయ భూమి, ఖాళీ స్థలాలు, ఒక విల్లా, భవనాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ స్థిరాస్తుల మార్కెట్ విలువనే రూ.100 కోట్లకు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. అతని నివాసం నుండి బంగారం, నగదు, స్థిరాస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

## నేటి నుంచి కులగణన రీ-సర్వే

(1వపేజీ తరువాయి)కేబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి అందించారు. ఆ తర్వాత ప్లానింగ్ కమిషన్ నివేదిక సబ్ కమిటీ ఆమోదం తెలిపింది. అనంతరం ఆ నివేదికను కేబినెట్ కు పంపింది. అనంతరం కేబినెట్ ఆమోదం తెలపడంతో.. తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కులగణన నివేదికను ప్రవేశపెట్టారు. అసెంబ్లీలో ఈ కులగణనపై చర్చించారు.

## నేనలా అనలేదు

(1వపేజీ తరువాయి)విషయంలో కిషన్ రెడ్డి చెప్పిన తేదీనే తాను అంగీకరిస్తున్నట్లు రేవంత్ చెప్పారు. మోడీకి చిత్తశుద్ధి ఉంటే జనగణన కూడా చేయాలన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటామని సీఎం రేవంత్ చెప్పారు. బడ్జెట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు తెస్తామన్నారు. కాగా, మోడీ కులంపై చేసిన వ్యాఖ్యలకు బీజేపీ నేతలు కౌంటర్ ఇచ్చిన విషయం తెలిసిందే. 2001లో మోడీ గుజరాత్ సీఎం అయ్యాకే తన కులాన్ని బీసీగా మార్చుకున్నారని రేవంత్ ఆరోపించారు. అయితే, 1994లో కాంగ్రెస్ ప్రభుత్వమే మోడీ కులాన్ని బీసీ జాబితాలో చేర్చిందని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ స్పష్టం చేశారు.

## తొక్కిసలాట

(1వపేజీ తరువాయి)భక్తుల రాక..!" 50 కోట్లు దాటిన పుణ్యస్నానాలు ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా మరో రికార్డు సృష్టించింది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు కోట్లాది మంది భక్తులు పోటెత్తుతున్నారు. జనవరి 13న మహా కుంభమేళా మొదలైనప్పటి నుంచి శుక్రవారం సాయంత్రం వరకు త్రివేణి సంగమంలో 50 కోట్ల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది.

## రహస్యంగా జగన్ బిల్డింగ్ కాంట్రాక్టర్ బిల్లుల క్లియర్?



(1వపేజీ తరువాయి)చివరికి విషయం ఆలస్యంగా తెలియడంతో ఆర్థికమంత్రి పయ్యావుల సంబంధిత అధికారులపై ఫైర్ అయినట్లు సమాచారం. రుషికొండ ప్యాలెస్ కాంట్రాక్టరుకు ఎందుకు బిల్లులు చెల్లింపులు చేశారంటూ ఆర్థిక శాఖ ఉన్నతాధికారులపై పయ్యావుల మండిపడ్డారు. కాంట్రాక్టరుకు బిల్లులు ఎందుకు చెల్లించారో వివరణ ఇవ్వాలని మంత్రి పయ్యావుల బాధ్యుల్ని ఆదేశించారు. అయితే రుషికొండ ప్యాలెస్ నిర్మాణ పనుల బిల్లులను చెల్లించలేదని అధికారులు ఆర్థికమంత్రికి తెలిపారు. అదే సంస్థ చేపట్టిన వేరే పనులకు బిల్లుల చెల్లింపు జరిగినట్టు అధికారులు వివరించినట్లు తెలుస్తోంది. వేరే బిల్లులైనా సరే ఆ కాంట్రాక్టరుకు ఎందుకు చెల్లింపులు జరపాల్సి వచ్చిందని ఆర్థికమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో ఓసారి చెప్పినా.. వినకుంటే ఎలా అంటూ మంత్రి పయ్యావుల అసహనం వ్యక్తం చేశారు. అసలు ఆ కాంట్రాక్టరుకు జరిపిన చెల్లింపుల వివరాలు, ఏయే పనులకు బిల్లులు చెల్లించారో నివేదిక ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు. మరోసారి ఇలా చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్ ఆదివారం 16 । ఫిబ్రవరి । 2025



## ఎంసీడీ మేయర్ ఎన్నికల వేళ కేజ్రీవాల్‌కు గట్టి దెబ్బ



**న్యూఢిల్లీ-నవభూమి:** అసెంబ్లీ ఎన్నికల్లో ఇటీవల అధికారం కోల్పోయిన అరవింద్ కేజ్రీవాల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ కి మరో గట్టి దెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు బీజేపీ లో శనివారంనాడు చేరారు. ఏప్రిల్‌లో మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ మేయర్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఈ పరిణామం ఆప్‌కు శరాఘాతమే అవుతుంది. బీజేపీ విజయావకాశాలు మరింత మెరుగపడతాయి.ఢిల్లీ బీజేపీ చీఫ్ వీరేంద్ర సచ్‌దేవ్ సమక్షంలో ఆప్ కౌన్సిలర్లు అనిత బసోయ (ఆండ్రూస్ గంజ్), నిఖిల్ చాప్రాన (హరి నగర్), ధర్మవీర్ (ఆర్కే పురం) ఆ పార్టీలో చేరారు. అనంతరం సచ్‌దేవ మీడియాతో మాట్లాడుతూ, కేంద్రం, అసెంబ్లీ, మున్సిపల్ స్థాయిల్లో ట్రిపుల్ ఇంజన్ ప్రభుత్వం ఢిల్లీలో ఏర్పడనుందని, మోదీ 'వికసిత్ భారత్' భారత్ లక్ష్యసాధనలో భాగంగా ఢిల్లీ అభివృద్ధికి ఇదే సరైన తరుణమని అన్నారు. ఢిల్లీని క్లీన్ అండ్ బ్యూటిఫుల్ సిటీగా మార్చేందుకు కౌన్సిలర్లు బీజేపీలో చేరారని చెప్పారు.ఎంసీడీ మేయర్ ఎన్నికలు..ఎంసీడీ మేయర్ ఎన్నికలు షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్‌లో జరగాల్సి ఉన్నాయి. గత మేయర్ ఎన్నికలు 2024 నవంబర్‌లో జరుగగా, మూడు ఓట్ల ఆధిక్యంతో ఆప్ గెలిచింది. ఎంసీడీ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో కౌన్సిలర్లతో పాటు, ఏడుగురు లోక్‌సభ ఎంపీలు (వీరంతా బీజేపీకి చెందినవారు), ముగ్గురు రాజ్యసభ ఎంపీలు 14 మంది నామినేటెడ్ ఎమ్మెల్యేలకు ఓటింగ్ హక్కు ఉంటుంది. తాజాగా ముగ్గురు ఆప్ కౌన్సిలర్లు బీజేపీలో చేరడంతో ఆప్ సంఖ్యాబలాన్ని బీజేపీ అధిగమించింది.

## ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందా.. జైశంకర్ సమాధానం ఏమిటంటే



**మ్యూనిచ్-నవభూమి:** ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందనే వాదనతో తాను ఏకీభవించనని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. భారత్‌లో ప్రజాస్వామ్యం పరిఢవిల్లు తోందని, ప్రజాస్వామ్య దిశపై తాము ఆశాభావంతో జీవిస్తున్నామని చెప్పారు. ప్రజలంతా ఓటింగ్‌లో పాల్గొంటున్నారని చెప్పారు. ఇటీవల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఓటు వేసినట్టు తన వేలికి ఉన్న సిరా చుక్కను చూపించారు. గత ఏడాది సార్వత్రిక ఎన్నికలు కూడా భారత్‌లో జరిగాయని చెప్పారు. జర్మనీలోని మ్యూనిచ్‌లో ఫిబ్రవరి 14 నుంచి 16వ తేదీ వరకూ కొనసాగనున్న 61వ మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో జైశంకర్ పాల్గొన్నారు. నార్వే ప్రధాన మంత్రి జోనాస్ గహర్ స్టోర్, యూఎస్ సెనెటర్ ఎలిస్స స్లాట్కిన్, వార్సా మేయర్ రఫాల్ ట్రాస్కోవ్స్కి సైతం ప్యానల్ డిస్కషన్‌లో పాల్గొన్నారు.వెస్టన్ డెమోక్రసీపై జైశంకర్ తన అభిప్రాయాలను వెల్లడిస్తూ, భారత్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మూడింట రెండు వంతుల అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, 70 కోట్లకు పైగా ప్రజలు ఓటు వేశారని తెలిపారు. ఒకే రోజులో ఓట్లు లెక్కించామని వివరించారు. భారత్‌లో ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత ఎలాంటి వివాదాలు ఉండవన్నారు. దశాబ్దం క్రితం కంటే 20 శాతం అధికంగా ప్రజలు ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారని చెప్పారు. "మేము చక్కటి జీవినం సాగిస్తున్నాం. ఓటింగ్ చక్కగా జరుగుతోంది. ప్రజాస్వామ్యంపై మేము ఆశావాద దిశగా పురోగమిస్తున్నాం. మా వరకూ ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోంది" అని అన్నారు.

ప్రజాస్వామ్యం మన అవసరాలు తీర్చదని యూఎస్ సెనెటర్ అభిప్రాన్ని జైశంకర్ తిప్పికొడుతూ, ప్రజాస్వామ్య భారత్‌లో 800 మిలియన్ల మందికి పోషకారాన్ని అందిస్తున్నామని చెప్పారు. ప్రపంచంలోని కొన్ని ప్రాంతాల్లో ప్రజాస్వామ్యం సమర్ధవంతంగా పనిచేస్తుండగా, మరి కొన్ని ప్రాంతాల్లో సవాళ్లు ఎదురవుతున్న విషయాన్ని తాను అంగీకరిస్తానని అన్నారు. అన్ని ప్రాంతాలనూ ఒకే గాటన కట్టరాదని సూచించారు.

## ఇండియా కూటమి కొనసాగాలి, రాహుల్ గాంధీయే దానికి లీడర్ కావాలి.. సీ-ఓటర్ సర్వేలో వెల్లడి..



**బెంగళూరు-నవభూమి:**దాదాపు 11 ఏళ్లుగా దేశాన్ని అప్రతిహతంగా పరిపాలిస్తున్న ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి తమిళనాడు నుంచి ఢిల్లీ వరకు వివిధ రాజకీయ పార్టీలు ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్ పేరతో జట్టు కట్టిన సంగతి తెలిసిందే. ఈ పార్టీలన్నీ కలిసి 2024లో ఎన్డీయేకు వ్యతిరేకంగా బరిలోకి దిగినా విజయం సాధ్యం కాలేదు. అయితే చెప్పుకోదగిన స్థాయిలో సీట్లను సాధించగలిగాయి. ఇండియా కూటమిలోని వివిధ పార్టీల మధ్య లుకలుకలు నెలకొన్నా.. ఎన్డీయేను నిలువరించడానికి కలిసి కట్టుగా పనిచేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఇండియా కూటమిపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఇండియాటుడే-సీ ఓటర్ సంయుక్తంగా మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వేను నిర్వహించాయి. ఈ ఏడాది జనవరి 2 నుంచి ఫిబ్రవరి 9వ తేదీ మధ్యన 1,25, 123 మంది ఓటర్లను ఈ సర్వేలో భాగంగా ప్రశ్నించారు. ఈ సర్వేలో పాల్గొన్న వారిలో 65 శాతం మంది పార్టీలన్నీ కలిసి ఇండియా కూటమిలోనే కొనసాగాలని సూచించారు. 26 శాతం మంది ఆ అలయెన్స్ అనవసరం అని భావించారు. ఇక, ఈ ఇండియా కూటమికి రాహుల్ గాంధీ నాయకత్వం వహించాలని అత్యధికంగా 24 శాతం మంది కోరుతున్నారు.ఇండియా కూటమికి నాయకురాలిగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఉండాలని 14 శాతం మంది పేర్కొన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో ఆప్ అధినేత అరవింద్ కేజ్రివాల్ (9 శాతం), సమాజ్‌వాదీ పార్ట్ బాస్ అఖిలేష్ యాదవ్ (6 శాతం) ఉన్నారు. అలాగే సర్వే ప్రకారం.. ఇప్పటికిప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిగితే ఎన్డీయేకు 343 సీట్లు (2024 ఎన్నికల్లో 292) వస్తాయని, ఇండియా కూటమికి 188 సీట్లు (2024 ఎన్నికల్లో 232 సీట్లు) వస్తాయని అంచనా వేశారు.

## యూపీ తరహాలో బుల్డోజర్ వాడే పరిస్థితి లేదు..



**బెంగళూరు-నవభూమి:** పోలీస్ స్టేషన్‌పై దాడి చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని హోం మంత్రి పరమేశ్వర్ తెలిపారు. మైసూరు నగరంలో హోం మంత్రి పరమేశ్వర్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఉదయగిరి పోలీస్ స్టేషన్ ఘటనకు సంబంధించి 16మందిని అరెస్టు చేశామని వెయ్యిమందిపై కేసు నమోదు చేశామని అయితే ఉత్తరప్రదేశ్(%ఖ్ఘుతీ ౕాతీఖుసవంష్ట్ర%) రాష్ట్రం తరహాలో బుల్‌డోజర్‌లు వాడేంతటి పరిస్థితి లేదన్నారు. ఎందుకు ఇటువంటి సంఘటన జరిగిందనేది ప్రాథమికంగా తెలుసుకునేందుకు వచ్చానన్నారు.ఇప్పటికే దర్యాప్తు ముమ్మరంగా సాగుతోందన్నారు. మరింతమందిని అరెస్టు చేస్తామన్నారు. సీసీటీవీ ఫుటేజీలలోని ఫొటోలు, వీడియోల ఆధారంగా ఆరోపితులను గుర్తిస్తున్నామన్నారు. వైరల్ అయిన వీడియోలో ఏం ఉందనేది తెలుసుకుని అరెస్టు చేశామన్నారు. కాగా సీఎం సిద్దరామయ్య అధికారిక నివాసం కృష్ణలో మైసూరు సంఘటనపై ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు. మైసూరు ఎస్పీ, నగర పోలీస్ కమిషనర్, డీజీపీతోపాటు పలువురు పాల్గొన్నారు.

తప్పు చేసినవారు ఎవరైనా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటామంటే ఉపేక్షించేది లేదని పోలీసులకు భరోసా ఇచ్చారు. అమాయకులకు ఇబ్బంది కలిగించరాదని సూచించారు. పోలీస్ స్టేషన్‌పై రాళ్లు రువ్వినవారు, రెచ్చగొట్టినవారందరిపైనా చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు.

# మద్యం సేవించే మహిళల్లో ఆ రాష్ట్రమే ముందు



**న్యూఢిల్లీ-నవభూమి:**ఒకప్పుడు వంటింటి కుందేళ్లుగా ఉన్న మహిళలు.. ఈ మధ్య అన్ని రంగాల్లోనూ దూసుకుపోతున్నారు. గ్రామాల్లో ఉండే స్త్రీలు సైతం ఉద్యోగాలు చేస్తూ వాళ్ల కాళ్లపై వాళ్లు నిలబడుతున్నారు. పురుషులకు ఏమాత్రం తక్కువ కాదని నిరూపించుకుంటూనే వారు చేసే అన్ని పనులు చేస్తున్నారు. ముఖ్యంగా మద్యం సేవించే విషయంలో పురుషులను తోసి ముందుకెళ్తున్నారు. ఈక్రమంలోనే కేంద్ర ఆరోగ్య శాఖ ఓ సర్వే చేసింది. భారత దేశంలోని ఏ రాష్ట్ర మహిళలు ఎక్కువగా మద్యం సేవిస్తున్నారో తెలుసుకుంది. మరి టాప్ 1లో ఏ రాష్ట్రం నిలిచిందో మనం ఇప్పుడు తెలుసుకుందాం.భారత దేశంలో మద్యపానం వినియోగంపై కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తాజాగా సర్వే చేసింది. ముఖ్యంగా దేశంలోని ఏ రాష్ట్ర మహిళలు ఎక్కువగా మద్యం సేవిస్తున్నారో గుర్తించింది. ఈక్రమంలోనే షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎవరూ ఊహించని స్థాయిలో ఈశాన్య రాష్ట్రాల్లో మందుకొట్టే మహిళలు ఎక్కువగా ఉన్నట్లు తేలింది.

**నెంబర్ వన్ స్థానంలో అస్సాం..!**

సాధారణంగా మెట్రో పాలిటన్ సిటీల్లో.. ఉద్యోగం, వ్యాపారాలు చేసే స్త్రీలు ఎక్కువగా మద్యం సేవిస్తుంటారని అంతా అనుకుంటారు. కానీ దీనికి విరుద్ధంగా సర్వే ఫలితాలు వచ్చాయి. పుణే, హైదరాబాద్, ముంబయి, బెంగళూరు వంటి ప్రాంతాల్లో కాకుండా.. ఈశాన్య రాష్ట్రాల్లోనే ఎక్కువ మంది స్త్రీలు మద్యం సేవిస్తున్నట్లు వెల్లడి అయింది. అయితే మద్యం సేవించే మహిళలు ఎక్కువగా ఉన్న నెంబర్ వన్ రాష్ట్రంగా అస్సాం నిలిచింది.

రెండో స్థానంలో మేఘాలయ.. మూడో స్థానంలో **అరుణాచల్ ప్రదేశ్!**

అస్సాంలో ఎక్కువ మంది మహిళలు మందు తాగుతున్నట్లు తేలింది. 15 నుంచి 49 సంవత్సరాల వయసు గల మహిళల్లో సగటు మద్యపానం 1.2 శాతంగా ఉండగా.. అస్సాంలో ఆ సగటు 16.5 శాతానికి దగ్గరగా ఉంది. అయితే రెండో స్థానంలో మేఘాలయ ఉండగా.. సగటు మద్యపాన శాతం 8.7 ఉన్నట్లు సర్వేలో వెల్లడైంది. అలాగే మూడో స్థానంలో అరుణాచల్ ప్రదేశ్ నిలిచింది.

గతంలో వరుసగా 9.9 శాతం, 9.6 శాతం మహిళల మద్యపాన రేటు ఎక్కువగా ఉన్న జార?ండ్, త్రిపుర రాష్ట్రాలు గణనీయమైన తగ్గుదలను చూశాయి. ప్రస్తుతం జార?ండ్‌లో 0.3 శాతం, త్రిపురలో 0.8 శాతం స్త్రీలు మాత్రమే మద్యం సేవిస్తున్నారు. ఇదిలా ఉండగా.. పురుషులు ఎక్కువగా మందుకొట్టే రాష్ట్రాల్లో అరుణాచల్ ప్రదేశ్ నెంబర్ వన్‌లో నిలిచింది. 15-49 ఏళ్ల వయసు కల్గిన పురుషుల్లో 59 శాతం మంది మద్యం సేవిస్తున్నట్లు తేలింది.

## బీర్ టిన్లపై గాంధీజీ బొమ్మ.. సోషల్ మీడియాలో ఫోటోలు వైరల్, తీవ్ర విమర్శలు



**న్యూఢిల్లీ-నవభూమి:**భారత జాతిపిత మహాత్మా గాంధీకి ఘోర అవమానం జరిగింది. గాంధీజీ బొమ్మలను బీరు టిన్లపై ముద్రించి విక్రయిస్తున్నారు. ఈ బీరు టిన్లపై గాంధీజీ ఉన్న ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గాంధీజీ ఫోటోలతోపాటు పేరు, సంతకం కూడా ఆ బీర్ టిన్లపై ముద్రించడం గమనార్హం. ఇంతకీ ఆ బీర్ టిన్లను తయారు చేసింది ఏ కంపెనీ. వాటిని ఎక్కడ విక్రయిస్తున్నారు అనే విషయాలు ఈ స్టోరీలో చూద్దాం. మద్యం, మాంసం ముట్టకూడదు అనేది జాతిపిత మహాత్మా గాంధీ సూచన. అంతేకాకుండా మద్యపాన నిషేధం కోసం ఆయన ఎన్నో పోరాటాలు కూడా చేశారు. అలాంటి గొప్ప వ్యక్తికి అదే మద్యం విషయంలో అవమానం చోటు చేసుకుంది. దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చినందుకు గుర్తుగా.. గాంధీజీ విగ్రహాలను దేశంలోని ప్రతీ గ్రామంలో ఏర్పాటు చేశారు. అంతేకాకుండా మనం నిత్యం వాడే కరెన్సీ నోట్లపై గాంధీజీ ఫోటోను ముద్రిస్తున్నారు. అలాంటిది.. ఏకంగా బీరు టిన్లపై మహాత్మా గాంధీ ఫోటోలను ప్రింట్ చేస్తోంది ఓ కంపెనీ. ఆ కంపెనీ తాము తయారు చేసే బీర్లపై గాంధీజీ బొమ్మలతోపాటు ఆయన పేరు, సంతకాన్ని కూడా ముద్రించి అమ్ముతోంది. వీటికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో నెటిజన్ల నుంచి తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. రష్యాకు చెందిన రీవోర్ట్ కంపెనీ ఈ బీర్లను తయారు చేస్తున్నట్లు తెలుస్తోంది.రష్యాకు చెందిన రీవోర్ట్ కంపెనీ హాజీ ఐపీఏ పేరుతో బీర్ టిన్లను విక్రయిస్తోంది. ఆ బీర్ టిన్లపై మహాత్మాగాంధీ ఫోటోను.. ఆయన సంతకాన్ని పేరును కూడా ముద్రించి అమ్ముతుండటం ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతోంది. దీనిపై భారతీయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేశ జాతిపిత అయిన గొప్ప నాయకుడిని ఇలా అవమానించేలా ఆయన ఫోటోను బీర్ టిన్లపై ముద్రించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. జీవితాంతం శాఖాహారిగా.. మద్యపానం ముట్టని వ్యక్తిగా ఉన్న గాంధీజీ ఫోటోను బీర్ టిన్లపై ఎలా ముద్రిస్తారంటూ నెటిజన్లు కూడా ఆ ఫోటోలు, వీడియోలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

2018లో ఈ ఐపీఏ బీర్ ఫిఫా వరల్డ్ కప్ క్వార్టర్ ఫైనల్స్‌లో హైలెట్‌గా నిలిచింది. రష్యాలోని నిజ్నీ నావ్‌గోరోడ్‌లోని ఒక బార్‌లో ఫుట్‌బాల్ ఫ్యాన్స్ బీర్ తాగుతుండగా.. దానిపై గాంధీజీ బొమ్మ ఉండటంతో వారు ఫోటో, వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్ అవుతోంది. ఆ రీవోర్ట్ కంపెనీ కేవలం గాంధీజీని మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా గొప్ప వ్యక్తులుగా కీర్తించిన వారి పేర్లు, ఫోటోలను కూడా బీర్లపై ప్రింట్ చేసి విక్రయిస్తోంది.మదర్ థెరిసా, నెల్సన్ మండేలా, మార్టిన్ లూథర్ కింగ్ పేర్లతో కూడా రివోర్ట్ కంపెనీ బీర్లను ఉత్పత్తి చేసినట్లు తెలుస్తోంది. అయితే మహాత్మా గాంధీ ఫోటోతో ఉన్న బీర్లు గతంలో కూడా వెలుగులోకి వచ్చాయి. 10 ఏళ్ల క్రితం ఓ అమెరికా కంపెనీ కూడా ఇలాగే గాంధీజీ ఫోటోను బీర్ బాటిల్‌పై ముద్రించగా.. దానిపై హైదరాబాద్ కోర్టులో పిటిషన్ దాఖలు అయింది. దీంతో ఆ కంపెనీ స్పందించి క్షమాపణలు చెప్పడంతో ఆ వివాదం ముగిసిపోయింది.

## అప్పుడే పుట్టిన బిడ్డ గొంతు కోసి, చెత్తకుప్పలో పడేసిన అమ్మమ్మ..



**భోపాల్-నవభూమి:**ఆడపిల్ల పుడితే భారమని భావించిన కాలం నుంచి ఆడపిల్ల పుడితేనే బాగుండని కోరుకునే కాలం వరకూ వచ్చాం. కానీ కొందరు మాత్రం అక్కడే ఆగిపోయి.. కడుపులో ఉన్నది ఆడ శిశువు అని తెలిస్తే చిదిమేసేందుకు ఎన్నైనా ప్రయత్నాలు చేస్తున్నారు. కడుపులో ఉండగా చంపడం కుదరకపోతో పుట్టిన తర్వాత చంపి చేతులు దులుపుకుంటున్నారు. తల్లి సాయంతో అలాగే చేసిందో మహిళ. అప్పుడే పుట్టిన బిడ్డ గొంతు కోసి మరీ చెత్తకుప్పలో పడేసింది. కానీ అదృష్టవశాత్తు ఆ చిన్నారి ప్రాణాలతో బయటపడింది. ఈ హృదయ విదాతరక ఘటన ఎక్కడ చోటు చేసుకుందో మనం ఇప్పుడు తెలుసుకుందాం. మధ్య ప్రదేశ్ రాజ్‌గఢ్ పట్టణానికి చెందిన ఓ మహిళకు జనవరి 11వ తేదీన ఆడపిల్ల పుట్టింది. కానీ దాన్ని ఏమాత్రం జీర్ణించుకోలేక పోయిన ఆమె.. తన తల్లి సాయంతో చిన్నారిని వదిలించుకోవాలనుకుంది. ఈక్రమంలోనే బుజ్జాయి అమ్మమ్మ.. చిన్నారి గొంతు కోసింది. తీవ్ర రక్తస్రావం కాగా చనిపోయిందని భావించారు. ఆపై ఎవరూ చూడకుండా ఓ బట్టలో చుట్టి చెత్తకుండీలో పడేశారు. ఆపై అక్కడి నుంచి ఏమీ తెలియనట్లుగా ఇంటికి వెళ్లిపోయారు. కానీ కాసేపటి తర్వాత చిన్నారి ఏడవడం ప్రారంభించింది.బుజ్జాయి ఏడుపు విన్న స్థానికులు అక్కడకు వెళ్లి చూడగా.. తీవ్ర గాయాలతో కనిపించింది. ఒళ్లంతా రక్తంతో తడిసిపోయి ఉండగా భయపడి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన రంగంలోకి దిగిన పోలీసుల.. ముందుగా చిన్నారిని భోపాల్‌లోని కమలా నెహ్రూ ఆస్పత్రికి తరలించారు. ఆపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. ఆక్రమంలోనే చిన్నారి తల్లి, అమ్మమ్మలను అరెస్ట్ చేశారు. ఇదంతా ఇలా ఉండగా.. ఆస్పత్రిలో ఉన్న బుజ్జాయికి వైద్యులు మెరుగైన చికిత్స అందించారు.అందాల బొమ్మలా ఉన్న ఆ నవజాత శిశువుకు పిహు అని పేరు పెట్టి మరీ.. నెల రోజుల పాటు చికిత్స చేశారు. 24 గంటలూ అబ్జర్వేషన్‌లో పెట్టి అవసరమైన అన్ని శస్త్ర చికిత్సలు చేశారు. ఇలా వైద్యులు నెల రోజు కష్టానికి ప్రతిఫలంగా చిన్నారి బతికింది. ప్రస్తుతం చాలా ఆరోగ్యంగా మారిపోగా పిహును రాజ్‌గఢ్‌లోని ఓ సంక్షేమ కేంద్రానికి తరలించారు.ఈ విషయాన్ని నేరుగా ఆస్పత్రి హెచ్ఓడీ డాక్టర్ ధీరేంద్ర శ్రీవాత్సవ్ తెలిపారు. చిన్నారి సిరలు, ధమనులకు ఎలాంటి గాయాలు కాకపోవడం వల్లే బుజ్జాయి బతికిందని.. ఆ పాప అంటే ఆస్పత్రిలో ఉన్న వైద్యులు అందరికీ ఇష్టమేనని చెప్పారు. ఎంతో ఇష్టంగా పిహు అనే పేరు పెట్టుకుని చక్కగా చూసుకున్నామని కూడా స్పష్టం చేశారు.

## భార్యాభర్తల మధ్య అగ్రిమెంట్.. ఎలాంటి కండీషన్స్ పెట్టుకున్నారో తెలుసా?





**న్యూఢిల్లీ-నవభూమి:** పెళ్లి అనేది నూరేళ్ల బంధం. భార్యాభర్తలు ఒకరినొకరు అర్థం చేసుకుని.. జీవితాంతం కలిసి నడవాల్సినవారు. ఎలాంటి కండీషన్స్ లేకుండా కేవలం ప్రేమతోనే కలిసి కడవరకు కలిసి జీవించాల్సి ఉంటుంది. అలాంటి పెళ్లి బంధంలో ఏర్పడిన కొన్ని చిన్న చిన్న మనస్పర్థల కారణంగా ఎన్నో జంటలు మధ్యలోనే విడిపోతూ ఉంటాయి. వారిలో కొందరు వాటిని అధిగమించి.. మళ్లీ కలిసి జీవితాన్ని సాగిస్తుండగా.. మరికొందరు విడాకులు తీసుకుని ఎవరి దారి వారు చూసుకుంటూ ఉంటారు. అయితే తాజాగా ఓ జంట మాత్రం.. ఏ భార్యాభర్తలు చేయని పని ఒకటి చేశారు. తమ వైవాహిక బంధం కొనసాగించేందుకు కొన్ని షరతులతో కూడిన అగ్రిమెంట్ చేసుకున్నారు.ఫిబ్రవరి 14వ తేదీన అంతా వాలంటైన్స్ డే నిర్వహించుకుంటుండగా.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన భార్యాభర్తలు మాత్రం.. విచిత్రంగా అగ్రిమెంట్ చేసుకున్నారు. వారి పెళ్లి జరిగి ఈ ఫిబ్రవరి 14వ తేదీకి రెండు ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా ఈ వాలంటైన్స్ డే రోజున ఒక ఒప్పందం కుదుర్చుకున్నారు. ఏకంగా రూ.500 బాండ్ పేపర్‌పై ఆ షరతులు అన్నీ రాసుకుని సంతకాలు చేసుకున్నారు. ఈ విచిత్రమైన అగ్రిమెంట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ప్రేమికుల దినోత్సవం సందర్భంగా అనయ, శుభమ్ అనే దంపతులు ఈ అగ్రిమెంట్ చేసుకున్నారు. ఇందులో భార్యకు భర్త.. భర్తకు భార్య కొన్ని షరతులు విధించారు.

**భర్తకు భార్య పెట్టిన షరతులు**

భోజనం చేసేటపుడు కుటుంబ సంబంధ విషయాలు మాత్రమే మాట్లాడుకోవాలి

స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ గురించి మాట్లాడుకోకూడదు.

బెడ్‌రూంమ్‌లో స్టాక్ మార్కెట్ లాభాలు, నష్టాల గురించి మాట్లాడకూడదు.

బ్యూటీ కాయిన్, క్రిప్టో అని భార్యను భర్త పిలవడం మానేయాలి

రాత్రి 9 గంటల తర్వాత ట్రేడింగ్‌కు సంబంధించిన యాప్స్, వీడియోలు చూడకూడదు.

**భార్యకు భర్త పెట్టిన షరతులు**

భర్త ప్రవర్తన గురించి తన తల్లికి ఫిర్యాదు చేయడం భార్య మానేయాలి.

భార్యాభర్తల గొడవల మధ్యలో భర్త మాజీ ప్రేయసి ప్రస్తావన తీసుకురాకూడదు.

ఖరీదైన స్కిన్ కేర్ ఉత్పత్తులు కొనకూడదు.

స్విగ్గీ, జొమాటో నుంచి రాత్రి పూట ఫుడ్ ఆర్డర్ చేయకూడదు

ఇలా ఒకరికి మరొకరు భార్యాభర్తలు ఆ రూ.500 బాండ్ పేపర్ మీద షరతులు పెట్టుకున్నారు. వాటిపై ఇద్దరూ సంతకాలు కూడా చేసుకున్నారు. భార్యా భర్తల్లో ఎవరైనా ఒకరు ఎప్పుడైనా ఈ నిబంధనలను అతిక్రమిస్తే అందుకు ఏం చేయాలి అనేది కూడా రాసుకున్నారు. ఒకవేళ ఎవరైనా వాటిని అతిక్రమిస్తే.. 3 నెలల పాటు ఇంట్లో బట్టలు ఉతకాలని.. టాయిలెట్లు శుభ్రం చేయాలని.. ఇంట్లోకి కావాల్సిన సరుకులు తీసుకురావాలని ఆ అగ్రిమెంట్‌లే పేర్కొన్నారు. ఈ అగ్రిమెంట్ కాస్తా సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది ఇప్పుడు తెగ వైరల్ అవుతోంది.

## భారత్‌కు మరో వలసదారుల విమానం.. ఏయే రాష్ట్రాల వారు ఉన్నారంటే..



**వాషింగ్టన్-నవభూమి:**అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ప్రెసిడెంట్‌గా బాధ్యతలు తీసుకున్న మొదటి రోజు నుంచి ఆయన చాలా విషయాల్లో అగ్రెసివ్‌గా ముందుకెళ్తున్నారు. ముఖ్యంగా అక్రమ వలసదారులపై ఆయన ఉక్కుపాదం మోపుతున్నారు. సంకెళ్లు వేసి మరీ వాళ్లను స్వదేశానికి పంపిస్తున్నారాయన. వలసల విషయంలో మిత్రదేశం భారత్‌తోనూ ఆయన ఇదే పంథాను కొనసాగిస్తున్నారు. యూఎస్‌లో అక్రమంగా నివసిస్తున్న 104 మందిని రీసెంట్‌గా సైనిక విమానంలో ఇండియాకు పంపారు. రెండో విడతగా ఇవాళ మరో 119 మంది ఇక్కడికి రానున్నారు.అమెరికా నుంచి వస్తున్న సీ-17 మిలటరీ ఫ్లైట్ శనివారం రాత్రి 10.05 గంటలకు పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ల్యాండ్ అవనుంది. ఇందులో అత్యధికులు పంజాబ్‌కు చెందినవారే కావడం గమనార్హం. 67 మంది పంజాబీలతో పాటు హరియాణాకు చెందిన 33 మంది, గుజరాత్ నుంచి 8 మంది, ఉత్తర్ ప్రదేశ్ నుంచి ముగ్గురు ఉన్నారు. అలాగే మహారాష్ట్ర, రాజస్థాన్‌కు చెందినవారు ఇద్దరు చొప్పున హిమాచల్ ప్రదేశ్, గోవా, జమ్మూ కశ్మీర్‌కు చెందినవారు ఒక్కొక్కరు చొప్పున డిపోర్టేషన్ ఫ్లైట్‌లో ఉన్నారు. మొదట రెండు విమానాల్లో వలసదారులు రానున్నట్లు తెలిపారు. కానీ ఇప్పుడు ఒకటి మాత్రమే వస్తోంది. రెండో దాని గురించి ప్రస్తుతానికి ఏ స్పష్టత లేదు.

అక్రమ వలసలపై తగ్గేదే లేదని అంటోంది అమెరికా. ప్రతివారం అక్రమ వలసదారులను వాళ్ల స్వదేశాలకు పంపే ప్రక్రియ కంటిన్యూ అవుతుందని యూఎస్ అధికారులు అంటున్నారు. వీరంతా డంకీ రూట్‌తో పాటు ఇతర మార్గాల ద్వారా అగ్రరాజ్యంలోకి అక్రమంగా ప్రవేశించారని సమాచారం. కాగా, అక్రమ వలసదారుల విమానాలు అమృత్‌సర్‌లోనే ల్యాండ్ అవడంపై వివాదం చెలరేగుతోంది. పంజాబ్ ప్రతిష్ట దిగజార్చేందుకే కేంద్ర సర్కారు ఇలా చేస్తోందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఆరోపించారు. అహ్మదాబాద్‌లో ఎందుకు ల్యాండ్ చేయడం లేదని ప్రశ్నించారు. అయితే ఈ ఆరోపణల్ని బీజేపీ నేతలు కొట్టిపారేస్తున్నారు. యూఎస్ వెనక్కి పంపుతున్న వారంతా భారతీయులేనని.. అమృత్‌సర్‌లో ల్యాండ్ అవడం పెద్ద విషయం కాదని అంటున్నారు. దీన్ని రాజకీయం చేయాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. అక్రమ మార్గాల్లో వెళ్లడానికి ప్రజలు రిస్క్ చేయడానికి కారణం ఏంటో అర్థం చేసుకోవాలని సూచిస్తున్నారు.

## కులం.. అభివృద్ధికి ఆటంకం

**చెన్నై-నవభూమి:** సమాజాన్ని చీల్చి తారతమ్యాలకు దోహదపడుతున్న కులం అభివృద్ధికి అడ్డంగా ఉందని మద్రాసు హైకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. కోవై ఆవల్‌పట్టిలో ఉన్న ఓ ఆలయానికి నిర్దేశిత కులానికి చెందిన వారిని ట్రస్టీలుగా నియమించాలని కోరుతూ పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్ విచారించిన మద్రాసు హైకోర్టు... అల్లర్లు సృష్టించే కులం అభివృద్ధికి వ్యతిరేకం.సమాజాన్ని చీల్చి, తారతమ్యాలకు దోహదపడుతున్న కులం అభివృద్ధికి ఆటంకం. కులాన్ని శాశ్వతం చేయాలనే కోరిక రాజ్యాంగ విధానానికి వ్యతిరేకం. కులాన్ని కొనసాగించే దేనినీ న్యాయస్థానం పరిశీలించదు. కులం అనే అనవసరపు భారానికి సమాజంలో కొన్ని వర్గాలు ఇంకా వీటి కింద చావలేదు అంటూ హైకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది.

## రైతన్నకు అండగా.. పంట బీమా పాలసీలను అందిస్తున్న ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్..

**న్యూఢిల్లీ-నవభూమి:**రైతన్నకు ఆపద సమయంలో అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకం ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన. ఈ పథకం కింద రైతులకు పంట బీమా పాలసీలను అందించేందుకు ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ నడుం బిగించింది. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖతో కలిసి మేరీ పాలసీ మేరే హాథ్%--% క్యాంపెయిన్ నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం 2025 ఫిబ్రవరి 1 నుంచి మార్చి 15 వరకు జరగనుంది. ఈ పథకం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రచారం చేస్తోంది.ఈ క్యాంపెయిన్‌లో భాగంగా రైతులకు వారి ఇంటి దగ్గరే పంట బీమా పాలసీ పత్రాలను అందజేస్తారు. అలాగే, పంట బీమా ప్రయోజనాలపై రైతులకు అవగాహన పెంచుతున్నారు. పంట బీమా ప్రాసెస్‌లో పారదర్శకతను పెంచడంపై -మేరీ పాలసీ మేరే హాథ్- క్యాంపెయిన్ దృష్టి సారిస్తుంది. ఈ పథకంలో భాగంగా రైతుల ఖరీఫ్, రబీ పంటలకు బీమా చేస్తారు. కేవలం రెండు శాతం ప్రీమియంగా చెల్లిస్తే చాలు.. మిగతా ప్రీమియంను ప్రభుత్వం చెల్లిస్తుంది. రైతులకు ప్రకృతి విపత్తుల కారణంగా నష్టం వాటిల్లితే ఈ ఇన్సూరెన్స్ సంస్థల ద్వారా ప్రభుత్వం రూ. 60 వేల వరకు నష్టపరిహారం చెల్లిస్తుంది.పంటకు నష్టాలు వాటిల్లిన పక్షంలో వెంటనే సమాచారం అందించేందుకు నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్, సెంట్రల్ టోల్ ఫ్రీ నంబర్ 14447 వంటి సదుపాయలు అందుబాటులో ఉంటాయి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 హైదరాబాద్
ఆదివారం
16 । ఫిబ్రవరి । 2025



## హీరో విజయ్‌కి 'వై' కేటగిరి భద్రత.. విషయం ఏంటంటే...



చెన్నై-నవభూమి: ప్రముఖ సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత జోసఫ్ విజయ్‌కి( 'వై' కేటగిరి భద్రత కల్పించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. విజయ్ రాజకీయ పార్టీ ప్రథమ వార్షికోత్సవం ఇటీవలే ముగిసింది. వచ్చే ఏడాది జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా విజయ్ రాష్ట్ర వ్యాప్త పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఇటీవలే ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌ను ప్రత్యేక సలహాదారుడిగా నియమించుకున్న విషయం తెలిసిందే. ఈ నెల 26వ తేదీ పార్టీ సర్వసభ్యమండలి సమావేశం కూడా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రప్రభుత్వం విజయ్‌కి 'వై' కేటగిరీ భద్రత కల్పించాని నిర్ణయించింది. అంటే ఆయనకు నిత్యం 8 నుంచి 11 మంది సీఆర్‌పీఎఫ్(జవాన్లతో భద్రత కల్పించనున్నారు. అయితే వై కేటగిరి భద్రత రాష్ట్రంలో మాత్రమే వుంటుందని కేంద్రం స్పష్టం చేసింది. ఇదిలా వుండగా రాష్ట్ర వ్యాప్తంగా విజయ్ అభిమానులూ అధికమే. అందువల్ల ఆయన వెళ్లే ప్రాంతాల్లో తొక్కిసలాట జరిగే అవకాశముందన్న కారణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా అదనపు భద్రత కల్పించనుంది. విజయ్‌కి 'వై' కేటగిరి భద్రతపై అన్నాడీఎంకే సీనియర్ నేత కేపీ మునస్వామి స్పందించారు. పార్టీ అధినేతగా, అభిమానుల తాకిడి వుందన్న ఉద్దేశంతో విజయ్‌కు భద్రత కల్పిస్తే సంతోషమేనని, కానీ రాజకీయ లబ్ధి పొందేందుకు, విజయ్‌ని ప్రసన్నం చేసుకునేందుకు భద్రత కల్పిస్తే మాత్రం సరికాదన్నారు. బీజేపీ గత చరిత్రను పరిశీలిస్తే విజయ్‌కు ఎందుకు భద్రత కల్పించారో ఇట్టే తెలిసిపోతుందని నర్మగర్భంగా వ్యాఖ్యానించారు.

## ఆప్ ఓటమి ప్రజాస్వామ్య విజయమేనా?

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ఆమ్ ఆద్మీ పార్టీ ఓడిపోయింది. మధ్యతరగతి ఓటర్లు మందహాసం చేస్తున్నారు. అరవింద్ కేజ్రీవాల్ ప్రత్యర్థులు ఆనంద తాండవం చేస్తున్నారు. క్షమించాలి, నేనీ విజయోత్సవాలలో పాల్గొనలేను. ఇది నిజంగా 'ఆమ్ ఆద్మీ' విజయమేనా అని ప్రశ్నిస్తున్నాను. పది సంవత్సరాల క్రితం ఆప్‌లో పనిచేస్తున్న మాలో కొంతమందిపై పుకార్లు పుట్టించి, అవమానించి గెంటివేసిన వైనాన్ని నేను మరచిపోయానని మీరు పొరపడవద్దు. ఒక విశాల రాజకీయ సన్నివేశం గురించి యోచిస్తున్నప్పుడు నా వ్యక్తిగత అనుభవాలు, ఎంత చేదువైనా, ఆ వివేచనను ప్రభావితం చేయడాన్ని అనుమతించను. ఢిల్లీ ఎన్నికలలో బీజేపీ గెలుపు, ఆప్ ఓటమి ఆ విస్తృత రాజకీయ సన్నివేశంలో ఒక భాగం మాత్రమే. ఆ ఆలోచన నా గురించి కాదు, ఆప్, దాని నాయకుల గురించీ కాదు. నేను ముందే ప్రస్తావించినట్టు అది 'ఆమ్ ఆద్మీ' గురించి. చింత, కలత, ఆందోళన మిళితమైన మనసుతో నిట్టూరుస్తున్నాను.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఆప్ పదేళ్ల పాలన ఒక ప్రజాభిప్రాయ సేకరణ. ప్రజలు ఆప్ పాలనను నిర్ద్వం ద్వంగా తిరస్కరించారు. ఢిల్లీ ప్రజల ఆప్ తిరస్కారం బీజేపీకి అధికార లబ్ధిని సమకూర్చింది. గమనించారా? పరాజిత ఆప్, విజేత బీజేపీ మధ్య ఓట్ల శాతం కేవలం 3.5శాతం మాత్రమే. బీజేపీ సాధించుకున్న సీట్ల సంఖ్యను సూచిస్తే విజేత ఓట్ల వాటా పరాజిత ఓట్ల వాటా కంటే చాలా అధికంగా ఉండవచ్చునే భావన కలుగుతుంది. అయితే వాస్తవంగా ఆ రెండు వాటాల మధ్య తేడా ఊహాత్మక అంచనా కంటే చాలా తక్కువగా లేదూ?!

ఢిల్లీ ఎన్నికల ఫలితం ఎటువంటి పరిస్థితులలో విరుద్ధంగా ఉండేదో ఊహించడం కష్టమేమీ కాదు. అవినీతి ఆరోపణలు ప్రజల దృష్టికి వెళ్లకుండా ప్రసార మాధ్యమాలు బీజేపీ నాయకులను కాపాడిన విధంగానే ఆప్ నేతలనూ ఆదుకున్నట్టయితే పరిస్థితి మరో విధంగా ఉండేది. ఢిల్లీ ఎన్నికలు కేంద్ర బడ్జెట్‌కు ముందే నిర్వహించేందుకు ఎన్నికల సంఘం శ్రద్ధ చూపి ఉన్నట్టయితే, అలాగే ఢిల్లీ ఓటర్లను లక్ష్యం చేసుకునేందుకు కేంద్ర బడ్జెట్‌ను అనుమతించబోమన్న తన హామీకి ఈసీ కట్టుబడి ఉన్నట్టయితే పరిస్థితి భిన్నంగా ఉండేది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, జార్ఖండ్‌లో వలే మహిళలకు నగదు బదిలీ పథకాన్ని అమలుపరచడంలో ఢిల్లీ ప్రభుత్వాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ నిరోధించకుండా ఉన్నట్టయితే ఓటర్లు అంతగా ఆప్‌కు వ్యతిరేకమయ్యేవారు కాదు అని నిశ్చితంగా చెప్పవచ్చు. ఆప్, కాంగ్రెస్‌లు పొత్తు పెట్టుకోకపోయినా ఎక్కడ పోటీ చేయాలి, ఎన్ని సీట్లకు పోటీ చేయాలి అనే విషయమై అవగాహన కుదుర్చుకున్నట్లయితే ఈ రెండు పార్టీల పరిస్థితి మరింత మెరుగ్గా ఉండేది. ప్రస్తావించిన వాటిలో ఏ ఒక్కటైనా సంభవించి ఉన్నట్టయితే మరో 2 శాతానికి పైగా ఓట్లు ఆప్‌కు చేకూరేవి. ఎన్నికల ఫలితాలపై పతాక శీర్షికలు భిన్నంగా ఉండేవి. ఇదే సమయంలో ఓటర్లలో 'ప్రభుత్వ వ్యతిరేకత' చాలా తీవ్రంగా ఉందన్నది ఒక కొట్టివేయలేని వాస్తవం. అయితే ఈ వ్యతిరేకతను ఓట్ల వాటాల వైనం పూర్తిగా ప్రతిబింబించలేదు. ప్రజల శ్రేయస్సుకు సంబంధించిన వివిధ అంశాల–అభివృద్ధి, రోడ్లు, పారిశుద్ధ్యం, తాగు నీటి సరఫరా%–% లో ఆప్ సర్కార్‌పై ప్రజల్లో భ్రమలు పూర్తిగా తొలగిపోయాయని సిఎస్‌డిఎస్–లోక్‌నీతి సర్వే ధ్రువీకరించింది. ఆప్ ప్రభుత్వం పనితీరుపై ప్రజల సంతృప్తి, కేంద్ర ప్రభుత్వ పనితీరు పై కంటే తక్కువగా ఉన్నది. అరవింద్ కేజ్రీవాల్‌కు వ్యక్తిగతంగా ప్రజాదరణ ఆ పార్టీకి లభించిన ఓటర్ల వాటా కంటే తక్కువగా ఉన్నది. అవినీతి నిర్మూలన నినాదంతో ప్రభవించిన ఆప్ ప్రభుత్వం 'పూర్తి'గా లేదా 'కొంతమేరకు' అవినీతి సర్కార్ అని ఢిల్లీ ఓటర్లలో మూడింట రెండు వంతుల మంది అభిప్రాయపడడం దిగ్భ్రాంతికరమైన విషయం. ఆప్‌కు ఓటు వేసిన ఢిల్లీ ఓటర్లలో చాలా మంది ఆ పార్టీని అంతగా ఇష్టపడడం లేదన్నది కూడా నిరాకరించలేని వాస్తవం. ఆప్‌కు ఒక గట్టి ప్రత్యామ్నాయం ఉన్నా, బీజేపీ తరపున విశ్వసనీయమైన ముఖ్యమంత్రి అభ్యర్థి ఉన్నా లేదా కాంగ్రెస్ ఒక గెలుపు గుర్రంగా కనిపించినా ఈ ప్రజాభిప్రాయసేకరణలో ఆప్ పట్ల మరింత వ్యతిరేకత వ్యక్తమై ఉండేది. అవును, ఈ ఎన్నికల పరాజయం ఆప్‌కు పూర్తిగా యుక్తమైనదే. అయితే అందుకు సంతోషించవలసింది ఏమీ లేదు. నిజానికి రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యం మన దేశంలో సుస్థిరంగా వర్ధిల్లాలని కోరుకుంటున్న వారు ఆప్ ఓటమిలోని అపశకునాలకు ఆందోళన చెందాలి, మన గణతంత్ర రాజ్య భవిష్యత్తు గురించి శ్రద్ధతో ఆలోచించాలి. ఆప్ ఓటమికి నేను చింతిస్తున్నాను %–% ఆ పార్టీకి నేను అభిమానిని అయినందువల్ల కాదు. రాజకీయాలలో మౌలిక పరివర్తన సాధించేందుకు ప్రభవించిన పార్టీ అది. ఆవిర్భవించిన మొదటి రెండు సంవత్సరాలలోనే ప్రజామోదం సంపూర్ణంగా పొందిన పార్టీ అది. ఆ పార్టీ అధినేత వ్యక్తిపూజను ప్రోత్సహించాడు, సకల అధికారాలనూ తన చేతుల్లో కేంద్రీకరించుకున్నాడని నిక్కచ్చిగా చెప్పక తప్పదు. ఇక ఆయన సన్నిహితులు, ఆంతరంగికులు నిగూఢ రాజకీయాలు చేశారు, రెండు నాల్కలతో మాట్లాడారు, సాధారణ పార్టీ కార్యకర్తను లక్ష్యపెట్టలేదు. ఏతా వాతా ఏ పార్టీల నయితే అధికారం నుంచి, జాతి రాజకీయ జీవితం నుంచి తొలగించేందుకు పుట్టిందో ఆ ప్రధాన స్రవంతి రాజకీయ పక్షాల కంటే ఆప్ భిన్నమైనది కాదని రుజువయింది. మీడియాలో ముఖ్యమంత్రి నివాసం 'శీష్ మహల్' గురించి అతిశయోక్తులతో ఉధృత ప్రచారం జరిగింది. పార్టీ నాయకులు పదే పదే మాట్లాడిన గాంధేయ ఆదర్శాలకు విరుద్ధంగా వారి జీవన శైలి ఉన్నందునే మీడియా నిశిత విమర్శలు అనివార్యమయ్యాయి. మద్యం కుంభకోణంలో ఆప్ నాయకులకు న్యాయస్థానాలు ఎటువంటి శిక్ష విధించని మాట నిజమే. అసలు వారు ఆ అవినీతికి పాల్పడినట్లు న్యాయసమ్మతమైన రుజువులు లభించకపోవచ్చు. అయినా మద్యం కుంభకోణం మిథ్య కాదు. ఆప్‌కూ నైతిక విలువలు లేవనే కఠోర వాస్తవాన్ని ప్రజలకు అది స్పష్టం చేసింది. ఆప్ ఓటమికి నేను కలత చెందుతున్నాను. 'ఢిల్లీ నమూనా' ఆదర్శప్రాయమైనదని విశ్వసించడం వల్ల కానే కాదు. ఆప్ సర్కార్ ప్రభుత్వ విద్యారంగానికి రాజకీయ ప్రఖ్యాతి తీసుకువచ్చింది. ప్రభుత్వ బడులలో సదుపాయాలను మెరుగుపరిచింది. మరి నాణ్యమైన విద్య ఢిల్లీ బాలలకు అందినదా అనే విషయం పూర్తిగా చర్చనీయాంశమే. మొహల్లా క్లినిక్‌లు ఒక మంచి ఆలోచన. అయితే వాటిని అమలుపరిచిన తీరు ఆరోగ్య సాధకంగా లేదు. ఉచిత విద్యుత్ , మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం మొదలైనవి పేదల సంక్షేమం పట్ల ఆప్ రాజకీయ సంకల్పానికి అద్దం పడుతున్నాయి. అయితే అందుకు ఖర్చు చేసిన నిధులను ప్రజల జీవన స్థితిగతుల మెరుగుదలకు దోహదం చేసే దీర్ఘకాలిక సంస్థాగత మెరుగుదలకు వినియోగించి ఉండవలసింది. పట్టణ ప్రాంతాల మౌలిక సదుపాయాల మెరుగుదలకు ఢిల్లీ నమూనా చేసిన దోహదం పెద్దగా ఏమీ లేదు. వ్యర్థ పదార్థాల నిర్వహణపై శ్రద్ధ చూపలేదు. నీటి, వాయు కాలుష్యాలను సమర్థంగా నిరోధించలేదు. కొన్ని రంగాలలో పరిస్థితులు పాక్షికంగా మెరుగుపడినా ఆ మెరుగుదల ఏ విధంగానూ ఆదర్శ నమూనా కానేకాదు.

# పత్రికలతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు విడదీయలేని బంధం

















రచనల ద్వారా సమాజ చైతన్యానికి ఆయన కృషి భావ ప్రకటన స్వేచ్ఛకు పట్టం కట్టిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మూ క్ నాయక్ పత్రికా ఏర్పాటు చేసి 105 సంవత్సరాలు

భారతదేశం పూర్తిగా బ్రిటిష్ పరిపాలన ఉండిపోయి భావ ప్రకటన స్వేచ్ఛ భారతీయులకు స్వేచ్ఛ కరువైంది . స్వతంత్ర సమరంలో భాగంగా ఆనాటి స్వాతంత్ర సమరయోధుడు స్వతంత్ర పోరాటానికి ప్రజలను సన్నద్ధం చేయడానికి భారతదేశంలో ప్రాంతాలవారీగా పత్రికలను నడిపించారు . లైబ్రరీలను కూడా ఏర్పాటు చేసి గ్రామ గ్రామాన స్వతంత్ర సంగ్రామానికి సన్నద్ధులను చేశారు. ఇదే క్రమంలో భారతదేశం లోనే ఉంటూ అంటరాని వారికీ ఏ రకమైన హక్కులకు అధికారాలకు అవకాశాలకు నోచుకోలేదు డిప్రెస్ డు క్లాసెస్ గా ఉన్న అణగారిన ప్రజల కోసం భారతదేశంలో మొట్టమొదటిసారి డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ పత్రికా నడిపించాలని ముందుకు వచ్చారు. ఆలోచన ఉన్నా కూడా కరుడుగట్టిన పేదరికం ఉండడంతో ఆర్థిక సహాయం లేని కారణంగా చాలా కాలం పాటు ఆలోచన కార్యరూపం దాల్చలేదు. విషయం తెలుసుకున్న బరోడా సంస్థల మహారాజు స్వాహు మహారాజ్ ఆర్థిక సహాయంతో "" మూక్ నాయక్ "" మరాఠీ పత్రికను మూగవారికి నాయకుడని తెలుగులో అర్థం 31 జనవరి 1920 న ప్రారంభించారు . ఇప్పటికీ పత్రిక ప్రారంభించిది. మూక్ నాయక్ ' పత్రిక కు జనవరి 31తో 105 ఏళ్ళు గడుస్తుంది .దళిత జాతులకు సాంఘిక, రాజకీయ అవగాహన కల్పించడం కోసం అంబేద్కర్ నడిపిన పత్రిక మూక్ నాయక్. దేశంలో మొదటి ది ఈ పత్రిక 1920 జనవరి 31న పక్షపత్రిక గా ప్రారంభమైంది. దీని ప్రచురణకు ముందు, ఈ పత్రిక విషయం ప్రజలకు తెలియజేయడానికి, అప్పట్లో ఏ పత్రిక కూడా ఒప్పుకో లేదంటే, పరిస్థితులను అర్థం చేసుకోవచ్చు. అంటే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపిస్తున్న మూక్ నాయక పత్రిక ప్రకటనను వేయడానికి, అప్పట్లో ఎవరు ముందుకు రాలేదు. స్వరాజ్యం నా జన్మ హక్కు' అంటూ జబ్బలు చర్చుకున్న బాలగంగాధర తిలక్ నడుపుతున్న' కేసరి' పత్రిక కూడా అంబేద్కర్ మూక్ నాయక్ ప్రకటనను వేయడానికి నిరాకరించింది. దీనిని బట్టిస్వాతంత్ర ఉద్యమ కాలంలో నడిచిన పత్రికలు దళిత వర్గాల అభివృద్ధి పట్ల ఎంత దారుణంగా వ్యవహరించాయో తెలుసుకోవచ్చు. కింది జాతులకు పత్రికలు ఉండడం వారు రాజకీయ సాంఘిక విషయాలను అర్థం చేసుకోవడం అప్పుడే కాదు, ఇప్పుడు కూడా ఈ సమాజానికి ఇష్టం లేదు. డాక్టర్ అంబేద్కర్ స్థాపించిన' మూక్ నాయక్' ఎన్నో విషమ పరిస్థితులను ఎదుర్కొన్నది. ఈ పత్రిక అంబేద్కర్ అభిప్రాయాలను ఎప్పటికప్పుడు ప్రకటించేది. కింది కులాల పట్ల వివక్ష చూపే హిందూ సమాజాన్ని విమర్శించడం, దళితులకు ప్రోత్సాహాన్ని ఇవ్వడం, వారు నిర్వహించాల్సిన కర్తవ్యాన్ని ఉపదేశించటం అన్నీ ఈ పత్రిక ద్వారానే జరిగేవి. హిందూ సమాజంలో వర్ణాలు నాలుగు కాదు. మూడే. బ్రాహ్మణులు, బ్రాహ్మణ ఇతరులు, అస్పృశ్యులు' అన్నారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. భారతదేశానికి రాజకీయ స్వాతంత్రం వస్తే, అది ఈ అందరికీ రావాలి. ఆర్థిక ,సామాజిక రంగాలలో సమానత్వం అందరికీ ఉండాలి' అని మూక్ నాయక పత్రిక ద్వారా ప్రకటించాడు డాక్టర్ అంబేద్కర్. బ్రిటిష్ వాళ్ళని ఎదుర్కోవడం భారతీయులకు ఎంత న్యాయ సమ్మతంగా కనిపిస్తుందో, బ్రాహ్మణులను ఎదుర్కోవడం దళిత జాతులకు అంత సమంజసం గానూ, న్యాయ సమ్మతం గానూ చూస్తున్నదని అంబేద్కర్ చెప్పాడు. కనీస ప్రాథమిక హక్కులే లేని దళిత జాతులకు స్వరాజ్యం అనవసరం. బ్రిటిష్ పాలకవర్గం పోతే హిందువుల చేతుల్లో వారు మరోరకమైన బానిసత్వాన్ని అనుభవిస్తారన్న సత్యం ఆయన చాటి చెప్పారు. ఈ పత్రిక నడిపే నాటికి అంబేద్కర్ వర్ణవ్యవస్థను గురించిన పోరాటానికి పూర్తి సన్నద్ధంగా లేదు. దానికి రెండు కారణాలు ఉన్నాయి. మొదటిది ఆయన ప్రభుత్వ కళాశాలలో ప్రొఫెసర్ గా ఉండడం. రెండోది, ఆయన లండన్ చదువు పూర్తి కాకపోవడం. చదువు పూర్తయితే తప్ప ఆయన రంగంలోకి దిగదల్చుకోలేదు. ఈ నేపథ్యంలో అంబేద్కర్ మూక్ నాయక్ పత్రిక నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాడు. అప్పటి తన అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడి చేయడానికి ఈ పత్రికను ఉపయోగపెట్టాడు. భారతదేశంలోనే అక్షరాస్యత తక్కువగా ఉంది అందులోనూ అణగారిన వర్గాల వారికి అసలు చదివే లేదు ! అయితే తమ వారు చదువుకున్న తమ సమస్యలను అంటరానితను వివక్షతను తాము ఎదుర్కొంటున్న వాటిని పత్రికల ద్వారా బయట ప్రపంచానికి తెలియజేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంకల్పించారు . అప్పటికే ఆయన చాలా ఇంగ్లీష్, హిందీ, మరాఠి పత్రికలకు వ్యాసాలు కూడా రాసేవారు . అంబేద్కర్ సారథ్యంలో నిర్వహిస్తున్న మూ క్ నాయక్ ఈ పత్రిక ఎక్కువకాలం నడవలేదు.

**సమతా పత్రిక ఏర్పాటు**

సమాజంలో ప్రజలందరూ సమానంగా ఉండాలని తమ సమస్యలను బయట ప్రపంచానికి తెలియజేయడం కోసం ముందుగా బాబా సభ అంబేద్కర్ 1919 లో సమతా సైనికుడా ఏర్పాటు చేశారు. దానికి అనుబంధం గానే సమతా పత్రికను ఏర్పాటు చేశారు కానీ అంతగా ప్రచారం రాలేదు.

**బహిష్కృత భారత్ ఏర్పాటు**

సమత , మూ క్ నాయక్, పత్రికల్లో తర్వాత కాలంలో డాక్టర్ అంబేద్కర్ ఏప్రిల్ 3న 1927 బహిష్కృత భారత్ పక్ష పత్రికను ప్రారంభించారు. ఇందులో ప్రధానంగా మహారాష్ట్రలోని చౌదరీ చెరువు మీరు తాగడానికి వచ్చిన సమస్యను అగ్రవర్ణాలకు దళితులకు మధ్య జరిగిన ఘర్షణలను ఎప్పటికప్పుడు తెలియజేయడానికి ఉపయోగపడింది. ఈ సందర్భంగానే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆవేదన వ్యక్తం చేస్తూ మనిషి మతం కోసం ఉన్నారా ? మతం మనిషి కోసం ఉందా? అంటూ ప్రశ్నించారు. వర్ణ వ్యవస్థ పూర్తిగా మానసిక వ్యాధి అని ప్రతి దళితుడు మతం మానసిక వ్యాధి నుండి బయటకు రావాలని పిలుపునిచ్చారు. ఈ దేశంలో అణగారిన వర్గాల జీవన దుస్థితిపై బహిష్కృత భారత్ విస్తృత ప్రచారం చేసింది . ఈ పత్రికను అంబేద్కర్ అనుయాయులైన దేవరాజు నాయక్, కాంద్రేకర్ లు నడిపించారు . తర్వాత కాలంలో

**జనతా పత్రికను ప్రారంభించారు.**

ఆ తర్వాత కాలంలో ఆంగ్లంలో పీపుల్స్ హెరాల్డ్ అనే పత్రికను నిర్వహించారు . ఇలా అంబేద్కర్ తాత్విక సిద్ధాంతాన్ని ప్రచారం చేయడానికి అప్పట్లో ఈ పత్రికలు ఎంతగానో ఉపకరించాయి. ఇంకొక దురదృష్టం ఏంటంటే, అంబేద్కర్ పట్ల, కింది వర్గాల అభివృద్ధి పట్ల అప్పటినుంచి ఇప్పటివరకు, మీడియా ధోరణి ఏమీ మారలేదు. పత్రికలు పెట్టుబడిదారీ విష పుత్రికలని శ్రీ శ్రీ అన్నట్టుగానే, పెట్టుబడిదారులు, వాళ్ళ అనుబంధం రాజకీయ పార్టీల కరపత్రాలు గా ఇప్పటి మీడియా నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నది.

**రాజ్యాంగంలో పత్రికలకు ప్రత్యేక హక్కులు కల్పించిన డాక్టర్ అంబేద్కర్**

రాజ్యాంగంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ అయిన మీడియాకు దారి చూపిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని మీడియా దారిలో కనపడకుండా చేయటం లక్ష్యంగా మెయిన్ స్ట్రీమ్ మీడియా తన వంతు ప్రయత్నాన్ని ఎప్పటికప్పుడు కొత్త కొత్తగా చేస్తూనే ఉంది.

రాజ్యాంగంలో , పొలిటికల్, ఎగ్జిక్యూటివ్, జుడిషరీ కి అన్నింటినీ రాజ్యాంగ పరిధిలోకి తీసుకొచ్చిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పత్రికలకు మాత్రం స్వేచ్ఛ కల్పించారు. ఆ భావ ప్రకటన స్వేచ్ఛ ద్వారానే నేడు పత్రికలు నడుస్తున్నాయి. ప్రస్తుతం పత్రికలో నడుస్తున్న తీరు తెనులు మనందరికీ తెలుసు. సామాజిక న్యాయం ప్రజల కోసం కాకుండా పెట్టుబడిదారులు, రాజకీయ పార్టీలు వాళ్లకోసం పత్రికలు నడుపుతున్నారు. చాలా తక్కువ మంది మాత్రమే దళిత వర్గాల నుండి పత్రికా రంగంలో పనిచేస్తున్న వారు ఉన్నారు . సంస్థలు నడిపిస్తున్న వారు అంతకన్నా తక్కువగా ఉన్నారు. ఆ ఉన్న వారికి కూడా బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన హక్కు మాత్రమే అది. మీడియాలో పనిచేస్తున్న దళిత వర్గాలకు సైతంతమ చేతుల్లో అక్షరాన్ని, పెన్ను, పుస్తకం ని పెట్టిన మహనీయుడు స్థాపించిన పత్రిక గురించిన కనీస సమాచారం కూడా మెజారిటీ దళిత జర్నలిస్టులకు తెలియకపోవడం శోచనీయం.

బాబా సాహెబ్ అంబేద్కర్ కు పత్రికలతో విడదీయరాని బంధం ఉంది. ఆయన తన రచనల ద్వారా సమాజాన్ని చైతన్య పరిస్థితితోపాటు పత్రికా రంగంలో కూడా వివిధ స్థాయిలో ఎప్పటికప్పుడు సమాజ హితం కోసం కృషి చేశారు.

అస శ్రీరాములు
సీనియర్ జర్నలిస్ట్
9440037196

# పెట్టుబడుల ప్రకటనలతో సరిపోలని ప్రగతి




ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకానమిక్ ఫోరమ్ వార్షిక సమావేశాలను, అంత ర్జాతీయ పెట్టుబడుల అవగాహన ఒప్పం దాలకు పరిమితం చేయకుండా, పారిశ్రామిక, ఆర్థిక, సామాజిక రంగాలలో నిష్ణాతులైన పలువురు ప్రపంచస్థాయి ప్రభావశీలులైన వ్యక్తులతో దీర్ఘకాలిక పరిచయాలు నిలుపుకోవటానికీ, వర్తమానంలోనూ భవిష్యత్తులోనూ ప్రపంచ దిశ –దశ ఏమిటి అనే విషయంలో అవగాహన కలగడానికీ అవకాశంగా ఉపయోగించుకోవాలని ఆర్థిక విశ్లేషకుల అభిప్రాయం. ఇంచుమించు ఇదే అభిప్రాయాన్ని దావోస్ పర్యటన ముగించుకుని వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా వెల్లడించారు. ఇటీవలి డబ్ల్యుఇఎఫ్ దావోస్ వార్షిక సమావేశంలో, భారత కంపెనీలతో సహా అంతర్జాతీయ పెట్టుబడి సంస్థలతో పెద్ద ఎత్తున అవగాహన ఒప్పందాలు చేసుకుంటున్నట్లు కొందరు ముఖ్యమంత్రుల అవాస్తవ ప్రకటనల నేపథ్యంలో ఇలాంటి విశ్లేషణలకు ప్రాముఖ్యత వున్నదనాలి. డబ్ల్యుఇఎఫ్ స్విట్జర్లాండ్‌లోని ఒక అంతర్జాతీయ ప్రభుత్వేతర సంస్థగా 1971 జనవరి 24న జర్మన్ ఇంజనీర్, ఆర్థికవేత్త క్లాస్ స్క్వాబ్ తన 33వ ఏట యూరోపియన్ మేనేజ్‌మెంట్ ఫోరమ్ పేరుతో స్థాపించారు. దీని లక్ష్యం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడంబీ వ్యాపార, రాజకీయ, విద్యావేత్తలతో పాటు సమాజంలోని ఇతర ప్రతిభాశీలురైన నాయకులను ఒక ఉమ్మడి వేదిక మీదకు చేర్చి, వార్షిక సదస్సులు నిర్వహించి, ప్రపంచ, ప్రాంతీయ, పారిశ్రామిక విధానాలను రూపొందించడం. ఇటీవల ముగిసిన 54వ డబ్ల్యుఇఎఫ్ వార్షిక సమావేశం జనవరి 15–19 తేదీల మధ్య దావోస్‌లో జరిగింది.

ఇందులో అంతర్జాతీయ సంస్థల, ప్రపంచ ప్రఖ్యాత కంపెనీల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భారతదేశం నుండి గతంలో కంటే అత్యధిక సంఖ్యలో 133 మంది ప్రతినిధులు ('ఒకే బృందం, ఒక భారతీయ ప్రదర్శన' అనే థీమ్‌తో) హాజరయ్యారు. వీరిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల ప్రతినిధులు కూడా ఉన్నారు. ఐదుగురు కేంద్ర మంత్రులు, ముగ్గురు రాష్ట్ర ముఖ్యమంత్రులతో సహా, వివిధ రంగాల నుండి సుమారు 100 మంది సీఈఓలు పాల్గొన్నారు.

యూరోపియన్ మేనేజ్‌మెంట్ నిపుణలకు, అమెరికన్ మేనేజ్‌మెంట్ మెళకువలను, విధివిధానాలను నేర్పించడమనే క్లాస్ స్క్వాబ్ ప్రారంభ ఆలోచన క్రమంగా ఆర్థిక, సామాజిక సమస్యలపై దృష్టి పెట్టడంగా మార్పు చెందింది. 1971 సంవత్సరం నాటి ప్రారంభ సమావేశానికి 400 మంది దిగ్గజ యూరోపియన్ వ్యాపారవేత్తలను, వివిధ రంగ నిపుణులను ఆహ్వానించి, స్క్వాబ్ వ్యూహాత్మకంగా తక్షణ, భవిష్యత్తు నిధులను సమీకరించాడు. స్విస్ ఫెడరల్ ప్రభుత్వ పర్యవేక్షణలో లాభాపేక్షలేని సంస్థగా స్థాపించబడిన డబ్ల్యుఇఎఫ్ వార్షిక సమావేశాలు నిర్వహించడం ఆనవాయితీగా సాగుతున్నది.

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు 2015లో దాలియాన్‌లో జరిగిన అలాంటి ఒక ప్రత్యేక సమావేశంలో పాల్గొని, తనదైన ప్రత్యేక శైలిలో, తెలంగాణను పెట్టుబడుల స్వర్గంగా ప్రచారం చేయడంలో సఫలమయ్యారు. ఆ సమావేశంలో ఆయన రాజనీతిజ్ఞతతో చేసిన ఉపన్యాసంలో భారత ఆర్థిక వ్యవస్థను సమర్థించడం, చైనా అభివృద్ధిని ప్రశంసించడం, తెలంగాణ సాధించిన అభివృద్ధిని తెలియచేయడం విశేషం. ప్రత్యేక ఆహ్వానితులకే ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల్లో పాల్గొనే వీలుంది. ఆర్థిక, రాజకీయ రంగంలో ప్రధాన పాత్రదారులు, క్లిష్టతరమైన ప్రపంచ సమస్యలను పరిష్కరించడం లాంటి డబ్ల్యుఇఎఫ్ లక్ష్యాలను ముందుకు తీసుకుపోగలిగేవారు సమావేశాలకు ఆహ్వానితులు. పెట్టుబడుల అవకాశాల కోసం తెరవెనుక లాబీయింగ్ చేయడానికి ఈ వేదికను ఉపయోగించుకోవచ్చు. బహుశా అందువల్లనే, భారతదేశం నుండి ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు ఈ వేదిక వార్షిక సమావేశాలలో పాల్గొంటారు. నియంత్రణల సడలింపునకు, మార్కెట్ స్వేచ్ఛకు ప్రాధాన్యమిచ్చే 'నయా ఉదారవాద విధానాల' వేదికగా డబ్ల్యుఇఎఫ్ మారుతున్నదన్న విమర్శ వస్తున్నది. బహుశా ప్రజల సార్వజనీన, విస్తృత ప్రయోజనాలకు ఈ వేదిక సరిపడకపోవచ్చునేమో. ఏదేమైనా, అభివృద్ధి చెందని, చెందుతున్న దేశాల పెట్టుబడి అవకాశాలను మెరుగుపరచుకోవడానికి ఇది ప్రధాన వేదికే. నారా చంద్రబాబునాయుడు 1990%–%–2000 మధ్య కాలంలో, ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల్లో పాల్గొన్న తొలి భారతీయ ముఖ్యమంత్రులలో బహుశా ప్రథముడు కావచ్చు. ఆయన ఆ వేదికను చాకచక్యంగా ఉపయోగించుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విదేశీ ప్రత్యక్ష%–%పరోక్ష పెట్టుబడుల కేంద్రంగా మలిచారు. హైదరాబాద్‌ను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కేంద్రంగా రూపొందించి, దేశ ఐటీ వృద్ధిలో ఆయన నిర్వహించిన పాత్ర అమోఘం. ఈసారి కూడా చంద్రబాబునాయుడు వార్షిక సమావేశంలో పాల్గొన్నారు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌తో చర్చలు జరిపారు. అలాగే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 2023లోనూ, ఇప్పుడూ కూడా పాల్గొని అమెజాన్, సన్ పెట్రోకెమికల్స్, టిల్‌మన్ గ్లోబల్ హోల్డింగ్స్ వంటి హేమాహేమీ సంస్థల నుండి రూ.1.78లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను తెలంగాణకు సాధించారు. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 49,550 మందికి ఉద్యోగ అవకాశాలు కలగనున్నట్లు ప్రభుత్వ అంచనా. ఇందుకు ముఖ్యమంత్రిని, ఆయన సహచర ప్రతినిధుల బృందాన్ని అభినందించాలి. ప్రపంచ ఆర్థిక వేదిక అంతర్జాతీయ భాగస్వామ్యాలను నిర్మించేందుకు, భాగస్వామ్య దేశాల ప్రతినిధులు పెట్టుబడులను ఆకర్షించేందుకు విశిష్టమైన వేదికగా ఎదుగుతున్నప్పటికీ, ఆర్థికాభివృద్ధి, ఉద్యోగ –ఉపాధి కల్పన వంటి వాస్తవిక ప్రయోజనాలను ఎంతవరకు సాధిస్తున్నదీ అనేదానిపై అనుమానాలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. చంద్రబాబునాయుడు పాలన చేసిన రోజుల నుండి, ఉమ్మడి అంధ్రప్రదేశ్, తదనంతర తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇతర నాయకులు ఈ వేదికను సద్వినియోగం చేసుకుని, బిలియన్ డాలర్లలో పెట్టుబడులు పొందినట్లు ప్రకటనలు చేస్తున్నారు. ఈ ప్రకటనలు ఎంతమేరకు దీర్ఘకాలిక అభివృద్ధి సాధించడానికి దోహదపడుతాయనేది కూడా 'బిలియన్ డాలర్ల' ప్రశ్నే! లేదా, రాజకీయ స్వప్రయోజనాలను ప్రచారం చేసుకోవడానికేనా అన్నది కూడా ప్రశ్నార్థకంగా మిగిలిపోతుంది.



## అదే జ్ఞానం



ఒకసారి ఒక మిత్రబృందం పెద్ద నదిని దాటవలసి వచ్చింది. దానికోసం వారు ఒక పడవను తయారు చేసుకున్నారు. నదిని దాటారు. ఆ తరువాత, ఆ పెద్ద పడవ తమకు భవిష్యత్తులో ఉపపయోగపడుతుందని, కాబట్టి మిగతా ప్రయాణమంతా దాన్ని మోసుకువెళ్ళాలని అనుకున్నారు. దానితో వారి ప్రయాణం నెమ్మదించింది. ఇబ్బందికరంగా మారింది. నది ఒక బాధాకరమైన ధ్రువం అనుకుంటే... పడవ ఆ ధ్రువాన్ని అధిగమించడానికి ఉపయోగించే పరికరం. కానీ నది లేని చోట సాగే ప్రయాణంలో... ఆ పడవే భారంగా మారుతుంది. అదే విధంగా మన దైనందిన జీవితాల్లో మనం ఎదుర్కొనే అనేక బాధాకరమైన ధ్రువాల నుంచి మనకు విముక్తి కలిగించే పరికరాలు, ప్రక్రియలు చాలా ఉన్నాయి. ఇటువంటి తాత్కాలిక బాధల నుంచి ఉపశమనం పొందడానికి వేదాలు అనేక అనుష్ఠానాలను వివరించాయి. ఈనాటికీ ఈ ఆచారాలు అందుబాటులో ఉన్నాయి, వాటిని ప్రజలు ఆచరిస్తున్నారు. ఆరోగ్యం, వ్యాపారం, పని, కుటుంబం, ఇతర అంశాల్లో మనకు ఇబ్బందులు ఎదురైనప్పుడు... ఈ అనుష్ఠానాల సహాయం తీసుకోవడం తార్కికంగా కనిపిస్తుంది.

అయితే... వేదాలకు పైపై అర్థాలు వివరిస్తూ, ఈ జీవితంలో సుఖం, మరణానంతరం స్వర్గం లభించేలా చేస్తానని వాగ్దానాలు చేసే తెలివితక్కువవారి మాటలలో చిక్కుకోవద్దని శ్రీకృష్ణుడు ఉపదేశించాడు. ధ్రువాలను (ద్వంద్వాతీత), గుణాలను (గుణాతీత, నిర్గుణ) అధిగమించి 'ఆత్మవాన్' (ఆత్మలో స్థిరపడినవాడు)గా మారాలని అర్జునుణ్ణి ఆయన ప్రోత్సహించాడు. "ఒక పెద్ద సరస్సు దొరికినవాడికి చిన్న కాలువతో అవసరం లేదు. అదే విధంగా ఆత్మలో స్థిరపడినవాడికి ఇతరమైనవన్నీ చిన్నకాలువ లాంటివి" అని చెప్పాడు. మన జీవన ప్రయాణంలో పడవ భారాన్ని తలకెత్తుకొని, మనల్ని మనం బాధించుకోకుండా ఉండడమే జ్ఞానం. సుఖాన్ని, శక్తిని పొందడానికి చేసే ప్రయత్నాలు ఎంత వ్యర్థమైనవో అర్థం చేసుకొని, వాటిని అధిగమించాలని శ్రీకృష్ణుడు ప్రోత్సహిస్తున్నాడు.

ఇంద్రియాలు, ఇంద్రియ విషయాల కలయిక 'సుఖదుఃఖాలు' అనే ద్వంద్వాలను తెస్తుందని, అవి అనిత్యం (అశాశ్వతం) కాబట్టి వాటిని ఓర్చుకోవాలనీ అర్జునుడికి శ్రీకృష్ణుడు సలహా ఇచ్చాడు. వాటిని అధిగమించి ఆ క్షణికమైన అంశాలకు సాక్షిగా ఉండడం నేర్చుకోవాలని సూచించాడు. కృత్రిమమైన సుఖాలకన్నా... ప్రామాణికమైన, శాశ్వతమైన ఆనందమే గొప్పదని ఆయన స్పష్టం చేశాడు.

## చుండ్రు వేధిస్తోందా..!



రెండు అంగుళాల కలబంద ముక్క నుంచి గుజ్జుని తీసుకుని మాడుకు పట్టించాలి. అయిదు నిమిషాలు సన్నితంగా మర్దన చేయాలి. ఇరవై నిమిషాల తరవాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఇలా రెండు రోజులకు ఒకసారి చేస్తూ ఉంటే పది రోజుల్లో చుండ్రు తగ్గుతుంది.
రాత్రి పడుకునేముందు చిన్న గిన్నెలో మూడు చెంచాల ఆలివ్ నూనె వేసి కొద్దిగా వేడి చేయాలి. దీనిని కొద్దిగా వేళ్లతో తీసుకుంటూ తలకి పట్టించాలి. మాడు మీద గుండ్రంగా రుద్దుతూ మర్దన చేయాలి. ఉదయం లేవగానే మైల్డ్ షాంపూతో తలస్నాం చేయాలి. ఇలా వారానికి ఒకసారి చేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది.
చిన్న గిన్నెలో ఒక గరిటె పెరుగు, గుడ్డు తెల్ల సొన వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని చుండ్రు ఉన్న ప్రదేశంలో రాయాలి. పావు గంట తరవాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. క్రమంగా చుండ్రు రాలడం ఆగుతుంది.మూడు చెంచాల మెంతులను ఒక గ్లాసు నీటిలో వేసి రాత్రంతా నాననివ్వాలి. ఉదయాన్నే వీటిని మెత్తగా రుబ్బి తలకు పట్టించాలి. అరగంట తరవాత తలస్నానం చేస్తే మాడుమీద చర్మానికి తేమ అంది చుండ్రు తగ్గుతుంది.రెండు గుప్పెళ్ల వేపాకులను మెత్తగా రుబ్బి మాడుకు పట్టించాలి. అరగంట తరవాత మంచినీళ్లతో తలస్నానం చేస్తే ప్రయోజనం కనిపిస్తుంది.
యాపిల్ సైడర్ వెనిగర్‌కు చర్మం మీద పీహెచ్ స్థాయిని సమతుల్యం చేసే శక్తి ఉంది. ఒక గిన్నెలో రెండు చెంచాల యాపిల్ సైడర్ వెనిగర్, రెండు చెంచాల నీళ్లు వేసి బాగా కలపాలి.



## ఏసీ సరిగా పని చేయాలంటే...

చాలామంది ఇళ్లలో శీతాకాలమంతా ఏసీని ఉపయోగించకపోవచ్చు. దీనిని అలాగే వాడితే పలు శ్వాసకోశ సమస్యలు వస్తాయి. ఏసీని లోపల, బయట అన్ని భాగాలను జాగ్రత్తగా శుభ్రం చేయాలి.
ముందుగా ఏసీకి సంబంధించిన పవర్ సరఫరా ఆపాలి. ఏసీ ఇన్‌డోర్ యూనిట్ ప్యానెల్‌ను తెరచి అందులో ఉండే ఫిల్టర్లను బయటికి తీయాలి. వీటిని పాత టూత్‌బ్రష్‌తో సున్నితంగా రుద్ది దుమ్ము తొలగించాలి. తరవాత మంచినీళ్లతో కడిగి ఆరబెట్టాలి. ఎవాపరేటర్ కాయిల్‌ను పలుచని గుడ్డతో తుడవాలి. అన్నింటినీ సరిగా అమర్చి ఇన్‌డోర్ యూనిట్ ప్యానెల్‌ని మూసివేయాలి.
ఏసీ అవుట్‌డోర్ యూనిట్‌ను శుభ్రం చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. కండెన్సర్ ఫిన్‌లను వ్యాక్యూమ్ క్లీనర్‌తో శుభ్రం చేయాలి. గాలి ప్రవాహాన్ని అడ్డుకునేలా ఏదైనా చెత్త చేరితే దాన్ని తొలగించాలి. టాప్ గ్రిల్‌ను తెరిచి పొడి గుడ్డతో తుడవాలి. నీళ్లలో ముంచి గట్టిగా పిండిన గుడ్డతో ఫ్యాన్‌ను తుడవాలి. తరవాత గాలికి ఆరనిచ్చి అన్ని భాగాలను యథాస్థానంలో అమర్చాలి.
రెండు కప్పుల నీటిలో మూడు చెంచాల డిటర్జెంట్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ఏసీ మెష్‌కి రాయాలి. తడి గుడ్డతో రుద్ది తుడిస్తే మెష్ పూర్తిగా శుభ్రపడుతుంది. నెట్ క్లీనింగ్ కోసం వ్యాక్యూమ్ క్లీనర్ ఉపయోగించడం మంచిది.
రెండు కప్పుల నీటిలో రెండు చెంచాల వెనిగర్ వేసి బాగా కలిపి ఒక స్ప్రే బాటిల్‌లో పోయాలి. ఏసీ బయటి భాగమంతటా స్ప్రే చేసి పొడి గుడ్డతో తుడవాలి.
ఏసీలో కూల్, డ్రై, హాట్, ఫ్యాన్ మోడ్‌లు అందుబాటులో ఉంటున్నాయి. చల్లని గాలి కోసం ఏసీని కూల్ మోడ్‌లో సెట్ చేసుకోవాలి.
గది తొందరగా చల్లబడాలంటే ఏసీ ఫిల్టర్లను రెండు వారాలకు ఒకసారి తప్పనిసరిగా శుభ్రం చేయాలి.
ఏసీ వేసినప్పుడు గదిలో విస్తరించే చల్లని గాలి బయటికి పోకుండా తలుపులు, కిటికీలు మూసివేయాలి.
గదిలోకి నేరుగా ఎండ వస్తుంటే ఏసీ చల్లదనాన్ని వ్యాప్తి చేయలేదు. కిటికీలకు మందపాటి కర్టెన్లు వేయాలి.గది విస్తీర్ణానికి తగ్గ సామర్థ్యం ఉన్న ఏసీని ఎంపిక చేసుకోవాలి.
ఏసీ అవుట్‌డోర్ యూనిట్‌పై ఎండ పడకుండా జాగ్రత్త వహించాలి. దీని నుంచి గాలి సులువుగా వెళ్లేలా ఏర్పాటు చేసుకోవాలి.
ఏసీ కూలింగ్ మెరుగ్గా ఉండేందుకు రెగ్యులర్ సర్వీస్ తప్పనిసరి. రూమ్ టెంపరేచర్ కన్నా తక్కువగా సెట్ చేసినప్పటికీ వేడి గాలి వస్తున్నా, గాలి సరిగా రాకపోయినా, గది మొత్తం ఒకే టెంపరేచర్ లేకపోయినా, ఏసీ నుంచి శబ్దాలు వస్తున్నా, గది మొత్తం చల్లగా అయినప్పటికీ ఆపరేటింగ్ సిస్టమ్ ఆగకపోయినా, ఏసీ నుంచి నీళ్లు కారుతున్నా, దుర్వాసన వస్తున్నా, కరెంట్ బిల్ ఎక్కువగా వస్తున్నా టెక్నీషియన్‌తో సర్వీసింగ్ చేయించాలి.

## ఈ సులభమైన చిట్కాలతో చెమట వల్ల కలిగే దురద మాయం..

అధిక వ్యాయామం లేదా వాతావరణంలో మార్పు వల్ల చెమట పట్టడం సాధారణం. అయితే, అధిక చెమట దద్దుర్లు, స్కిన్ ఎర్రగా మారడం, లేదా చికాకు కలిగిస్తుంది. ఇది అధిక దురదకు దారితీస్తుంది. సమ్మర్‌లో ఈ సమస్య మరింత ఎక్కువ అవుతుంది. అలాంటి వారు ఈ సులభమైన చిట్కాలతో దురదను దూరం చేసుకోవచ్చు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**ముల్తానీ మట్టిని పూయండి..**
ముల్తానీ మట్టి చర్మ రంధ్రాలను తెరుచుకోవడానికి , చర్మాన్ని మృదువుగా చేయడానికి ఒక అద్భుతమైన ఉత్పత్తి. ముల్తానీ మట్టిలో కొన్ని చుక్కల రోజ్ వాటర్ కలిపి ప్రభావిత ప్రాంతాలకు అప్లై చేయండి.

**బంగాళాదంపలను వాడండి..**
ఒక సాధారణ బంగాళాదుంప ముక్క చర్మానికి తక్షణ ఉపశమనం కలిగిస్తుంది. బంగాళాదుంప ముక్కను ఫ్రిజ్‌లో పెట్టి చల్లబరచండి. ప్రభావిత ప్రాంతంపై ఒక చల్లని ముక్కను ఉంచండి.

**గంధపు పొడిని వాడండి**
గంధపు పొడిని కొద్దిగా రోజ్ వాటర్‌తో కలపండి. దద్దుర్లు ఉన్న చోట అప్లై చేసి ఆరనివ్వండి. ఆరిన తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేయండి. గంధపు పొడి యాంటీ బాక్టీరియల్, అనాల్జేసిక్, యాంటీ ఇన్ఫ్లమేటరీ ప్రభావాన్ని కలిగి ఉంటుంది. చర్మం మంట పెట్టడాన్ని తగ్గిస్తుంది.



**ఓట్‌మీల్**
ఉపయోగించండి..కొంచెం మెత్తగా రుబ్బిన ఓట్ మీల్ వేసి మీ స్నానపు నీటిలో కలపండి. ప్రభావిత ప్రాంతాన్ని దాదాపు ముప్పై నిమిషాలు నానబెడితే దురద తగ్గుతుంది.

**వైద్యుడిని సంప్రదించండి**
ఏదైనా ఇంటి నివారణలను ఉపయోగించే ముందు, దద్దుర్లు వ్యాపించకుండా చూసుకోండి. ఇంటి నివారణలను ఉపయోగించే ముందు ప్యాచ్ టెస్ట్ కూడా చేయండి
వీలైనంత వరకు చల్లని వాతావరణంలో ఉండటానికి ప్రయత్నించండి. చల్లటి నీటితో స్నానం చేయండి. వదులుగా **ఉంటే కాటన్ దుస్తులను ధరించండి.**
నిర్జలీకరణాన్ని నివారించడానికి పుష్కలంగా ద్రవాలు తాగండి. శరీర సంరక్షణ ఉత్పత్తులు లేదా బలమైన సువాసనలు కలిగిన సబ్బులను నివారించండి.

## ఇంటి ముందుకే దర్జాగా..!

నచ్చినట్టు దుస్తులు కుట్టించుకోవాలంటే టైలర్, డిజైనర్, బొటిక్ ఒకే చోట అందుబాటులో ఉండాలి. అవసరమైతే వాళ్లు ఇంటికే వచ్చి సేవలు అందించగలగాలి. ఇలా దర్జీ రంగాన్ని వినియోగదారుల దగ్గరకు చేర్చడం కోసం 'రన్ టైలర్' అనే సంస్థను స్థాపించి, అందరికీ దర్జీ సేవలను అందిసున్నారు హైదరాబాద్‌కు చెందిన అనసూయారెడ్డి.
దర్జీ పరిశ్రమ వెనకపడిపోతూ, ఫ్యాషన్ పరిశ్రమ అభివృద్ధి చెందడానికి కారణం దర్జీలు సంఘటితంగా లేకపోవడమే! స్వతహాగా దుస్తుల డిజైనింగ్ పట్ల ఆసక్తి కలిగిన నేను, ఈ ?ధోరణిని లోతుగా అర్థం చేసుకుని 2017లో అను డిజైన్స్ అనే ఒక బ్రాండ్ మొదలుపెట్టాను. స్వయంగా వస్త్రాలు కొనుగోలు చేసి, టైలర్లు, మాస్టర్ల దగ్గర డిజైన్ చేయించి, కుట్టించి హైలైఫ్ ఎగ్జిబిషన్లో విక్రయించేదాన్ని. ఒక సందర్భంలో కుట్టడం కోసం దుస్తులు తీసుకున్న దర్జీ, సమయానికి నా ఫోన్‌కు స్పందించడం మానేశాడు. నాకేమో ఎగ్జిబిషన్‌లో స్టాల్ పెట్టుకునే సమయం దగ్గరపడిపోతోంది. దాంతో అడ్రస్ వెతికి, నేరుగా అతని ఇంటికి వెళ్లిపోయాను. అక్కడ అతని ఇరుగు పొరుగు మొత్తం నా మీదకు గొడవకు దిగారు. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోకుండా, వృత్తి ధర్మానికి కట్టుబడని వాళ్ల స్వభావం చూసి, అప్పటికి నా అభిరుచికి ఫుల్‌స్టాప్ పెట్టేశాను. ఆ అనుభవంతో టైలరింగ్ పరిశ్రమలో ఉన్న లోపాలు నాకు స్పష్టంగా అవగతమైపోయాయి. ఆ తర్వాత జరిగిన ఇంకొక సంఘటన నాలో కొత్త ఆలోచనకు బీజం పడేలా చేసింది.

**ఆలోచన అలా మొదలైంది**
మా ఇంట్లో పని చేసే అమ్మాయి, రోజూ రెండు, మూడు కవర్లు తీసుకొస్తూ ఉండేది. వాటిలో బ్లౌజ్‌లను గమనించి అవెక్కడివని అడిగినప్పుడు, ఆ కమ్యూనిటీలో ఉండే మహిళల దగ్గరి నుంచి మెటీరియల్ తీసుకుని, ఇంట్లోనే బ్లౌజులు కుట్టి తిరిగి అందిస్తూ ఉంటానని ఆ అమ్మాయి చెప్పింది. అలా నెలకు 50 నుంచి 60 వేలు సంపాదించుకుంటున్నట్టు విని, నేను విస్తుపోయాను. ఏమీ చదువుకోని ఒకమ్మాయి అంత ఆదాయం ఆర్జిస్తున్నప్పుడు, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులు చదివిన అమ్మాయిలు ఎందుకు విజయం సాధించలేకపోతున్నారు? అని ఆలోచించడం మొదలుపెట్టాను. ఫ్యాషన్ డిజైనర్ల వెనకబాటుతనానికి కారణాలను తెలుసుకోవడం కోసం వేర్వేరు నగరాలు తిరిగాను. పరిశ్రమలోని లోపాలను తెలుసుకున్నాను. వినియోగదారులకు దుస్తులను చేరువ చేయడం కోసం ఒక దర్జీ, ఒక డిజైనర్‌ను వెంట బెట్టుకుని కారవాన్‌లో వివిధ ప్రాంతాల్లోని కమ్యూనిటీలకు వెళ్లిపోయేదాన్ని. అలా ఏడాదిన్నర పాటు కష్టపడిన తర్వాత అంతిమంగా 2022లో 'రన్ టైలర్' స్థాపించాను.

**మూడు విభాగాల ద్వారా...**
వ్యాపారం, వినియోగదారులు, ఉద్యోగాలు... ఇలా రన్ టైలర్‌లో మూడు విభాగాలున్నాయి. చాలామంది బొటిక్స్, లేబుల్స్ పెట్టుకుంటూ ఉంటారు. వీళ్లు డాటా ట్రాక్ చేసుకోరు. బిల్లులన్నీ కాగితాల రూపంలోనే ఉంటాయి. వాళ్లను ప్రమోట్ చేసే కంపెనీలు ఉండవు. బ్రాండింగ్ లేదు. వీళ్లకు రన్ టైలర్, ఒక డిజిటల్ అగ్రిగేటర్‌గా ఉపయోగపడుతుంది. మాతో అనుసంధానమైన బొటిక్స్ అన్నిటికీ అవసరమైన సాఫ్ట్‌వేర్, మ్యాన్‌పవర్‌ను మేం సమకూరుస్తాం. ఇక వినియోగదారుల సేవల విషయానికొస్తే, టైలర్లు, డిజైనర్ల దగ్గరకు వెళ్లలేని వాళ్లుంటారు. అలాంటి వాళ్లకు ఇంటి దగ్గరే సేవలందిస్తాం. పోర్టబుల్ కుట్టుమిషన్‌తో సహా ఒక దర్జీని ఇంటికి పంపిస్తాం. వీలును బట్టి ఆన్‌లైన్‌లో కూడా సేవలందిస్తాం. ఇందుకోసం రన్ టైలర్ యాప్‌ను వాడుకోవచ్చు. దీని ద్వారా డిజైనర్, టైలర్ సేవలను అందుకోవడంతో పాటు కుట్టించుకునే దుస్తులను కూడా ట్రాక్ చేసుకోవచ్చు. ఈ యాప్‌లో ప్రముఖ బ్రాండ్ల దుస్తులు కూడా అందుబాటులో ఉంటాయి. ఇక జీవనభృతిలో భాగంగా, ఫ్రాంచైజీలను ప్రారంభించే అవకాశాలను మహిళలకు కల్పిస్తున్నాం. ఇప్పటివరకూ ఇలా రెండు తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 25 ఫ్రాంచేజీలు ఏర్పడ్డాయి. ఇమేజ్ కన్సల్టేషన్ కోర్సు అందిస్తూ, ప్రతిభ కనబరిచిన వారికి రన్ టైలర్‌లో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాం.




**ఇమేజ్ కన్సల్టేషన్...**
ప్రతి వ్యక్తికీ ఒక ఇమేజ్ ఉంటుంది. వాళ్ల వృత్తి, ప్రవృత్తి, ఆహార్యం. వీటికి తగ్గట్టు దుస్తులను డిజైన్ చేసినప్పుడే హుందాగా కనిపిస్తారు. ఇందుకోసం ఇమేజ్ కన్సల్టేషన్ ప్రోగ్రాం అనే కోర్సు నేర్చుకున్నాను. ప్రస్తుతం ఆసక్తి ఉన్న డిజైనర్లకు కూడా ఈ కోర్సు నేర్పిస్తున్నాను. ఎవరికి ఎలాంటి రంగులు, ఎలాంటి దుస్తులు నప్పుతాయన్నది అంచనా వేయడంతో పాటు ఏ రంగులను మ్యాచ్ చేయాలో, ఏ దుస్తులను ఎలా కుట్టించాలో వినియోగదారులకు అవగాహన కల్పించడమే ఈ కోర్సు లక్ష్యం. ఇలా మా దగ్గర ఈ కోర్సు పూర్తి చేసిన కన్సల్టెంట్స్, వినియోగదారులను సంప్రతించి, నెలలో నాలుగు వారాలకు సరిపడా దుస్తులను డిజైన్ చేసి, సమకూర్చి పెడతారు. ఈ సౌలభ్యం వల్ల ప్రతి రోజూ వేసుకోబోయే దుస్తుల గురించిన ఆందోళన తప్పుతుంది.
ఉదాహరణకు రియల్ ఎస్టేట్ రంగాన్ని తీసుకుంటే, దాన్లో పురుషులందరూ తెల్లని దుస్తులే వేసుకుంటూ ఉంటారు. అలాంటప్పుడు ఎవరికంటూ వారు ప్రత్యేక స్టైల్‌ను చాటుకోవాలంటే, తెల్ల దుస్తుల్లోనే భిన్నంగా కనిపించాలి. అందుకోసం మేం ఒక కస్టమర్‌కు బంగారు జరీ, బంగారం, వజ్రాల గుండీలు డిజైన్ చేశాం. కొద్దిగా డై చేసి తెలుపు రంగును లేత రంగులోకి మార్చగలిగాం. ఇలా వినియోగదారుల ఆహార్యాన్ని మెరుగు పరచగలుగుతున్నాం.

**రన్ టైలర్ పేరు వెనక...**
నేనెప్పుడూ పరిగెత్తే వ్యక్తిని. ఒకే చోట కుదురుగా ఉండడం నాకు అలవాటు లేదు. టైలర్ల జీవితాలను గమనించిన తర్వాత, పరుగులు పెట్టే నా స్వభావాన్నీ, టైలరింగ్ రంగాన్నీ కలుపుతూ, ఈ సంస్థకు 'రన్ టైలర్' అని పేరు పెట్టుకున్నాను.
మాది కడప. నాన్న కాంట్రాక్టర్ అవడం వల్ల వేర్వేరు ఊళ్లు తిరుగుతూ చివరకు హైదరాబాద్‌లో స్థిరపడ్డాను. మా వారు చంద్రహాస్ రెడ్డి కూడా కన్‌స్ట్రక్షన్ బిజినెస్‌లోనే ఉన్నారు. నాకొక బాబు. పేరు మౌనిష్ రెడ్డి. ఐదో తరగతి చదువుతున్నాడు.
త్వరలో హైదరాబాద్, దుబాయ్‌లో, రెండు పెద్ద బ్రాండ్లను లాంచ్ చేయబోతున్నాను. ఈ బ్రాండ్ల ద్వారా అందరూ సౌకర్యంగా ధరించగలిగే, రాజసం ఉట్టిపడే దుస్తులను అందరికీ అందుబాటులోకి తీసుకురాబోతున్నాను.
కొత్తదనం కోసం పరితపించే క్రమంలో తయారవుతున్న తాజా ఫ్యాషన్ల దుస్తులు ధరించడానికి వీల్లేకుండా ఉంటున్నాయి. నేను డిజైన్ చేయబోతున్న దుస్తులు ఇందుకు పూర్తి భిన్నం.

## గౌరవ మరణం కోసం...



పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కరిబసమ్మ వెన్నుపూస పట్టు తప్పడంతో గత 30 ఏళ్లుగా తీవ్ర వేదనను అనుభవిస్తున్నారు. ఆ తర్వాత ఆమెకు క్యాన్సర్ కూడా సోకింది. తీవ్ర అనారోగ్యాలతో బాధపడుతూ, చికిత్సకు స్పందించకుండా, వ్యాధులను నయం చేసుకునే వీల్లేని రోగులకు కారుణ్య మరణ హక్కును కల్పించాలని కోరుతూ ఆమె, గత 24 ఏళ్లుగా అలుపెరగని పోరాటం చేస్తూనే ఉన్నారు. అందుకోసం కర్ణాటక ముఖ్యమంత్రి, భారత ప్రధాని, రాష్ట్రపతి, సుప్రీం కోర్టులతో సహా రాజకీయ నాయకులకు లెక్కలేనన్ని పిటీషన్లు పెట్టుకున్నారు. ఈ క్రమంలో తన ఆస్తులన్నీ పోగొట్టుకున్నారు. ఆర్థికంగా చితికిపోయారు. ఆత్మీయులు, బంధువులను దూరం చేసుకున్నారు. గత 20 ఏళ్లుగా వృద్ధాశ్రమాల్లోనే నివసిస్తున్నారు. ప్రస్తుతం దావణగెరెలోని ఒక వృద్ధాశ్రమంలో, భర్తతో కలిసి నివసిస్తున్న కరిబసమ్మ తన దగ్గర మిగిలిని ఆరు లక్షల రూపాయల సొమ్మును కూడా బిఎస్ఎఫ్ (బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్) సంక్షేమానికి దానం చేశారు. సంతానం లేని కరిబసమ్మ తన పోరాటం, వ్యాధులతో పోరాడుతున్న ఎంతోమందికి ద్వారాలు తెరుస్తుందని ఇంతకాలంగా ఎదురుచూశారు. తాజాగా కర్ణాటక ప్రభుత్వం కారుణ్య మరణాన్ని చట్టబద్ధం చేయడంతో... 'ఆ హక్కును వినియోగించుకునే వీలున్న రోగులందరూ తమ వంతు కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. ఆ జాబితాలో ఎంతమంది ఉన్నా, అందరి కంటే ముందు ఆ అవకాశం నాకే దక్కాలని కోరుకుంటున్నా' అంటూ కరిబసమ్మ మీడియాతో అనడం విశేషం.

**అలుపెరగని పోరాటం**
'గౌరవంగా మరణించే హక్కును పొందడం', 'భారత దేశమంతటా నిష్క్రియాశీల కారుణ్య మరణం (ప్యాసివ్ యుథనేషియా)పై ఏకరీతి చట్టం తీసుకురావడం', దీర్ఘకాలికంగా బాధపడే వ్యక్తుల అవసరతలు' గురించి కరిబసమ్మ ఏళ్ల తరబడి ప్రభుత్వంతో పోరాడుతున్నారు. చికిత్సకు లొంగని వ్యాధుల ఖర్చులు కుటుంబ సభ్యులకు భారం కాకూడదనీ, పేదరికానికి కారణం కాకూడదనీ, చికిత్సతో నయం కాని వ్యాధుల కోసం ఇల్లూ వాకిళ్లను అమ్ముకోవడం వల్ల ఉపయోగం లేదనీ ఆమె వాదించారు. నిజానికి భారత దేశం 2018లో ప్యాసివ్ కారుణ్య మరణాన్ని చట్టబద్ధం చేసింది. అయితే తాజాగా కర్నాటక ప్రభుత్వం గౌరవంగా మరణించే హక్కును అధికారికంగా ఆమోదించింది. రాష్ట్ర ప్రభుత్వ కొత్త విధానం ప్రకారం, చికిత్సకు స్పందించకుండా, తీవ్రమైన వ్యాధులతో బాధపడుతూ లైఫ్ సపోర్ట్ మీద ఉన్న వాళ్లు మాత్రమే ఈ గౌరవప్రదమైన మరణాన్ని ఆశ్రయించే వీలుంది. కారుణ్య మరణానికి భిన్నమైన ఈ నిబంధన, శాశ్వతంగా కదల్లేని స్థితిలో ఉన్న రోగులకు మాత్రమే వర్తిస్తుంది.

**నిష్క్రియాశీల కారుణ్య మరణం అంటే?**
ప్రాణాలను నిలిపి ఉంచడానికి తోడ్పడే వైద్య చికిత్సలను ఉపసంహరించుకుని, సదరు వ్యక్తిని మరణానికి చేరువ చేయడమే నిష్క్రియాశీల కారుణ్య మరణం. ఇది యాక్టివ్ యుథనేషియా (క్రియాశీల కారుణ్య మరణం)కు పూర్తి భిన్నం. క్రియాశీల కారుణ్య మరణంలో ఉద్దేశపూర్వకంగా ఒక వ్యక్తి జీవితాన్ని అంతం చేయడం జరుగుతుంది. నిష్క్రియాశీల కారుణ్య మరణంలో, లైఫ్ సపోర్ట్ యంత్రాలను ఉపసంహరించడం, ఆహారాన్ని అందించే ఫీడింగ్ ట్యూబ్‌ను ఉపసంహరించడం లాంటివి ఉంటాయి.

## ఈ కథ ఇలా మొదలైంది!

ప్రేమికుల రోజుకి వారం ముందు అంటే ఫిబ్రవరి ఏడు నుంచే వాలెంటైన్స్ వీక్‌ను జరుపుకుంటారు. ఒక్కో రోజును ఒక్కో పేరుతో సెలబ్రేట్ చేసుకుంటారు. ఫిబ్రవరి 7న రోజ్ డే, 8న ప్రపోజ్ డే, 9న చాకొలేట్ డే, 10న టెడ్డీ డే, 11న ప్రామిస్ డే, 12న హగ్ డే, 13న కిస్ డే, 14న వాలెంటైన్స్ డే జరుపుకుంటారు. ప్రేమికులు ఒకరికొకరు బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపేస్తారు.

**ఎలా మొదలైంది?**
రోమ్‌లో వాలెంటైన్ అనే క్రైస్తవ ప్రవక్త... ప్రేమతో జీవించడాన్ని ఇష్టపడేవాడు. ఆ దిశలోనే యువతీ యువకులను ప్రోత్సహించేవాడు. సమాజంలో పెరుగుతున్న హింస, స్వార్థం, ద్వేషం లాంటి చెడు గుణాలపై పోరాడేందుకు ప్రేమను మించిన ఆయుధం లేదని చెప్పేవాడు. రోమ్ చక్రవర్తి కూతురు ఇతని పట్ల ఆకర్షితురాలవుతుంది. యువతను తప్పుదోవ పట్టిస్తున్నాడంటూ వాలెంటైన్‌కు రోమ్ చక్రవర్తి మరణశిక్ష విధిస్తాడు. ఈ సంఘటన జరిగిన రెండు దశాబ్దాల తరవాత అప్పటి పోప్ ఫిబ్రవరి 14ని ప్రేమికుల రోజుగా ప్రకటించాడు. అప్పటి నుంచి వాలెంటైన్ పేరు మీద ప్రేమికుల రోజు (వాలెంటైన్స్‌డే)ను జరుపుకుంటున్నారు.
ప్రపంచంలోని చాలా దేశాల్లో ఈ ప్రేమికుల రోజు ఉత్సవాన్ని జరుపుకుంటారు. రకరకాల బహుమతులు, పువ్వులు, గ్రీటింగ్ కార్డులు, విందులు, వినోదాలతో తమ ప్రేమను తెలియజేస్తుంటారు.
ఫిన్లాండ్‌లో ఈ రోజుని స్నేహితుల దినోత్సవంలా జరుపుకుంటారు. స్నేహితులను ప్రత్యేకంగా అభినందిస్తూ వారంటే తమకు ఎంత ఇష్టమో తెలియజేస్తూ రకరకాల బహుమతులు, బొకేలు ఇచ్చుకుంటారు.జపాన్‌లో మహిళలు తమ భాగస్వాములకు చాక్లెట్లు, ఆభరణాలు బహుమతిగా ఇస్తారు. జంటగా తమకు ఇష్టమైన ప్రదేశాలకు వెళతారు. ఒక నెల తరవాత అంటే మార్చి 14న బహుమతి పొందిన పురుషులంతా వైట్ డే ఉత్సవాన్ని జరుపుకుంటారు. ఈ రోజున వీరు తమ భార్యలకు బహుమతులు, నగలు ఇస్తారు.
డెన్మార్క్, నార్వే దేశాల్లో ప్రేమికులు మాత్రమే కాదు...... స్నేహితులు, కుటుంబ సభ్యులు అందరూ బహుమతులు ఇచ్చి పుచ్చుకుంటారు. అందరూ కలిసి రకరకాల ఆటలు ఆడుకుంటారు. పేరు తెలియకుండా తమకు ఇష్టమైనవారికి బహుమతి పంపుతారు. ఇది అందుకున్నవారు ఎవరు పంపారో చెప్పాలి. లేదంటే వచ్చే ఏడాదికి ఒక బహుమతి బాకీ ఉన్నట్లు భావిస్తారు.
ఇంగ్లాండ్‌లో పిల్లలంతా కలిసి స్వీట్స్, పండ్లు, వాలెంటైన్ బన్స్ పంచుకుంటారు.
జర్మనీలో ప్రేమ, శృంగారం రెంటిని సూచించేలా పంది బొమ్మలతో కూడిన బహుమతులు ఇచ్చుకుంటారు.
ఫిలిప్పీన్స్‌లో సామూహిక వివాహాలు జరుపుతారు. వందలాది జంటలను కలుపుతూ ప్రభుత్వం పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహిస్తుంది
దక్షిణాఫ్రికాలో ఫిబ్రవరి 15న వాలెంటైన్స్ డేను జరుపుకుంటారు. ఇక్కడి మహిళలు తమ ప్రేమికుని పేరుని ధైర్యంగా దుస్తులకు పిన్ చేసుకుంటారు.
తైవాన్‌లో ప్రేమికులు పువ్వులను ఇచ్చుకుంటారు. ఇక్కడి పురుషులు 108 ఎర్ర గులాబీలతో కూడిన పెద్ద గుత్తిని తమ ప్రేమికురాలికి పంపుతారు.
దక్షిణ కొరియాలో జంటలు చాక్లెట్లు, బహుమతులు ఇచ్చుకుంటారు. జపాన్‌లోలాగే మార్చి 14న వైట్ డే జరుపుకుంటారు. ఏప్రిల్ 14న తాము సింగిల్‌గా ఉన్నామని సూచిస్తూ బ్లాక్ డే వేడుకలు చేసుకుంటారు. ఈ రోజున నల్ల బీన్ సాస్‌తో ఉన్న నూడుల్స్ తింటారు.



# బిజినెస్




## 17 ఏళ్ల తర్వాత లాభాల్లోకి బీఎస్ఎన్ఎల్

**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికంలో ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బీఎసఎన్ఎల్ రూ.262 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. బీఎసఎన్ఎల్ లాభాల్లోకి మళ్లడం దాదాపు 17 ఏళ్లలో ఇదే తొలిసారని, కంపెనీకిది కీలక మలుపు అని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అన్నారు. బీఎసఎన్ఎల్ పలు అంశాల్లో తన పనితీరును మెరుగుపరుచుకుందన్నారు. మొబిలిటీ, ఎఫ్‌టీటీహెచ్, లీజ్డ్ లైన్ సేవల్లో 14-18 శాతం వృద్ధి కనబరిచిందని, జూన్ నాటికి 8.4 కోట్లుగా ఉన్న కస్టమర్లను సైతం డిసెంబరు చివరినాటికి 9 కోట్లకు పెంచుకోగలిగిందన్నారు. చివరిసారిగా 2007లో లాభాలను నమోదు చేసుకున్న కంపెనీ.. ఆ తర్వాత వరుస నష్టాలు, ఆర్థిక కష్టాలతో సతమతమవుతూ వచ్చింది.

## గూగీ గ్రూప్ ప్రెజెంట్స్



**హైదరాబాద్-నవభూమి:** గూగీ గ్రూప్ ప్రెజెంట్స్ ఆధ్వర్యంలో బాడీబిల్డింగ్ విజేతలకు సన్మానం చేశారు. తెలంగాణా స్పోర్ట్స్ ఛైర్మన్ శివసేనారెడ్డి సహకారంతో షఫీ సామి క్లాసిక్ ద్వారా తెలంగాణ ఫిట్నెస్ ఫెస్టివల్, యువతను ప్రోత్సహించడానికి, ఆరోగ్య విద్యను ప్రోత్సహించడానికి షోలో ఉన్నారు. తెలంగాణ నుండి తమటాప్ త్రీ ఫైనలిస్ట్ ఓం సింగ్ బాడీబిల్డింగ్ విజేత. ఢిల్లీకి చెందిన క్లాసిక్ ఫిజిక్ హైదర్ మాలిక్. తెలంగాణ నుండి పురుషుల ఫిజిక్ షోహైబ్, మిట్టు సాయి ఫిషర్ కమిటీ చైర్మన్ సమక్షంలో కార్వాన్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇన్ ఛార్జి ఉస్మా న్ అల్ హజ్ర, మలక్పేటకంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇన్ ఛార్జి షేక్ అక్బర్, ఇతరులు కార్యక్ర మంలో పాల్గొన్నారు.ముచ్చెర్ల సమీపంలో తెలంగాణ ప్రతిపాదిత హైదరాబాద్ గ్రీన్ ఫార్మా 'ఫ్యూచర్ సిటీ' ఐజిబిసి గ్రీన్ అండ్ సస్టైనబుల్ చర్యలను చేపట్టింది.

## సిఐఐ ఐజిబిసి, హైదరాబాద్ గ్రీన్ తెలంగాణ సమ్మిట్ 2025 యొక్క మొదటి ఎడిషన్‌కు ఆతిథ్యం



**హైదరాబాద్ - నవభూమి:**ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టిజిఐఐసి), తెలంగాణ ప్రభుత్వం మరియు ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజిబిసి) మధ్య ఎంఓయూ సంతకం చేసింది. తెలంగాణాలో 1,000 ఐజిబిసి రిజిస్టర్డ్ గ్రీన్ మరియు నెట్ జీరో ప్రాజెక్టుల మైలురాయిని కూడా సమ్మిట్ జరుపుకుంది. ఈ మైలురాయి ప్రాజెక్టులలో రైల్ నిలయం, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, క్యాప్‌జెమినీ హైదరాబాద్, జెన్‌పాక్ట్ ఉప్పల్, అపర్ణ వన్ మరియు రెయిన్‌బో విస్టాస్ రాక్ గార్డెన్ మరియు మరిన్ని ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు సుస్థిర అభివృద్ధి మరియు పర్యావరణ సారథ్యం పట్ల రాష్ట్రం యొక్క తిరుగులేని నిబద్ధతకు ఉదాహరణ. %×+దీజ% గ్రీన్ క్రూసేడర్స్ 2025 ఈవెంట్ సుస్థిరత వైపు తెలంగాణ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని గుర్తించింది. ఈ ప్రాజెక్ట్ రిజిస్ట్రేషన్ డ్రైవ్ గ్రీన్ మరియు నెట్ జీరో రేటింగ్‌ల కోసం తమ ప్రాజెక్టులను నమోదు చేసుకోవడానికి వివిధ వాటాదారులను ఒకచోట చేర్చింది. గ్రీన్ తెలంగాణ సమ్మిట్ 2025 సందర్భంగా, మొత్తం 163 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆకట్టుకునే 52 ప్రాజెక్టులు గ్రీన్ క్రూసేడర్ ప్రోగ్రామ్ కింద నమోదు చేయబడ్డాయి. ఈ ప్రాజెక్టులు కార్యాలయ భవనాలు, పాఠశాలలు, నివాస సముదాయాలు మరియు పారిశ్రామిక సౌకర్యాలతో సహా అనేక రకాల టైపోలాజీలను విస్తరించాయి. హైదరాబాద్, 15 ఫిబ్రవరి 2025 - కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజిబిసి) గ్రీన్ తెలంగాణ సమ్మిట్ 2025 యొక్క మొదటి ఎడిషన్‌ను హెచ్ఐసిసి, నోవాటెల్, హైదరాబాద్‌లో విజయవంతంగా నిర్వహించింది. రాష్ట్రవ్యాప్తంగా స్థిరమైన భవన నిర్మాణ పద్ధతులను చర్చించి ప్రోత్సహించేందుకు బిల్డర్లు, డెవలపర్లు, ఆర్కిటెక్ట్‌లు మరియు కన్సల్టెంట్‌లతో పాటు ప్రభుత్వం నుండి కీలకమైన వాటాదారులను "కలిసి సుస్థిర భవిష్యత్తును నిర్మించడం - పీపుల్ సెంట్రిక్ అప్రోచ్" అనే సమ్మిట్‌లో సమావేశం జరిగింది.భారతదేశంలో గ్రీన్ బిల్డింగ్ పద్ధతులను అవలంబించడంలో తెలంగాణ కీలకమైన ఆటగాడిగా ఎదుగుతోంది, స్థిరమైన పట్టణాభివృద్ధికి ప్రముఖ కేంద్రంగా నిలుస్తోంది. ప్రారంభోత్సవంలో గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి, తెలంగాణ ప్రభుత్వం శ్రీ మల్లు భట్టి విక్రమార్కబీ డాక్టర్ ఇ విష్ణు వర్ధన్ రెడ్డి, (ఐఎఫ్ఎస్) ప్రత్యేక కార్యదర్శి, పరిశ్రమలు మరియు వాణిజ్యం, ప్రభుత్వం తెలంగాణ మరియు తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టిజిఐఐసి) వైస్ చైర్మన్ - మేనేజింగ్ డైరెక్టర్‌బీ - రాజశేఖర్ రెడ్డి, ప్రెసిడెంట్, క్రెడాయ్, హైదరాబాద్‌బీ అనిల్ కుమార్ ఎపూర్, సీఐఐ సదరన్ రీజియన్ గత ఛైర్మన్‌బీ శేఖర్ రెడ్డి, నేషనల్ వైస్ చైర్మన్, ఐజి బి సిబీ ఆర్ శ్రీనివాస్ మూర్తి, చైర్మన్, ఐజీబీసీ హైదరాబాద్ చాప్టర్‌బీ మరియు౯ంకటగిరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఐఐ గ్రీన్ బిజినెస్ సెంటర్.సమ్మిట్‌లో ముఖ్య అతిథిగా, గౌరవనీయులైన తెలంగాణ ప్రభుత్వ ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం తన సుస్థిరత లక్ష్యాలను సాధించడంలో మొత్తం రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో లోతైన నిబద్ధతను ఎత్తిచూపారు. ఆయన మాట్లాడుతూ "తెలంగాణలో పరివర్తనాత్మక అభివృద్ధిని మనం చూస్తున్నాం.హరిత మరియు స్వచ్ఛమైన తెలంగాణను నిర్మించడంలో మా ప్రభుత్వం లోతుగా పెట్టుబడి పెట్టింది మరియు ఇది చాలా వేగంగా అభివృద్ధి చెందుతుందని మేము ఖచ్చితంగా అనుకుంటున్నాము. మరింత సన్నిహితంగా పని చేయడం ద్వారా ప్రతి రంగం అంతటా పచ్చదనాన్ని పెంపొందించడం, ప్రతి పౌరుడిని చేరుకోవడం మొత్తం జీవన నాణ్యతను మెరుగుపరచడం ద్వారా సమగ్ర అభివృద్ధిని పెంపొందించడం మా ప్రధాన ప్రాధాన్యత.ఐజీబీసీ జాతీయ వైస్ చైర్మన్ సి.శేఖర్‌రెడ్డి ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడుతూ.. పచ్చని తెలంగాణకు రోడ్ మ్యాప్‌ను నిర్దేశించే కీలక ప్రభుత్వ నిర్ణయాధికారుల మాటలను వినే ఘనత మాకు దక్కిన అపూర్వమైన కార్యక్రమం హరిత తెలంగాణ సదస్సు. భారతదేశం ప్రస్తుతం అతిపెద్ద పట్టణీకరణ తరంగాలలో ఒకటిగా ఉంది. ఉద్గారాలు వనరుల వినియోగం గణనీయంగా పెరుగుతుంది, ఇది భారతదేశంలో మాత్రమే మొత్తం శక్తిలో 35% వినియోగిస్తుంది, 15,040 గ్రీన్ బిల్డింగ్ ప్రాజెక్టులను కలిగి ఉన్నందుకు మేము గర్విస్తున్నాము 13.04 బిలియన్ చ.అడుగుల హరిత పాదముద్ర, గ్రీన్ బిల్డింగ్ ఉద్యమంలో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా మొదటి మూడు దేశాలలో ఒకటిగా నిలిచింది." "తెలంగాణ, దాని అనుకూల ప్రభుత్వం మరియు ముందుకు ఆలోచించే విధానాలతో, సుస్థిరతకు ఒక నమూనా రాష్ట్రంగా మారే అవకాశం ఉంది. గ్రీన్ బిల్డింగ్‌లు ఎంత స్మార్ట్‌గా ఉన్నాయో చూపించేందుకు తెలంగాణ రాష్ట్రం దేశంలోని మిగతా ప్రాంతాలకు కేస్ స్టడీగా మారే అవకాశం ఉంది.

## మరింత పెరిగిన బంగారం..



**హైదరాబాద్ - నవభూమి:** బంగారం వెండి కొనాలనుకుంటున్నారా? బంగారం ధరలు రోజు రోజుకు పెరుగుతూ ఆల్‌టైమ్ గరిష్టానికి చేరుకుంటున్నాయి. ఇటీవల 87 వేల పైకి చేరిన బంగారం ధర అక్కడ కూడా ఆగకుండా ఇంకా పెరుగుతోంది. శుక్రవారం ఏకంగా 88 వేలను కూడా దాటేసింది. ఈ నేపథ్యంలో ఉదయం 6.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 87, 170కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 79, 910కి చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 87, 320కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 80, 060కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 87, 170కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 79, 910కి చేరింది. వెండి ధరలు కిలోకి వంద రూపాయల మేర పెరిగాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)

హైదరాబాద్‌లో రూ. 87, 170, రూ. 79, 910
విజయవాడలో రూ. 87, 170, రూ. 79, 910
ఢిల్లీలో రూ. 87, 320, రూ. 80, 060
ముంబైలో రూ. 87, 170, రూ. 79, 910
వడోదరలో రూ. 87, 220, రూ. 79, 960
కోల్‌కతాలో రూ. 87, 170, రూ. 79, 910
చెన్నైలో రూ. 87, 170, రూ. 79, 910
బెంగళూరులో రూ. 87, 170, రూ. 79, 910
కేరళలో రూ. 87, 170, రూ. 79, 910
పుణెలో రూ. 87, 170, రూ. 79, 910

ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)

హైదరాబాద్‌లో రూ. 108, 100
విజయవాడలో రూ. 108, 100
ఢిల్లీలో రూ. 1,00, 600
చెన్నైలో రూ. 108, 100
కోల్‌కతాలో రూ. 1,00, 600
కేరళలో రూ. 108, 100
ముంబైలో రూ. 1,00, 600
బెంగళూరులో రూ. 1,00, 600
వడోదరలో రూ. 1,00, 600
అహ్మదాబాద్‌లో రూ. 1,00, 600

## నిధుల ఉపసంహరణపై ఆర్‌బీఐ ఆంక్షలు.. ఇబ్బంది పడుతున్న కస్టమర్లు

**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలోని బ్యాంకింగ్ రంగంలో కొన్ని సందర్భాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటాయి. ఇవి సాధారణ ప్రజలకు ఆందోళన కలిగిస్తాయి. ఇప్పుడు కూడా అలాంటిదే జరిగింది. ఎందుకంటే ముంబైకి చెందిన న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ కస్టమర్లు కూడా ఇలాంటి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్‌ఈ బ్యాంకుపై అనేక కఠినమైన ఆంక్షలు విధించింది. దీంతో కస్టమర్లు తమ సొంత డబ్బును ఉపసంహరించుకోవడానికి అనుమతి లేదని ప్రకటించారు. అయితే ఈ ఆంక్షలు ఎందుకు విధించారు, ఎంటనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

డిపాజిట్ ఇన్సూరెన్స్ పథకం..రూల్స్ ప్రకారం న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ ఇకపై కొత్త రుణాలు ఇవ్వడం, పాత రుణాలను పునరుద్ధరించడం, కొత్త డిపాజిట్లను అంగీకరించడం వంటి కార్యకలాపాలను కొనసాగించలేరు. బ్యాంకు ఆర్థిక స్థితి, పర్యవేక్షణ సమస్యలను పరిగణనలోకి తీసుకుని ఈ చర్యలు తీసుకున్నారు. బ్యాంకు ద్రవ్యత పరిస్థితి సంతృప్తికరంగా లేకపోవడం వల్ల డిపాజిటర్ల డబ్బు ప్రమాదంలో పడినట్లు తెలిపింది. ఈ బ్యాంకులో డబ్బు డిపాజిట్ చేసిన కస్టమర్లు, డిపాజిట్ ఇన్సూరెన్స్ పథకం కింద గరిష్టంగా రూ. 5 లక్షల వరకు మాత్రమే క్లెయిమ్ చేసుకోవచ్చు.

అయితే ఈ క్లెయిమ్‌లను బ్యాంకుకు సమర్పించాల్సి ఉంటుంది. మార్చి 2024 చివరి నాటికి బ్యాంకులో మొత్తం డిపాజిట్లు రూ. 2,436 కోట్లుగా ఉన్నాయని వెల్లడించింది.

## జియో గుడ్‌న్యూస్.. ఆ పాపులర్ ప్లాన్ మళ్లీ తెచ్చింది..




**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలోని దిగ్గజ టెలికాం సంస్థ రిలయన్స్ జియో గుడ్‌న్యూస్ చెప్పింది. ఇప్పుడు తమ మొబైల్ టారిఫ్స్‌కు సంబంధించి 4 కీలక సవరణలు చేసింది. ముందుగా గతంలో చవక రీఛార్జ్ ప్లాన్స్ తీసుకొచ్చిన తర్వాత.. అన్‌లిమిటెడ్ కాల్స్, ఎస్ఎంఎస్ అందిస్తూ లిమిటెడ్ డేటాతో చౌక ధరలకు అందించే ప్లాన్స్ ఎత్తేసింది. ఇందులో రూ. 189, రూ. 479 ప్లాన్స్ మంచి ఆదరణ పొందాయి. ఇక్కడ అపరిమిత కాల్స్, ఎస్ఎంఎస్ సహా.. పరిమిత డేటా కూడా వచ్చేది. రూ. 189 ప్లాన్ 28 రోజుల వ్యాలిడిటీతో అన్‌లిమిటెడ్ కాల్స్ రోజుకు 100 %ూమీ% లతో పాటు మొత్తంగా 2%+దీ% డేటా వచ్చేది. ఇంకా రూ. 479 ప్లాన్‌లో పైఫీచర్లతో పాటు 6%+దీ% డేటా వచ్చేది. తక్కువ డేటా కావాలనుకునే వారికి.. పెద్దగా డేటా వద్దనుకునే వారికి ఇవి ఉపయోగకరంగా నిలిచాయి.అయితే ఆ తర్వాత.. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (%=ూ×%) డేటా లేకుండా ఫీచర్ ఫోన్స్ కోసం, డేటా అవసరం లేని వారి కోసం అసలు డేటా లేకుండా వాయిస్ ఓన్లీ ప్లాన్స్ తీసుకురావాలని ఆదేశించగా.. జియో, ఎయిర్‌టెల్ సహా పలు టెలికాం కంపెనీలు మళ్లీ ప్లాన్స్ మార్చేశాయి. అప్పుడు కేవలం వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్ సర్వీసులతోనే ప్రత్యేకంగా ప్లాన్స్ తెచ్చింది. ఇక్కడ డేటా ఏం లేదు. ఈ క్రమంలోనే రూ. 189, రూ. 479 ప్లాన్స్ తొలగించింది.ఇక్కడే పలువురు కస్టమర్లు తీవ్ర నిరాశకు లోనయ్యారు. అసలు లేకుండా ఉండటం కంటే కొంత డేటా ఉంటే.. చిన్న చిన్న అవసరాలకు వినియోగించుకో వచ్చును కున్న వారికి కష్టమైంది. అయితే.. కస్టమర్ల డిమాండ్ దృష్ట్యా మళ్లీ రూ. 189 రీఛార్జ్ ప్లాన్ తీసుకొచ్చింది. ఇక్కడ అదే 28 రోజుల వ్యాలిడిటీతో, 300 %ూమీ% లు తెచ్చి.. మొత్తంగా 2%+దీ% డేటా అందిస్తోంది. ఇంకా జియో టీవీ, జియో సినిమా, జియో క్లౌడ్ సబ్‌స్క్రిప్షన్స్ కూడా అందిస్తోంది. ఇక రూ. 189 ప్లాన్ తెచ్చినప్పటికీ.. రూ. 479 ప్లాన్ తీసుకురాలేదు.⌐⌐ ఇతర మార్పుల విషయానికి వస్తే రూ. 69, రూ. 139 డేటా ప్యాక్స్ వ్యాలిడిటీల్ని సవరించింది. ఈ యాడ్ ఆన్ ప్యాక్స్‌కు ప్రత్యేక వ్యాలిడిటీ ఉండేది కాదు. ఇక్కడ యూజర్ బేస్ ప్లాన్ వ్యాలిడిటీనే ఉండేది. యాక్టివ్ రీఛార్జ్ ఉన్నంత కాలం ఇవి అమల్లో ఉండేవి. ఇప్పుడు వీటి వ్యవధిని కేవలం వారం రోజులకు తగ్గించేశాయి. రూ. 69 అనేది 6%GB% డేటా, రూ. 139 తో 12 %+దీ% డేటా వచ్చేది. ఇదే సమయంలో రూ. 448 ప్రీపెయిడ్ ప్లాన్‌ను రూ. 445కు తగ్గించింది. ఇక్కడ 28 రోజుల వ్యవధికి రోజుకు 2%+దీ% డేటా వస్తుంది. వీటికి అదనంగా ఇక్కడ జీ5, జియో సినిమా ప్రీమియం, సోనీ లివ్ వంటి ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ సబ్‌స్క్రిప్షన్ కూడా వస్తుంది.

## రూ. 3 నుంచి 525 కు పెరిగిన షేర్ ధర.. హైదరాబాద్ కంపెనీ స్టాక్ అద్భుతం.. లక్షకు రూ. 1.34 కోట్లు!



**న్యూఢిల్లీ-నవభూమి:**అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న కఠిన నిర్ణయాల కారణంగా.. గత కొంత కాలంగా దేశీయ స్టాక్ మార్కెట్లు కుదేలవుతున్న సంగతి తెలిసిందే. వరుసగా 8 సెషన్లు సూచీలు పడిపోయాయి. కిందటి సెషన్లో కూడా (ఫిబ్రవరి 14న) సూచీలు నేలచూపులు చూశాయి. ఈ క్రమంలో బొంబాయి స్టాక్ ఎక్స్చేంజి సూచీ సెన్సెక్స్ 200 పాయింట్ల పతనంతో 75,939 వద్ద ఉంది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్చేంజి సూచీ నిఫ్టీ మరోవైపు 102 పాయింట్లు తగ్గి 22,929 కి పడిపోయింది. ఇదే సమయంలో వరుస సెషన్లలో స్టాక్ మార్కెట్లు కుదేలవడంతో.. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ లక్షల కోట్లు తగ్గింది. ఇన్వెస్టర్లు భారీగా నష్టపోయారన్న మాట.అయితే మార్కెట్లు పతనం అయినప్పటికీ.. కొన్నేళ్లుగా ఇన్వెస్టర్లకు ఊహించని రీతిలో అద్భుత స్థాయిలో రిటర్న్స్ ఇచ్చిన స్టాక్స్ దలాల్ స్ట్రీట్‌లో చాలానే ఉన్నాయి. ఇలాంటి ఒక మల్టీబ్యాగర్ స్టాక్ గురించే మనం ఇప్పుడు మాట్లాడుకుందాం. ఇదే తాన్లా ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్. ఇది హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తుంది. క్లౌడ్ కమ్యూనికేషన్స్ స్పేస్‌లో వాల్యూ యాడెడ్ సర్వీసుల్ని అందిస్తుంది.ప్రస్తుతం ఈ షేర్ ధర రూ. 525 లెవెల్స్‌లో ఉంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 7.07 వేల కోట్లుగా ఉంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 1086.45 కాగా.. కనిష్ట ధర రూ. 515.25 గా ఉంది. ఇది గత కొన్నేళ్లుగా మల్టీబ్యాగర్ రాబడుల్ని అందించింది. దీర్ఘకాలంలో ఓపికతో చూసిన వారికి కళ్లుచెదిరేలా రిటర్న్స్ అందాయని చెప్పొచ్చు.గత 11 ఏళ్ల వ్యవధిలో ఊహించని విధంగా ఏకంగా 13,340 శాతం రిటర్న్స్ అందాయి. ఈ సమయంలో స్టాక్ ధర రూ. 3.90 నుంచి రూ. 525 కు పెరిగింది. గత ఐదేళ్లలో చూస్తే 550 శాతం పెరిగిందీ స్టాక్. ఇలా లాంగ్ రన్‌లో అంటే 11 ఏళ్లలో లక్ష పెట్టుబడిని రూ. 1.34 కోట్లు చేసింది. ఐదేళ్లలో లక్ష పెట్టుబడిపై రూ. 6.50 లక్షలు చేసింది. దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ అందించినప్పటికీ.. షార్ట్ టర్మ్‌లో మాత్రం నష్టాలు ఇస్తూ వచ్చింది. గత మూడేళ్లలో ఈ స్మాల్ క్యాప్ స్టాక్ 64 శాతం తగ్గింది. ఏడాదిలో కూడా 46 శాతం పతనమైంది. అయితే.. స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు రిస్క్‌తో కూడుకొని ఉంటాయి. అందుకే.. వీటిల్లో ఇన్వెస్ట్ చేసేముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం మంచి లాభాలు అందుకునే అవకాశం ఉంటుంది.

## ఫిబ్రవరి 17 నుంచి కొత్త ఫాస్ట్ ట్యాగ్ రూల్స్.. ఇవి పాటించకుంటే ఫైన్

**న్యూఢిల్లీ-నవభూమి:**దేశంలో ఇప్పటికే అనేక మంది వారి వాహనాలపై ఫాస్ట్ ట్యాగ్‌లను ఏర్పాటు చేసుకున్నారు. ఈ క్రమంలో మీరు కూడా ఫాస్ట్ ట్యాగ్‌ను ఇన్‌స్టాల్ చేసుకుంటే, ఈ తాజా మార్పులను మాత్రం తప్పక తెలుసుకోవాలి. ఎందుకంటే ఫిబ్రవరి 17, 2025 నుంచి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్త ఫాస్ట్ ట్యాగ్ రూల్స్ అమలు చేయనుంది. ఈ నియమాల ప్రకారం మీరు కొత్త చెల్లింపు విధా నాలను పాటించకపోతే, అదనంగా మీరు ఫైన్ చెల్లించాల్సి రావచ్చు. అయితే కొత్తగా అమలు చేయనున్న రూల్స్ ఏంటనేది ఇక్కడ చూద్దాం.ఫాస్ట్ ట్యాగ్ ప్రాసెస్..మీరు హైవేపై ప్రయాణిస్తూ ఒక జిల్లా నుంచి మరొక జిల్లా లేదా రాష్ట్రం నుంచి మరో రాష్ట్రం మారేటప్పుడు టోల్ ప్లాజా వద్ద రోడ్డు పన్ను చెల్లించడం తప్పనిసరి. కానీ ఫిబ్రవరి 17 నుంచి కొత్త ఫాస్ట్ ట్యాగ్ బ్యాలెన్స్ ధ్రువీకరణ విధానం అమల్లోకి రానుంది. ఈ కొత్త నియమాలు మీ జేబులపై ప్రభావం చూపిస్తాయి.

**కొత్త ఫాస్ట్ ట్యాగ్ నియమాలు..**

నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 2025 జనవరి 28న కొత్త నియమాలను జారీ చేసింది. ఈ నిబంధనల ప్రకారం ఫిబ్రవరి 17, 2025 నుంచి మీరు టోల్ ప్లాజాకు చేరుకున్న తర్వాత 60 నిమిషాల కంటే ఎక్కువ సమయం తీసుకుంటే, ఫాస్ట్ ట్యాగ్ బ్లాక్ అవుతుంది. ఆ సమయంలో చెల్లింపులు జరగవు. అదేవిధంగా ట్యాగ్‌ను టోల్ ప్లాజా వద్ద చూపించిన తర్వాత కనీసం 10 నిమిషాలకు బ్లాక్‌లిస్ట్ చేయబడితే కూడా చెల్లింపులు జరగవు. ఈ కొత్త నియమాల ప్రకారం వినియోగదారులకు 70 నిమిషాల సమయం లభిస్తుంది. దీని ద్వారా వారు తమ ఫాస్ట్ ట్యాగ్ స్థితిని అప్‌డేట్ చేసుకోవచ్చు.

**వినియోగదారులపై ప్రభావం..**

ఈ క్రమంలో ఫాస్ట్ ట్యాగ్ నియమాల మార్పు వినియోగదారులపై ఎలా ప్రభావం చూపుతుందనేది ఆసక్తిగా మారింది. మీరు టోల్ ప్లాజాకు చేరుకుని, చివరి క్షణంలో ఫాస్ట్ ట్యాగ్ రీఛార్జ్ చేస్తే, అది మీకు ప్రయోజనం చేకూర్చదు. మీ ట్యాగ్ ముందే బ్లాక్‌లిస్ట్ చేయబడితే, టోల్ ప్లాజా వద్ద రీఛార్జ్ చేసినా, చెల్లింపులు జరగవు. దీని కారణంగా మీరు రెట్టింపు టోల్ ఛార్జీలు చెల్లించాల్సి వస్తుంది.

రెట్టింపు ఛార్జీల తగ్గింపు

ఫాస్ట్ ట్యాగ్ బ్లాక్ లిస్ట్‌లో ఉన్నప్పుడు మీరు టోల్ ప్లాజాను దాటినపుడు రెట్టింపు ఛార్జీలు వసూలు చేస్తారు. ఈ సమయంలో మీరు 10 నిమిషాల ముందు ట్యాగ్ రీఛార్జ్ చేస్తే, మీరు పెనాల్టీ వాపసు పొందవచ్చు. దీనివల్ల మీరు అదనపు ఛార్జీలు చెల్లించకుండా ఉండవచ్చు.

**ఫాస్ట్ ట్యాగ్ బ్యాలెన్స్ నిర్వహణ..**

ఈ క్రమంలో కొత్త నియమాలకు అనుగుణంగా మీరు మీ ఫాస్ట్ ట్యాగ్ బ్యాలెన్స్‌ను మానిటర్ చేసుకోవడం కూడా చాలా ముఖ్యం. మీరు ఇళ్ల నుంచి బయటకు వెళ్లేటప్పుడు, మీ ఫాస్ట్ ట్యాగ్ బ్యాలెన్స్‌ను చూసుకుని, అవసరమైతే ముందు గానే రీఛార్జ్ చేసుకోవాలి. అలా చేయడం వల్ల కొత్త మార్పులు అమల్లోకి వచ్చినప్పుడు, మీరు రెట్టింపు ఛార్జీల నుంచి తప్పించుకోవచ్చు.

**బ్లాక్ లిస్ట్ స్థితి ఎలా తెలుసుకోవాలి?**

మీ ఫాస్ట్ ట్యాగ్ బ్లాక్ లిస్ట్ స్థితి తెలుసుకోవడం చాలా అవసరం. దీని కోసం మీరు రవాణా శాఖ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. ఆ వెబ్‌సైట్‌లో "ఇ-చలాన్ స్థితిని తనిఖీ చేయండి" లేదా మరో ఆప్షన్‌ను ఎంచుకుని, మీ వాహన రిజిస్ట్రేషన్ నంబర్‌ను నమోదు చేయండి. ఇలా చేసినప్పుడు, మీరు మీ వాహనం బ్లాక్ లిస్ట్‌లో ఉందో లేదో తెలుసుకోగలుగుతారు. కొత్త ఫాస్ట్ ట్యాగ్ నియమాలు అమలు కాకుండా ఉండాలంటే, పైన చెప్పిన నియమాలు పాటించడం తప్పనిసరి. మీరు మీ ఫాస్ట్ ట్యాగ్‌ను గమనించి, ఫ్లైట్స్ లేదా టోల్ స్టేషన్ల వద్ద ప్రయాణించే ముందు 70 నిమిషాల వ్యవధిలో బ్యాలెన్స్ సరిచేసుకోవాలి.

## ఉద్యోగులకు గుడ్ న్యూస్.. ఏప్రిల్ 1 నుంచి కొత్త పెన్షన్ స్కీం అమలు..

**న్యూఢిల్లీ-నవభూమి:**ఏకీకృత పెన్షన్ స్కీం విషయంలో కేంద్రం గుడ్ న్యూస్ తెలిపింది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఏకీకృత పెన్షన్ పథకానికి శనివారం పీఎం నరేంద్ర మోదీ నేతృత్వంలోని మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం తన ప్రభుత్వ ఉద్యోగులకు జాతీయ పెన్షన్ పథకం కింద ఏకీకృత పెన్షన్ పథకం ఎంపికను అందించింది. ఈ క్రమంలో రాష్ట్రాలకు కూడా అవకాశం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు NPS కింద UPS ఎంపికను ఎంచుకోవచ్చు లేదా UPS ఎంపిక లేకుండా కొనసాగవచ్చు.ఉద్యోగులకు..అంటే కొత్త పెన్షన్ పథకం ఇప్పటికే NPSలో ఉన్న ఉద్యోగుల కోసం వర్తిస్తుంది. ఇది పాత పెన్షన్ పథకం , జాతీయ పెన్షన్ వ్యవస్థ రెండింటి ప్రయోజనాలను కలిపి తయారుచేశారు. ఇప్పుడు ఉద్యోగులు దీని నుంచి పెన్షన్ పొందుతున్నారు. యూపీఎస్ అనేది ప్రభుత్వ కొత్త పథకం. ఇది ప్రభుత్వ ఉద్యోగులకు కింద UPS ఒక ఎంపికగా అందుబాటులో ఉంటుందని ప్రభుత్వం ప్రకటించింది. జనవరి 24న ప్రభుత్వం UPSకి నోటిఫై చేసింది. NPS కిందకు వచ్చే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు UPS వర్తిస్తుందని తెలిపింది.

**ఎప్పటి నుంచి అమలు..**

అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం ఎన్‌పీఎస్‌ను ప్రవేశపెట్టింది. ఈ క్రమంలో పాత పెన్షన్ పథకం, ప్రయోజనాలను కలిపి తాజాగా రూపొందించారు. ఇది ప్రభుత్వ ఉద్యోగులకు చివరిగా వారు తీసుకున్న జీతంలో 50% పెన్షన్‌గా అందిస్తుంది. ఈ క్రమంలో ఉద్యోగులకు కరువు భత్యం, కుటుంబ పెన్షన్, ఏకమొత్తం చెల్లింపు వంటి ప్రయోజనాలు లభిస్తాయి. కింద వచ్చే ఉద్యోగులకు UPS ఎంచుకునే అవకాశం ఉంటుంది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా కింద ప్రయోజనాలను అందిస్తారు.

**UPS ప్రయోజనాలు**

యూపీఎస్ పాత పెన్షన్ పథకానికి చాలా వరకు పోలి ఉంటుంది. ఈ పథకం కింద ఉద్యోగి మరణించిన తర్వాత, పెన్షన్‌లో 60% అతని కుటుంబానికి కుటుంబ పెన్షన్‌గా ఇవ్వబడుతుంది. పదవీ విరమణ సమయంలో, గ్రాట్యుటీతో పాటు, ఉద్యోగులకు ఒకేసారి చెల్లింపు కూడా లభిస్తుంది. ఒక ఉద్యోగి కేంద్ర ప్రభుత్వంలో కనీసం 10 సంవత్సరాలు పనిచేస్తే, అతనికి నెలకు కనీసం రూ. 10,000 పెన్షన్ లభిస్తుంది. UPSని ఎంచుకునే ఉద్యోగులు భవిష్యత్తులో పదవీ విరమణ చేసే ఉద్యోగులతో సమానమైన పాలసీ రాయితీలు, విధాన మార్పులు, ఆర్థిక ప్రయోజనాలు లేదా ఏ విధమైన ప్రయోజనాలను పొందలేరని నోటిఫికేషన్ స్పష్టం చేసింది.

**ఎంత మందికి..**

UPSని ఎంచుకునే ఉద్యోగుల పదవీ విరమణ నిధి రెండు భాగాలను కలిగి ఉంటుంది. ఒకటి వ్యక్తిగత నిధి, మరొకటి పూల్ నిధి. వ్యక్తిగత నిధికి ఉద్యోగి, ప్రభుత్వం నుంచి సమాన సహకారం ఉంటుంది. పూల్ ఫండ్‌లో ప్రభుత్వం నుంచి అదనపు సహకారం ఉంటుంది. ఈ నోటిఫికేషన్ ద్వారా 23 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు మధ్య ఎంచుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఎంచుకునే ఛాన్స్ ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు యూపీఎస్‌ను ఎంచుకుంటే, లబ్ధిదారుల సంఖ్య దాదాపు 90 లక్షలు కానుంది. యూపీఎస్ ఏప్రిల్ 1, 2025 నుంచి దేశంలో అమలు చేయబడుతుంది.

**సగం జీతం పెన్షన్**

ఏకీకృత పెన్షన్ పథకం కింద, 25 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పనిచేస్తున్న ఉద్యోగులు పూర్తి పెన్షన్ ప్రయోజనాన్ని పొందుతారు. పదవీ విరమణ తర్వాత, అతనికి గత 12 నెలల సగటు జీతంలో సగం అంటే 50% ప్రతి నెలా పెన్షన్‌గా ఇవ్వబడుతుంది. అయితే, ఒక ఉద్యోగి 25 సంవత్సరాల కన్నా తక్కువ కాలం పనిచేస్తే, అతనికి తదనుగుణంగా పెన్షన్ ఇవ్వబడుతుంది. ఈ పథకం కింద పెన్షన్ పొందడానికి, కనీసం 10 సంవత్సరాలు పనిచేయడం అవసరం.

## గుడ్ న్యూస్.. తగ్గనున్న వంట నూనెల ధరలు



**న్యూఢిల్లీ-నవభూమి:**గుడ్ న్యూస్! వంట నూనె ధరలు తగ్గనున్నాయోచ్. అయితే వీటి ధరలు ఎప్పుడు తగ్గే అవకాశం ఉంది. ఏంటనే విషయాలను ఇక్కడ చూద్దాం. విదేశీ మార్కెట్లలో నూనె గింజల ధరలు పెరిగినప్పటికీ, దేశీయ మార్కెట్లో పలు రకాల నూనె గింజల ధరలు తగ్గిపోయాయి. శుక్రవారం, దేశీయ మార్కెట్లో దాదాపు అన్ని నూనె గింజల ధరలు పెరిగాయి. కానీ వీటి పంట ఉత్పత్తులు మాత్రం కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరలకు అమ్ముడవుతున్నాయి. దిగుమతిదారులు దిగుమతి చేసుకున్న సోయాబీన్ డీగమ్ ఆయిల్‌ను దిగుమతి ఖర్చు కంటే 4-5 శాతం తక్కువ ధరకు అమ్ముతున్నారు. ఇది నిధుల సమస్యల కారణంగా జరుగుతుందని చెబుతున్నారు.




# బయో ఏషియా సదస్సుకు రండి



**న్యూఢిల్లీ-నవభూమి:** హైదరాబాద్‌లో ఈ నెల 26న నిర్వహించబోయే బయో ఏషియా-2025 సదస్సుకు రావాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. జీవ విజ్ఞాన రంగంలో ప్రపంచవ్యాప్తంగా పరిశోధకులు, విధానాల రూపకర్తలు, పారిశ్రామిక నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. అలాగే, తెలంగాణలో జీవ విజ్ఞాన రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రి ప్రశంసించారని, బయో ఏషియా సదస్సుకు హాజరవుతానని చెప్పారని శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని ఆయన కార్యాలయంలో మంత్రి శ్రీధర్ బాబు, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి కలిశారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడులతోపాటు ఇతర ప్రధాన అంశాలపై చర్చించారు. కరీంనగర్ జిల్లా రుక్మాపూర్, జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లలో మెగా లెదర్ పార్కులు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. జాతీయ పారిశ్రామిక మార్గ అభివృద్ధి సంస్థ(ఎన్ఐసీడీసీ) పరిధిలోని జహీరాబాద్ ప్రాంత అభివృద్ధిపై కేంద్ర మంత్రితో చర్చించారు. అలాగే, అంతర్జాతీయ వేదికగా తెలంగాణ రాష్ట్ర పెట్టుబడులు, పరిశ్రమల సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు జపాన్‌లో జరిగే ఎక్స్ పో-2025లో తెలంగాణ పాల్గొననున్నట్టు కేంద్ర మంత్రికి తెలిపారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి తరపున లేఖను ఆయనకు అందజేశారు.

## మోనాలిసా క్రేజ్ మామూలుగా లేదు... షాప్ ఓపెనింగ్ వీడియో వైరల్!



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు తరలివస్తున్న సంగతి తెలిసిందే. ఇన్ని కోట్ల మంది భక్తుల్లోనూ పూసల దండలు అమ్మే మోనాలిసా అనే అమ్మాయి సోషల్ మీడియా వేదికగా వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. ఆమె రాత్రికి రాత్రి సోషల్ మీడియా సెలబ్రెటీ అయిపోయింది. ఆమె ఇటీవల తన తొలి బాలీవుడ్ సినిమాకు సంతకం చేసింది. ఆమెకు తన సినిమాలో ఛాన్స్ ఇస్తున్నట్లు డైరెక్టర్ సనోజ్ మిశ్రా ప్రకటించారు. ఈ నేపథ్యంలో కేరళలోని ఓ బంగారు దుకాణం ఓపెనింగ్‌కు హాజరైంది మోనాలిసా.. ఈ సందర్భంగా ఆమె మొదటిసారిగా విమానంలో ప్రయాణించింది. దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. కుంభమేళలో సోషల్ మీడియా సంచలనంగా మారిన మోనాలీసా ఇప్పుడు హీరోయిన్ గెటప్ లో వేదికపై నుంచి అభిమానులకు అందగా చేతులు ఊపుతూ పలకరిస్తోంది! కేరళలోని ఓ బంగారు దుకాణం ఓపెనింగ్ కార్యక్రమానికి హాజరైంది. దీనికి సంబంధించిన అన్ని వీడియోలనూ సోషల్ మీడియా వేదికగా పంచుకొంది. మోనాలిసా భోంస్లే ఫిబ్రవరి 14న కేరళలోని కోజికోడ్‌కు వెళ్లారు. వ్యాపారవేత్త బాబీ చెమ్మనూరు హోస్ట్ చేసిన దుకాణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెను చూడటానికి ఫ్యాన్స్ పెద్ద ఎత్తున హాజరవ్వడం గమనార్హం. ఈ సందర్భంగా.. ఆమె తన అభిమానులకు కృతజ్ఞతలు చెప్పింది. కాగా.. మధ్యప్రదేశ్ లోని ఖర్గోన్ జిల్లాలోని మహేశ్వర్ కు చెందిన మోనాలిసా తన కుటుంబంతో కలిసి రుద్రాక్షలు, పూసల దండలు అమ్మడానికి మహాకుంభమేళాకు వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే.. ఈ సమయంలో ఆమె అద్భుతమైన అందం ఇంటర్నెట్ దృష్టిని ఆకర్షించింది! ఫలితంగా ఆమె రాత్రికి రాత్రే సోషల్ మీడియా స్టార్ అయిపోయింది. ఇదే సమయంలో.. నెట్టింట ఆమె సంపాదించుకొన్న ప్రజాదరణ సినిమాల్లో అవకాశాలు ఇచ్చేలా చేసింది. ఇందులో భాగంగా.. 'ది డైరీ ఆఫ్ వెస్ట్ బెంగాల్' కు దర్శకత్వం వహించిన సనోజ్ మిశ్రా దర్శకత్వం వహించనున్న "ది డైరీ ఆఫ్ మణిపూర్" చిత్రంలో ఆమె ఓ ముఖ్యపాత్రలో కనిపించనుంది!

## మాజీ ప్రియుడిపై ఈమె ప్రతీకారం పిక్స్...



**న్యూఢిల్లీ-నవభూమి:** వాలంటైన్స్ డే సెలబ్రేషన్స్ ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది గ్రాండ్ గా జరుపుకున్నారని అంటున్నారు. మరి కొంతమంది ఒంటరిగానే కాలం వెళ్ల దీసినట్లు చెబుతున్నారు. ఇంకొంత మంది జంటయ్యే ప్రయత్నాలు చేసి పాస్ అయ్యి కొంతమంది, ఫెయిల్ అయ్యి కొంతమంది, రిజల్ట్ ఏమైందో తెలియక మరికొంతమంది ఉన్నారని అంటున్నారు. ఇక ఈ వాలంటైన్స్ డే రోజు రకరకాల బహుమతులు ఇచ్చి వారి వారి భాగస్వాములను సర్ ప్రైజ్ చేసిన వాళ్లు కొంతమందైతే.. ముందే చెప్పి మరీ థ్రిల్ చేసిన వారు ఇంకొంతమంది అని అంటున్నారు. ఆ సంగతి అలా ఉంటే.. తాజాగా ఓ అమ్మాయి మాత్రం తన ఎక్స్ బాయ్ ఫ్రెండ్ కి ఊహించని రీతిలో రివేంజ్ తో కూడిన సర్ ప్రైజ్ ఇచ్చింది. వాలంటైన్స్ డే అంటే అందమైన ప్రేమ బహుమతులు ఇచ్చికోవడమే కాదు.. రివేంజ్ లు కూడా తీర్చుకోవచ్చని ఓ అమ్మాయి వెరైటీగా భావించింది. ఇందులో భాగంగా... ఉన్నంతలో రొటీన్ కి భిన్నంగా ఆలోచించింది. ఇప్పుడు దీనికి సంబంధించిన విషయం, వీడియో నెట్టింట వైరల్ గా మారాయి. వివరాల్లోకి వెళ్తే... హర్యానాలోని గురుగ్రామ్ కు చెందిన ఆయుషీ రావత్ అనే అమ్మాయి.. తన మాజీ ప్రియుడిపై ప్రతీకారం తీర్చుకోవాలని బలంగా భావించింది. అందుకు ప్రేమికుల రోజును ముహూర్తంగా ఫిక్స్ చేసుకుంది. ఈ మేరకు ఆన్ లైన్ లో 100 పిజ్జాలు ఆర్డర్ పెట్టి.. డెలివరీ అడ్రస్ ప్రియుడి ఇల్లు పెట్టింది. ఇక.. పేమెంట్ ఆప్షన్.. క్యాష్ ఆన్ డెలివరీ అని క్లిక్ చేసింది. మ్యాజిక్ పిన్ అనే యాప్ నుంచి ఈ ఆర్డర్ పెట్టగా.. ఆయుషీ ఆర్డర్ మేరకు ఆమె మాజీ ప్రియుడి ఇంటికి డెలివరీ బాయ్ ఆ 100 పిజ్జా బాక్సులను తీసుకొచ్చాడు. వరుసగా ఒకదానిపై ఒకటి ప్రియుడి ఇంటి ముందు పేర్చి.. డోర్ బెల్ కొట్టాడు. దీంతో.. ఆయుషీ మాజీ ప్రియుడి ఫ్యామిలీ ఒక్కసారిగా షాక్ కి గురైనట్లు చెబుతున్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోండగా.. కామెంట్ సెక్షన్ లో నెటిజన్లు తమ తమ అభిప్రాయాలు వెల్లడిస్తున్నారు. ఇందులో భాగంగా... బలే రివేంజ్ తీర్చుకుంది అని ఒకరంటే.. ఇంతకాలం ఇతడితో కలిసి ఈ పిజ్జాలే తిన్నట్లుంది అని ఇంకొకరు స్పందించారు. ఇదే సమయంలో.. తాము కూడా ఈ రివేంజ్ ని ప్లాన్ చేస్తామని మరికొంతమంది స్పందిస్తున్నారు!

## నా బిడ్డకు తండ్రి ఎలాన్ మస్క్... నెంబర్ 13?

**న్యూఢిల్లీ-నవభూమి:** ఇంతకాలం కుబేరుడిగా ప్రపంచానికి పరిచయం అయిన ఎలాన్ మస్క్.. గత ఏడాది జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల అనంతరం తనలోని మరో కోణాన్ని ఆవిష్కరించారు.. ఇప్పుడు ట్రంప్ 2.0లో డోజ్ సారథిగా కీలక భూమిక పోషిస్తున్నారు. ఈ సమయంలో ఓ ఆసక్తికర విషయం తెరపైకి వచ్చింది. తన బిడ్డకు మస్క్ తండ్రి అని ఓ రచయిత్రి పోస్ట్ పెట్టారు.. ఎలాన్ మస్క్ కు సంబంధించి రచయిత్రి ఆష్లీ సెయింట్ క్లెయిర్ ఓ సంచలన పోస్ట్ పెట్టారు. ఇందులో భాగంగా తన బిడ్డకు తండ్రి ఎలాన్ మస్క్ అని సోషల్ మీడియా వేదికగా ఆమె వెల్లడించారు. తమ బిడ్డ గోప్యత, భద్రత దృష్ట్యా ఈ విషయాన్ని తాను ఇంతకుముందు బహిర్గతం చేయలేదన్నారు. షాకింగ్ రీజన్! ఈ సందర్భంగా స్పందించిన ఆమె.. తాను ఐదు నెలల క్రితం ఒక బిడ్డకు జన్మనిచ్చానని.. ఆ చిన్నారికి తండ్రి ఎలాన్ మస్క్ అని.. కొన్ని మీడియా సంస్థలు ఈ విషయాన్ని బయటపెట్టాలని ప్రయత్నించాయని.. అందుకే తానే ఈ విషయాన్ని వెల్లడిస్తున్నానని.. తమ సంతానం సురక్షిత వాతావరణంలో జీవించాలని తాను కోరుకుంటున్నానని ఆమె వెల్లడించారు. తమ బిడ్డ గోప్యత, భద్రత దృష్ట్యా ఇంతకముందు తాను ఈ విషయాన్ని బహిర్గతం చేయలేదన్నారు.

# అమెరికా సైన్యంలో ట్రాన్స్‌జెండర్లు చేరేందుకు నిషేధం..: మరో షాకిచ్చిన ట్రంప్!



**వాషింగ్టన్-నవభూమి:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నారు. గతంతో పోలిస్తే పరిపాలనకు సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకుంటూ షాకుల మీదు షాకులు ఇస్తున్నారు. ఓవైపు ఇతర దేశాలను అల్లాడిస్తూనే.. తన దేశ ప్రజలపై కూడా పలు ఆంక్షలు పెడుతున్నారు. తాజాగా తమ దేశ ఆర్మీలో ట్రాన్స్‌జెండర్ల నియామకాలపై నిషేధం విధిస్తూ.. ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయాన్ని నేరుగా యూఎస్ మిలిటరీయే ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఇకపై సైన్యంలోకి ట్రాన్స్‌జెండర్లను తీసుకోబోమని వివరించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటి సారి పదవీ బాధ్యతలు చేపట్టినప్పుడు కూడా ట్రాన్స్‌జెండర్లపై అనేక విషయాల్లో ఆంక్షలు విధించారు. ముఖ్యంగా 2015లో ట్రాన్స్‌జెండర్లను ఆర్మీలో చేరనీయకుండా నిషేధం విధించారు. కానీ అప్పటికే సైన్యంలో చేరిన వారిని కొనసాగించారు. ఇప్పుడు కూడా అదే పద్ధతిలో నడుస్తూ.. పలువురి ఆగ్రహానికి కారణం అవుతున్నారు. ఇప్పటికే మహిళల క్రీడా పోటీల్లో ట్రాన్స్‌జెండర్లు పాల్గొనడాన్ని నిషేధించిన ట్రంప్.. ఇప్పుడు తాజాగా ఆ దేశ సైన్యంలో ట్రాన్స్‌జెండర్లు చేరేందుకు వీల్లేదంటూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆర్మీ కూడా దీన్ని పాటించబోతున్నట్లు ప్రకటించింది. ముఖ్యంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టి అమెరికా సైన్యం.. ట్రాన్స్‌జెండర్లు సైన్యంలో చేరడాన్ని అమెరికా ఆర్మీ విభాగం నిషేధించిందని వివరించింది. అలాగే ఇప్పటికే మిలిటరీలో చేరిన వారు ట్రాన్స్‌జెండర్లుగా మారేందుకు ఒప్పుకోమని.. లింగమార్పిడి శస్త్ర చికిత్సలకు అనుమతి ఇవ్వమని తేల్చి చెప్పింది. అయితే దీన్ని ఇప్పుడే అందుబాటులోకి తీసుకు వస్తున్నామని కూడా ప్రకటించింది. అమెరికాకు సేవ చేయాలనుకునే ట్రాన్స్‌జెండర్లను తాము గౌరవిస్తున్నామని స్పష్టం చేశారు. కానీ తమను తాము ట్రాన్స్‌జెండర్లుగా భావించే వారి నియామకాలను మాత్రం ఆపేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే సర్వీసుల్లో ఉన్న వాళ్లను మాత్రం అలాగే కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఒక్కొక్కరూ ఒక్కో విధంగా స్పందిస్తున్నారు. పలువురు ఈ నిర్ణయానికి మద్దతు తెలుపుతుంటే మరికొందరు మాత్రం.. ఇది సరైన పద్ధతి కాదని చెబుతున్నారు. వాళ్లు కూడా మనుషులేనని.. దేశానికి సేవ చేసేందుకు ఆడ, మగ, ట్రాన్స్‌జెండర్ అనే తేడా చూపించొద్దని కామెంట్లు చేస్తున్నారు.

# మహా కుంభమేళాకు వెళ్లేవారికి గుడ్‌న్యూస్



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా ఘనంగా జరుగుతోంది. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ మహా కుంభమేళాలో పుణ్యస్నానాలు చేసేందుకు కోట్లమంది భక్తులు తరలివస్తున్నారు. ఇప్పటికే 50 కోట్ల మందికిపైగా భక్తులు గంగా యమునా సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేస్తున్నారు. ఇక ఈనెల 26వ తేదీన మహా శివరాత్రి రోజున ముగియనుండటంతో.. భారీగా భక్తులు ప్రయాగ్‌రాజ్ త్రివేణి సంగమం వద్దకు తరలివస్తున్నారు. ఈ క్రమంలోనే భక్తుల రద్దీతో ప్రయాగ్‌రాజ్ నిండిపోతోంది. ఇక దేశం నలువైపుల నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వాహనాలు పోటెత్తడంతో ఆ మార్గాల్లో వందల కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడి.. రోజుల తరబడి రోడ్లపైనే భక్తులు పడిగాపులు కాస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మహా కుంభమేళాకు వెళ్లే భక్తులకు రైల్వే శాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. నేటి నుంచి స్పెషల్ వందే భారత్ రైళ్లు అందుబాటులోకి వస్తున్నట్లు నార్తర్న్ రైల్వేస్ వెల్లడించింది. ట్రాఫిక్, ఇతర సమస్యలతో మహా కుంభమేళాకు వెళ్లేవారికి ఇబ్బంది కలగకుండా భక్తులను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక వందే భారత్ రైళ్లను నడపనున్నట్లు తెలిపింది. ఈ ప్రత్యేక వందే భారత్ రైలు ఈనెల 15, 16, 17వ తేదీల్లో ప్రయాణికులకు అందుబాటులో ఉంటుందని తెలిపింది. ఈ రైలు ఢిల్లీ నుంచి ప్రయాగ్‌రాజ్ మీదుగా వారణాసి వరకు ప్రయాణించనున్నట్లు నార్తర్న్ రైల్వేసే స్పష్టం చేసింది. 02252 నంబర్ వందే భారత్ ప్రత్యేక రైలు.. న్యూఢిల్లీ నుంచి ఉదయం 5:30 గంటలకు బయల్దేరి.. మధ్యాహ్నం.. 12 గంటలకు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకుంటుంది. ఇక అక్కడి నుంచి బయల్దేరి చివరికి 2:20 గంటలకు వారణాసి రైల్వే స్టేషన్‌కు చేరుకుంటుందని నార్తర్న్ రైల్వేస్ తెలిపింది. తిరుగు ప్రయాణంలో 02251 నంబర్ గల స్పెషల్ వందే భారత్ రైలు.. వారణాసిలో మధ్యాహ్నం 3:15 గంటలకు బయల్దేరుతుందని పేర్కొంది. ఈ రైలు ప్రయాగ్‌రాజ్‌కు సాయంత్రం 5:20 గంటలకి చేరుకోనుంది. ఇక రాత్రి 11:50 గంటలకు ఆ రైలు తిరిగి న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌కు చేరుకుంటుందని నార్తర్న్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ హిమాన్షు శేఖర్ ఉపాధ్యాయ వెల్లడించారు. 3 రోజుల పాటు ఈ రైలు ఇదే షెడ్యూల్ ఉంటుందని వివరించారు. వీకెండ్‌లో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. మహా కుంభమేళాకు భారీగా భక్తులు తరలివస్తుండటంతో అన్ని రైల్వే స్టేషన్లు కిక్కిరిసిపోతున్నాయి. చాలా మంది రోడ్డు మార్గంలో వెళుండటంతో ప్రయాగ్‌రాజ్ వెళ్లే రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. దీంతో భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని అధికారులు ఈ చర్యలు చేపట్టారు. మరోవైపు జనవరి 13వ తేదీన ప్రారంభమైన ఈ మహా కుంభమేళా.. శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26వ తేదీతో ముగియనుంది. దాదాపు 45 రోజుల పాటు సాగే ఈ ఆధ్యాత్మిక సమ్మేళనానికి దేశం నలుమూలల నుంచే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు పోటెత్తుతున్నారు.

## చర్చి స్థలంలో బయటపడిన విగ్రహాలు, ఆలయం.. పరిష్కారం కోసం 'దేవప్రశ్నం'



**కేరళ-నవభూమి:** మసీదులు, దర్గాల ప్రాంగణంలో హిందూ దేవతల విగ్రహాలు, ఆలయ అవశేషాలు బయటపడుతున్నాయనే ప్రచారంతో కొన్ని ప్రాంతాల్లో ఉద్రిక్తతలు చెలరేగుతున్నాయి. ఇలాంటి తరుణంలో కేరళలోని ఓ చర్చి స్థలంలో తవ్వకాలు జరుపుతుండగా విగ్రహాలు, హిందూ ఆలయ శిథిలాల వెలుగులోకి రాగా... వివాదాన్ని పరిష్కరించుకునేందుకు హిందువులు, క్రైస్తవులు పరిణతి ప్రదర్శించారు. ఎటువంటి హింసాత్మక ఘర్ష ణలు, కోర్టులు, ప్రభుత్వ అధికారుల ప్రమేయం లేకుండా సామరస్యంగా సమస్యను పరిష్కరించాలని నిర్ణయించారు. వివరాల్లోకి వెళ్తే... కొట్టాయం జిల్లాలోని పాలా పట్టణంలో సైరో-మలబార్ చర్చి ప్రాంగణంలోని బిషప్ నివాసం వద్ద గతవారం భూమిని చదునుచేస్తుండగా శివలింగం, పార్వతిదేవి విగ్రహం బయటపడ్డాయి. దీంతో హిందువులు అక్కడకు చేరుకుని.. విగ్రహానికి పూజలు మొదలుపెట్టారు. పాలాలోని వెల్లపాడు భగవతి ఆలయానికి కేవలం 700 మీటర్ల దూరంలోనే ఇది చోటుచేసుకుంది. శతాబ్దాల కింద ఇక్కడ ఒక ఆలయం, బ్రాహ్మణ కుటుంబానికి చెందిన ఇల్లు ఉండేవని, కాలక్రమేణా నాశనమయ్యాయని స్థానికులు తెలిపారు. 'శివలింగం, అమ్మవారి విగ్రహం బయటపడినట్టు తెలుసుకున్న హిందూ వర్గాలు.. చర్చి వర్గాలను కలిశాయి.. ప్రోటోకాల్ ప్రకారం ఈ విషయంపై చర్చించడానికి కొంత సమయం కోరారు. వారి ప్రతిస్పందన ప్రకారం మేము తగిన నిర్ణయం తీసుకుంటాం' అని బిషప్ హౌస్ ఛాన్సెలర్ ఫ్రాన్సిస్ జోసెఫ్ కుట్టింకల్ చెప్పారు. వెల్లపాడు ఆలయ యంత్రాంగం సైతం ఈ అంశంపై హిందూ స్వామీజీలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపాయి. ఇందుకోసం దేవప్రశ్నం వేస్తామని అన్నారు. 'దేవతల అభీష్టాన్ని అర్థం చేసుకోవడానికి 'దేవప్రశ్నం' నిర్వహించాలని భావిస్తున్నాం... బిషప్ హౌస్ అధికారులను అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుంటాం' అని వెల్లపాడు ఆలయ సలహా కమిటీ సభ్యుడు వినోద్ పున్నట్టతిల్ అన్నారు. అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నామని ఆయన తెలిపారు. ఇక, చర్చి స్థలంలో హిందూ దేవతల విగ్రహాలు బయటపడటంతో మతపరమైన ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయని స్థానిక న్యూస్ ఛానెల్ తప్పుడు ప్రచారం చేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారిపై చర్యలు తీసుకోవాలని ఇరు వర్గాలూ పోలీసులన కోరాయి. ఏది ఏమైనప్పటికీ ఎంతో పరిణతితో వ్యవహరించి.. సమస్యను పరిష్కరించుకోడానికి ప్రయత్నించడం శుభపరిణామం.

# ఢిల్లీ ఎన్నికల్లో ఓడిన కేజ్రీవాల్‌కు మరో బిగ్ షాక్..



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశ రాజధాని ఢిల్లీలో గత కొన్ని నెలలుగా శీష్‌మహల్ వివాదం చెలరేగుతోంది. ఈ శీష్‌మహల్ విషయంలో బీజేపీ, ఆమ్ ఆద్మీ పార్టీల మధ్య తీవ్ర మాటల యుద్ధం చెల రేగింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అధికారిక నివాసం అయిన శీష్‌మహల్‌ను.. గతంలో అధికారంలో ఉన్న ఆప్ సర్కార్ పునరుద్ధరించింది. ఢిల్లీ సీఎంగా అరవింద్ కేజ్రీవాల్ ఉన్న సమయంలో.. ఈ శీష్‌మహల్ పునరుద్ధరణ పనులు జరిగాయి. అయితే ఇందులో ఆప్ ప్రభుత్వం అవకతవకలకు పాల్పడిందని.. ఢిల్లీ బీజేపీతోపాటు ఆ పార్టీ హైకమాండ్ కూడా కేజ్రీవాల్ ప్రభుత్వంపై అనేక ఆరోపణలు గుప్పించారు. ఈ ఎన్నికల్లో ఆప్ ఓడిపోయి.. బీజేపీ అధికారంలోకి రాగా.. ఇంకా కొత్త ప్రభుత్వం ఏర్పాటు కాలేదు. ఈ నేపథ్యంలోనే తాజాగా శీష్‌మహల్ వ్యవహారంపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేయాలని కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర ప్రజా పనుల విభాగం నివేదిక సమర్పించిన తర్వాత ఫిబ్రవరి 13వ తేదీన కేంద్ర ప్రభుత్వం ఈ శీష్‌మహల్‌పై సమగ్ర విచారణకు ఆదేశించింది. ఢిల్లీలోని 6 ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్‌లో ఉన్న ఈ శీష్‌మహల్.. 40 వేల చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది. ఈ శీష్‌మహల్ బంగ్లా ఆధునీకరణ కోసం అప్పటి కేజ్రీవాల్ సర్కార్ నిబంధనలు ఉల్లంఘించారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వివరణాత్మక నివేదిక తయారు చేయాలని తాజాగా కేంద్రం ఆదేశించింది. ఢిల్లీ సీఎంగా అరవింద్ కేజ్రీవాల్ పని చేసిన సమయంలో. సివిల్ లైన్స్‌లో ముఖ్యమంత్రి అధికారిక నివాసం ఉండేది. అయితే ఆ నివాసాన్నే గత కొన్ని నెలలుగా.. బీజేపీ శీష్‌మహల్‌గా పిలుస్తోంది. ఢిల్లీ ముఖ్యమంత్రి అధికార నివాసాన్ని దాదాపు రూ.80 కోట్ల ప్రజాధనంతో మరమ్మతులు చేపట్టినట్లు కాషాయ పార్టీ తీవ్ర ఆరోపణలు చేస్తోంది. ఆధునీకరణంలో భాగంగా టాయిలెట్ లో గోల్డెన్ కమోడ్, స్విమ్మింగ్ పూల్, మినీ బార్ వంటివి కూడా ఏర్పాటు చేసుకున్నారని బీజేపీ నేతలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. అంతేకాకుండా ఈ బంగ్లా పునరుద్ధరణ పనుల్లో భారీ కుంభకోణం జరిగిందని అనేక ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలోనే ఇటీవలి ఎన్నికల్లో ఢిల్లీలో ఆప్ ఓడిపోయి బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఈ క్రమంలోనే కేంద్రం విచారణకు ఆదేశించడం గమనార్హం. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘోర పరాభవం పాలై.. బీజేపీ అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే. 70 సీట్లకు గానూ ఏకంగా 48 స్థానాల్లో విజయం సాధించి.. 27 ఏళ్ల తర్వాత బీజేపీ ఢిల్లీలో అధికారంలోకి వచ్చింది. ఇక 12 ఏళ్ల పాటు ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం 22 స్థానాలకే పరిమితమైంది. ఆప్ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సహా మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా.. మాజీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ వంటి కీలక ఆప్ నేతలు కూడా ఈ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని పొందడం ఆ పార్టీకి కోలుకోలేని దెబ్బగా మారింది. ఆప్ కీలక నేతల్లో మాజీ సీఎం ఆతిశీ ఒక్కరే గెలుపొందడం ఆ పార్టీకి కాస్త ఊరటలా మారింది. ఈనెల 19 లేదా 20వ తేదీల్లో ఢిల్లీకి కొత్త సీఎం ప్రమాణ స్వీకారం చేయబోతున్నట్లు బీజేపీ వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే బీజేపీ సీఎం ఈ శీష్‌మహల్‌కు దూరంగా ఉంటారని ఇప్పటికే ఆ పార్టీ ప్రకటించింది.

## భూమ్మీదకొచ్చాక పెన్సిల్ ఎత్తినా వ్యాయామం చేసినట్లే..: సునీతా విలియమ్స్!



**న్యూఢిల్లీ-నవభూమి:** ముచ్చటగా మూడోసారి అంతరిక్షంలోకి వెళ్లి అక్కడే చిక్కుకుపోయిన వ్యోమగామి సునీతా విలియమ్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. గత 8 నెలలుగా అంతరిక్షంలోనే ఉంటున్న సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్‌లు మార్చి 19వ తేదీన భూమ్మీదకు రాబోతున్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే వీరిద్దరూ షాకింగ్ కామెంట్లు చేశారు. ఇన్ని రోజులు గ్రావిటీ వద్దే ఉండడం వల్ల భూమ్మీదకు వచ్చాకా పెన్సిల్ లేపినా వ్యాయామం చేసినట్లే అవుతుందని వివరించారు. ఆ పూర్తి వివరాలు మీకోసం. గతేడాది జూన్ 6వ తేదీన సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్‌లు రోదసిలోకి వెళ్లారు. 8 రోజుల మిషన్‌లో భాగంగా.. బోయింగ్ స్టార్ లైనర్ క్యాప్సుల్‌లో అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. అయితే జూన్ 14నవ తేదీనే వీరు తిరిగి రావాల్సి ఉండగా.. వ్యోమనౌకలో పలు సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో వారు ఇంటికి తిరిగి వచ్చేందుకు కుదరలేదు. వాటిని ఎంతగా బాగు చేయాలని ప్రయత్నించినా అవన్నీ విఫలమయ్యాయి. ఇలా గత 8 నెలలుగా ఈ ఇద్దరు వ్యోమగాములు అంతరిక్షంలోనే ఉంటున్నారు.
అయితే డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వీరిని భూమ్మీదకు తీసుకువచ్చే ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్‌కు చెబుతూ.. వారిని త్వరగా ఇంటికి తీసుకురావాలని చెప్పగా.. ఆయన కూడా స్పేస్‌ఎక్స్‌కు చెందిన రాకెట్ ద్వారా వీరిని తీసుకురాబోతున్నట్లు తెలిపింది. ముఖ్యంగా వచ్చే నెల అంటే మార్చి 19వ తేదీనే వీరిద్దరినీ వెనక్కి తీసుకురాబోతున్నట్లు ప్రకటించింది. సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్‌లు సైతం దీన్ని ధ్రువీకరించారు. ఈక్రమంలోనే రోదసి నుంచే ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో షాకింగ్ కామెంట్లు చేశారు. ముఖ్యంగా బుచ్ విల్‌మోర్ మాట్లాడుతూ.. గ్రావిటీలో చాలా ఇబ్బందిగా అనిపిస్తుందని చెప్పారు. 8 నెలల పాటు అక్కడే ఉండడం వల్ల గురుత్వాకర్షణ కల్గిన వాతావరణంలోకి రావాలంటే మరిన్ని సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. భూమిపై పరిస్థితులకు సర్దుకుపోవడానికి చాలానే సమయం పట్టవచ్చని అన్నారు. శరీరం అంతా భారమైన భావన కల్గుతుందని.. పెన్సిల్ ఎత్తినా వ్యాయామం చేసినట్లే అవుతుందని వెల్లడించారు. స్పేస్‌లో తేలియాడుతూ ఉండే వ్యోమగాములు.. భూమి మీదకు వచ్చిన 24 గంటల్లో ఆ ప్రత్యేక అనుభూతికి దూరం అంవుతూ ఉంటారు. వాళ్లు నడవడం, కూర్చోవడం వంటివి చేసేందుకు కూడా సమయం పడుతుంది. ఈ విషయాన్ని కొన్ని రోజుల క్రితమే సునీతా విలియమ్స్ చెప్పారు. తాను కూర్చోవడం, నడవడం మర్చిపోయానని.. గుర్తు తెచ్చుకున్నా అది గుర్తు రావడం లేదని వెల్లడించారు. చూడాలి మరి వీరి భూమ్మీదకు వచ్చాకా ఎలాంటి సమస్యలు ఎదుర్కోబోతున్నారనేది.

## కుంభమేళా సరికొత్త రికార్డు.. 34 రోజుల్లోనే 50 కోట్ల మంది పుణ్య స్నానాలు!



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడకగా పేరొందిన మహా కుంభమేళా అరుదైన రికార్డు సాధించింది. ఎవరూ ఊహించని స్థాయిలో కేవలం 34 రోజుల్లోనే 50 కోట్ల మంది భక్తులు ప్రయాగ్‌రాజ్ చేరుకుని.. గంగ, యమున, సరస్వతీ నదులు కలిసే త్రివేణీ సంగమం వద్ద పుణ్య స్నానాలు ఆచరించారు. చైనా, భారత్‌లు కాకుండా.. మిగతా అన్ని దేశాల ప్రజల సంఖ్య కంటే పుణ్య స్నానాలు చేసిన భక్తుల సంఖ్యే ఎక్కువ కావడం గమనార్హం. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు దేశం నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి సైతం అనేక మంది ప్రముఖులు వస్తున్నారు. సాధువులు, సన్యాసులు, సామాన్య భక్తులతో పాటు సినీ, రాజకీయ ప్రముఖులు సైతం ప్రయాగ్‌రాజ్‌లో వెళ్తూ పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. ముఖ్యంగా పండుగలు, పబ్బాలు, ప్రత్యేక దినాల్లో మరింత ఎక్కువ మంది కుంభమేళాకు చేరుకుంటున్నారు. ఇటీవలే ప్రధాని నరేంద్ర మోదీ కూడా ప్రయాగ్‌రాజ్‌కు వచ్చి.. మహా కుంభమేళాకు వచ్చిన తొలి భారత ప్రధానిగా రికార్డు సాధించారు. ఇదంతా ఇలా ఉండగా.. కేవలం 34 రోజుల్లోనే 50 కోట్ల మంది పుణ్య స్నానాలు చేయగా.. కుంభమేళా అరుదైన రికార్డు సృష్టించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనంగా మారిపోయింది. ఇప్పటి వరకు పుణ్య స్నానాలు చేసిన భక్తుల సంఖ్య.. ఒక్క భారత్, చైనా తప్ప మిగిలి అన్ని దేశాల్లోనూ నివసించే జనాభా కంటే ఎక్కువ కావడం గమనార్హం. జనవరి 13వ తేదీన ఈ మహా కుంభమేళా ప్రారంభం కాగా.. 45 రోజుల పాటు కొనసాగబోతుంది. ఈ సీజన్‌లో మొత్తంగా 50 కోట్ల మంది వరకూ భక్తులు పుణ్య స్నానాలు చేసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేయగా.. 34 రోజుల్లోనే ఆ సంఖ్య దాటిపోయింది. మరో 11 రోజుల్లో అంటే ఫిబ్రవరి 26వ తేదీన ముగియబోతున్న ఈ కుంభమేళాలో మరో 10 కోట్ల మంది వరకూ పాల్గొని పుణ్య స్నానాలు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఈ సీజన్ ముగిసేసరికి ఎంత మంది ప్రయాగ్‌రాజ్ వెళ్లనున్నారనేది.



# ఫస్ట్ మూవీతోనే రూ.100 కోట్లు కొల్లగొట్టిన దర్శకుడు

ఇవాళ సినిమాలు సాధించిన కలెక్షన్స్ తోనే వాటి సక్సెస్ రేట్ ను బేరీజు వేస్తున్నారు. నంబర్ ఆఫ్ డేస్ తో సంబంధం లేకుండా ఆడినన్ని రోజులు ఎంత గ్రాస్ వచ్చిందో చెబుతూ, వాటినే పోస్టర్స్ గా వేసి సినిమా సక్సెస్ కు గీటురాయిగా చెప్పుకుంటున్నారు. శనివారం దర్శకుడు బుచ్చిబాబు సానా శిష్యుడిగా చిత్రసీమలోకి అడుగుపెట్టిన సానా బుచ్చిబాబు 2021లో 'ఉప్పెన' సినిమాతో దర్శకుడిగా పరిచయం అయ్యాడు. దీనిని సుకుమార్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ అధినేతలు నవీన్ ఎర్నేని, యలమంచిలి రవి శంకర్ నిర్మించారు. తెలుగులో తొలి చిత్రంతోనే వంద కోట్ల గ్రాస్‌ను కలెక్ట్ చేసిన దర్శకుడిగా బుచ్చిబాబు సానా రికార్డ్ సృష్టించారు.సానా బుచ్చిబాబు తెరకెక్కించిన 'ఉప్పెన' చిత్రంతో హీరోగా చిరంజీవి మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోయిన్ గా కృతీశెట్టి తెలుగు తెరకు పరిచయం అయ్యారు. తమిళ స్టార్ హీరో విజయ్ సేతుపతి హీరోయిన్ తండ్రిగా కీలక పాత్రను చేశారు. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందించారు. తొలి చిత్రంతోనే గ్రాండ్ విక్టరీని వైష్ణవ్ తేజ్, కృతిశెట్టి, సానా బుచ్చిబాబు అందుకున్నారు. అంతేకాదు... ఈ సినిమా ఆ యేడాది ఉత్తమ ప్రాంతీయ తెలుగు చిత్రంగా జాతీయ స్థాయిలో అవార్డుకు ఎంపికైంది. ఆ సినిమా తర్వాత ఇటు వైష్ణవ్ తేజ్, అటు కృతి శెట్టి పలు చిత్రాలలో నటించారు. అయితే వీరిద్దరికీ 'ఉప్పెన' తరహా సక్సెస్ మళ్ళీ ఇంతవరకూ దక్కలేదు. దర్శకుడు సానా బుచ్చిబాబు మాత్రం ఆచితూచి అడుగులు వేయాలనే నిర్ణయానికి వచ్చాడు.





# నువ్వు హైదరాబాద్ అమ్మాయివి ఎలా అయ్యావ్?

నేషనల్ క్రష్ రష్మిక మందన్న మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది. తాజాగా రష్మిక నటించిన 'చావా' సినిమా బాలీవుడ్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విక్కీ కౌశల్ హీరోగా నటించిన ఈ సినిమాలో రష్మిక హీరోయిన్‌గా నటించింది. చారిత్రాత్మక నేపథ్యం ఉన్న సినిమా కావడంతో బాలీవుడ్ ప్రేక్షకులతో పాటు అన్ని భాషల ప్రేక్షకుల్లోనూ అంచనాలు పెరిగాయి. చావా సినిమాతో బాలీవుడ్‌లో రష్మిక మరో విజయాన్ని సొంతం చేసుకుంటుందా అనే నమ్మకంను చాలా మంది వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో రష్మిక 'చావా' సినిమాలో చక్కగా నటించింది అనే ప్రశంసలు సైతం దక్కుతున్నాయి. బాలీవుడ్‌లో రష్మిక ముందు ముందు మరింత పాపులారిటీని సొంతం చేసుకుంటుందనే విశ్వాసం చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. రష్మిక మందన్న తాజాగా చావా సినిమా ప్రమోషన్‌లో భాగంగా మాట్లాడుతూ తాను హైదరాబాద్ నుంచి వచ్చాను అని, ఇక్కడ ఇంత మందిని చూసి మీరు నా కుటుంబ సభ్యులు అనే భావన కలుగుతుందని సంతోషం వ్యక్తం చేసింది. తాను హైదరాబాద్ నుంచి వచ్చాను అంటూ రష్మిక చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం దుమారం రేపుతున్నాయి. కర్ణాటకలో పుట్టిన నువ్వు హైదరాబాద్ అమ్మాయిగా ఎలా మారావు, హైదరాబాద్ అమ్మాయి ఎలా అయ్యావు అంటూ కన్నడ నెటిజన్స్ సోషల్ మీడియా ద్వారా తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికే కర్ణాటకకు చెందిన వారు చాలా మంది రష్మిక తీరుపై విమర్శలు గుప్పిస్తున్న విషయం తెల్సిందే. హైదరాబాద్ అమ్మాయిని అంటూ రష్మిక చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరింత మందికి ఆమెను శత్రువును చేసింది. కన్నడంలో సినీ కెరీర్ ఆరంభించి, కర్ణాటకలో పుట్టి పెరిగిన రష్మిక ఎందుకు హైదరాబాద్ నుంచి వచ్చాను అంటూ చెప్పింది అనే విషయం అర్థం కావడం లేదు అంటూ చాలా మంది చాలా రకాలుగా అసహనం వ్యక్తం చేస్తూ విమర్శలు చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ విషయమై తీవ్ర దుమారం రేగుతోంది. ముందు ముందు ఈ విషయమై రష్మిక పెద్ద స్థాయిలో విమర్శలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. హైదరాబాద్ అబ్బాయిని పెళ్లి చేసుకోనున్న నేపథ్యంలో రష్మిక అలా చెప్పి ఉంటుందా అనే అనుమానాలను కొందరు వ్యక్తం చేస్తున్నారు. రకుల్ రష్మిక మందన్న గత కొన్నాళ్లుగా ప్రేమలో ఉంది. ఆమె ఎవరితో ప్రేమలో ఉంది అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.విజయ్ దేవరకొండతో రష్మిక ప్రేమలో ఉంది, ఇద్దరి వివాహం గురించి ప్రకటన ఏ సమయంలో అయినా రావచ్చు. పెళ్లి అయినా సరే తాను కర్ణాటక అమ్మాయిని అని చెప్పుకుంటే అందరికీ గౌరవంగా ఉంటుంది. కానీ రష్మిక పెళ్లికి ముందే హైదరాబాద్ నుంచి వచ్చాను అంటూ చెప్పడం ఎంత వరకు కరెక్ట్ అంటూ చాలా మంది ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో ఆమె స్పందన ఏంటి అనేది చూడాలి. సినిమా ఇండస్ట్రీకి చెందిన వారు ఏ భాషకు వెళ్లినా అక్కడి వారిని ఫ్యామిలీగా అనుకోవడం చూస్తూ ఉంటాం. సొంత ప్రాంతాన్ని మార్చే యడం రష్మికకే చెల్లిందని కన్నడ నెటిజన్స్ దుమ్మెత్తి పోస్తున్నారు.

# తండేల్ కు మరో వారం కలిసొచ్చిందిగా!



యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య ఇప్పుడు తండేల్ సినిమా సక్సెస్‌తో ఫుల్ జోష్ మీదున్నాడు. చైతన్య హీరోగా నటించిన తండేల్ సినిమా ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. శ్రీకాకుళం జిల్లా మత్స్యలేశ్వరం గ్రామానికి చెందిన కొందరి మత్స్యకారుల జీవితంలో జరిగిన కొన్ని యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కింది. చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా భారీ వసూళ్లు రాబడుతుంది. రూ.100 కోట్ల మార్క్ దిశగా పరుగులెడుతున్న తండేల్ సినిమాకు పోటీ ఏమీ లేకపోవడంతో బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా మంచి రన్ తో కొనసాగుతుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు బ్లాక్ బస్టర్ తండేల్ సినిమాకు మరో అంశం బాగా కలిసొస్తుంది. వాలెంటైన్స్ డే సందర్భంగా నిన్న తెలుగులో రెండు సినిమాలు రిలీజ్ అయ్యాయి. అవి బ్రహ్మా ఆనందం విశ్వక్ సేన్ లైలా సినిమాలు. అయితే ఈ రెండు సినిమాలకూ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ రాలేదు. బ్రహ్మా ఆనందం యావరేజ్ అంటుంటే, లైలాను మాత్రం డిజాస్టర్‌గా తేల్చేశారు. దీంతో ఈ అంశం తండేల్‌కు కలిసిరానుంది. బాలీవుడ్ నుంచి ఛావా రిలీజైనప్పటికీ ఆ ఎఫెక్ట్ టాలీవుడ్ లో పెద్దగా ఉండదు. ఎలాగూ తెలుగు ఆడియన్స్ సపరేట్ గా ఉంటారు కాబట్టి బాలేని సినిమాలైన బ్రహ్మా ఆనందం, లైలా సినిమాలకు వెళ్లడం కంటే అవసరమైతే మరోసారైనా తండేల్ సినిమాకే వెళ్తారు. మొత్తానికి ఈ రెండు సినిమాలకు మంచి టాక్ రాకపోవడంతో క్రమంగా తండేల్ కు టికెట్ సేల్స్ పెరుగుతున్నాయి. నాగ చైతన్య హీరోగా నటించిన ఈ సినిమాలో చైతన్యకు జోడీగా సాయి పల్లవి నటించింది. తండేల్ లో రాజు, సత్య పాత్రలకు ఫిదా అవని వారుండరనే రీతిలో వీరిద్దరూ ఇందులో నటించారు. దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ సినిమాను అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మించాడు. మొత్తానికి ఈ సినిమాతో నాగ చైతన్య సాలిడ్ హిట్ అందుకున్నాడు.

# ప్రముఖ నటుడిని పెళ్లాడిన టాలీవుడ్ హీరోయిన్



టాలీవుడ్ ట్యాలెంటెడ్ హీరో అడివి శేష్ సరసన నటించింది ప్రియా బెనర్జీ. సందీప్ కిషన్, నారా రోహిత్ లాంటి యువహీరోల చిత్రాల్లోను నటించింది. ఇప్పుడు ఈ బ్యూటీ ప్రముఖ బాలీవుడ్ నటుడిని పెళ్లాడింది. అతడితో కొన్నేళ్లుగా డేటింగ్‌లో ఉన్న ప్రియా ఎట్టకేలకు పెళ్లితో సెటిలైంది. ప్రియా ఇంతకీ ఎవరిని పెళ్లాడింది? అంటే...! జన్నే తు యా జానే నా, ధోబీ ఘాట్, బాఘి 2, దమ్ మారో దమ్ వంటి చిత్రాలలో తన పాత్రలతో యువతరంలో భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న ప్రతీక్ బబ్బర్ బాలీవుడ్‌లో అత్యంత పాపులర్ నటులలో ఒకరు. అతడు ప్రియా బెనర్జీతో చాలా కాలంగా డేటింగ్‌లో ఉన్నాడు. ప్రేమికులరోజున (14 ఫిబ్రవరి 2025న) నటి ప్రియా బెనర్జీని వివాహం చేసుకున్నాడు. ఈ జంట తమ వివాహాన్ని ధృవీకరిస్తూ కొన్ని పెళ్లి ఫోటోలను షేర్ చేయగా అవి వైరల్ గా మారుతున్నాయి! ప్రతీక్ తల్లి, దివంగత నటి స్మితా పాటిల్ ఇంటి వెలుపల మీడియాను ఈ జంట పలకరించారు. ప్రతీక్ ఇంట్లోనే వివాహ వేడుక జరిగింది. ఇటీవల నవ వధువు ప్రియా బెనర్జీ తన ఇన్‌స్టాలో పెళ్లికి సంబంధించిన కొన్ని గ్లింప్స్‌ను షేర్ చేసారు. ఈ పెళ్లిలో ప్రతీక్ బబ్బర్ పెళ్లి మండపానికి వచ్చి ఆచారాల కోసం తన పక్కన కూర్చోవడం చూసి ప్రియా భావోద్వేగానికి గురైన క్షణానికి సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. వివాహానంతరం నవవధూవరులు పార్టీ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ప్రతీక్ – ప్రియా పెళ్లిలో ఎంపిక చేసిన అతిథులు.. సన్నిహితులు, కుటుంబ సభ్యుల నుండి శుభాకాంక్షలను అందుకున్నారు. వేదికపై పాటల కార్యక్రమం ఆకట్టుకుంది. ప్రతీక్ బబ్బర్ పాపులర్ సినీకుటుంబం నుంచి వచ్చిన నటవారసుడు. రాజ్ బబ్బర్ – దివంగత నటి స్మితా పాటిల్ దంపతుల కుమారుడు. అతడి తల్లి ప్రసవ సమస్యల కారణంగా మరణించడం ఒక విషాదం. తన తల్లితో సమయం గడపకపోయినా ప్రతీక్ ఎల్లప్పుడూ ఆమెపై ఎంతో ప్రేమాభిమానాలను చాటుకుంటూనే ఉన్నాడు. పెళ్లిలోను తన తల్లిని సంస్మరిస్తూ నివాళులర్పించాడు. ఈ పెళ్లిలో, తరుణ్ తహిలియాని రూపొందించిన కస్టమ్ వివాహ దుస్తులలో నవవధూవరులు కనిపించారు.

# తన వాలెంటైన్‌ను పరిచయం చేసిన త్రిష



సౌత్ స్టార్ హీరోయిన్ త్రిష ఎప్పుడూ ఏదో విషయం పేరిట వార్తల్లో నిలుస్తూనే ఉంటుంది. అప్పట్లో ఎంగేజ్‌మెంట్ చేసుకుని, తర్వాత పెళ్లి క్యాన్సిల్ చేసుకోవడం, స్టార్ హీరోలతో రిలేషన్‌షిప్స్, ఇలా పలు వివాదాలతో అమ్మడు వార్తల్లో నిలిచింది. గత కొన్నాళ్లుగా విజయ్ తో త్రిష రిలేషన్ లో ఉందని టాక్ నడుస్తున్న విషయం తెలిసిందే. అయితే విజయ్ తనకు అసలు నచ్చడని చెప్పి అందరి నోళ్లు మూయించిన త్రిష ప్రస్తుతం సింగిల్ గానే ఉంటుంది. రీసెంట్ గా వాలెంటైన్స్ డే సందర్భంగా త్రిష తన వాలెంటైన్ ను అందరికీ పరిచయం చేసింది. వాలెంటైన్ అనగానే అందరూ త్రిషకు లవర్ ఉన్నాడా అనుకోవచ్చు. త్రిష తనకు వాలెంటైన్ అని చెప్పి పరిచయం చేసింది తన పెంపుడు కుక్క ఇజ్జీని. అందుకే తెలంగాణకు ఈ నెల 2న ఇజ్జీని త్రిష దత్తత తీసుకుందట. ఇజ్జీ తనను సేవ్ చేసిందని, లైఫ్ లోకి వెలుగు అవసరమనుకున్న టైమ్‌లో తనకు ఇజ్జీని ఇచ్చినందుకు లోగేష్ బాలా థాంక్యూ, నా కోసం ఆ దేవుడు పంపిన బుజ్జి చిన్నారి, ఎప్పటికీ నువ్వే నా వాలెంటైన్ అంటూ త్రిష ఇజ్జీతో దిగిన ఫోటోలను షేర్ చేస్తూ రాసుకొచ్చింది. ఇక త్రిష కెరీర్ విషయానికి వస్తే ముందు సైడ్ క్యారెక్టర్లు చేసిన అమ్మడు వర్షం సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయమైంది. మొదటి సినిమానే మంచి హిట్ కావడంతో ఆ తర్వాత త్రిష వరుస పెట్టి అవకాశాలందుకుంది. తర్వాత కొన్నేళ్ల పాటూ ఇండస్ట్రీకి గ్యాప్ ఇచ్చిన త్రిష 96 మూవీతో రీఎంట్రీ ఇచ్చింది.ఏ2025 తన కెరీర్లో కేవలం కమర్షియల్ సినిమాలే కాకుండా లేడీ ఓరియెంటెడ్ సినిమాలు కూడా చేసి త్రిష ఆడియన్స్ ను ఇంప్రెస్ చేసింది. ప్రస్తుతం అమ్మడు తెలుగులో మెగాస్టార్ చిరంజీవితో కలిసి విశ్వంభర సినిమాలో నటిస్తుంది. ఈ సినిమాతోనే త్రిష టాలీవుడ్ లోకి రీఎంట్రీ ఇవ్వనుంది. ఇవి కాకుండా పలు తమిళ సినిమాల్లో త్రిష నటిస్తోంది.

# చాంపియన్స్ ట్రోఫీ ఫుల్ స్క్వాడ్స్.. ఆ 3 జట్లతో భారత్‌కు యమా డేంజర్



**న్యూఢిల్లీ–నవభూమి:** ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీకి టైమ్ దగ్గర పడుతోంది. ఐసీసీ ట్రోఫీ కోసం మరో నాలుగు రోజుల్లో మహా సంగ్రామం మొదలుకానుంది. ఈసారి భారత జట్టు హాట్ ఫేవరెట్‌గా కనిపిస్తోంది. వన్డే వరల్డ్ కప్–2023 రన్నరప్ కావడం, టీ20 ప్రపంచ కప్–2024ను గెలుచుకోవడం, ఈ ఫార్మాట్‌టో తిరుగులేని రికార్డు ఉండటం, టీమ్ నిండా స్టార్లు ఉండటం, ఇంగ్లండ్‌ను చిత్తు చేసి దూకుడు మీద ఉండటంతో భారత జట్టును టైటిల్ ఫేవరెట్‌గా ఎక్స్‌పర్ట్స్ అంచనా వేస్తున్నారు. అయితే రోహిత్ సేనకు ప్రధానంగా 3 జట్లతో యమా డేంజర్ ఉందని హెచ్చరిస్తున్నారు. మరి.. ఆ మూడు జట్లు ఏవి? అసలు ఏయే టీమ్ ఫుల్ స్క్వాడ్ ఎలా ఉంది? అనేది ఇప్పుడు చూద్దాం..

**ఆదమరిస్తే అంతే సంగతులు!**

చాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఉన్న గ్రూప్‌లోనే బంగ్లాదేశ్, చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్, ప్రమాదకర న్యూజిలాండ్ ఉన్నాయి. ఇందులో పాక్ డేంజరస్‌గా కనిపిస్తోంది. ఆ టీమ్ ఈ మధ్య వన్డేల్లో బాగా పెర్ఫార్మ్ చేస్తోంది. దానికి తోడు సొంతగడ్డపై టోర్నీ జరుగుతుండటం, తమ దేశంలో ఆడేందుకు భారత్ నో చెప్పడంతో కసి మీద ఉంది. అందుకే ఆ టీమ్‌తో రోహిత్ సేన జాగ్రత్తగా ఉండాలి. అలాగే ఫేవరెట్లు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, న్యూజిలాండ్‌తోనూ మనకే డేంజరే. కమిన్స్ సహా పలువురు స్టార్లు లేకపోయినా కంగారూలను తక్కువ అంచనా వేయడానికి లేదు. మనతో సిరీస్ ఓడిపోయారని ఇంగ్లీష్ టీమ్‌ను లైట్ తీసుకోలేం. కివీస్ కీలక మ్యాచుల్లో ఎలా ఆడుతుందో చెప్పాల్సిన పని లేదు.

# బీసీసీఐకి భారీగా బొక్క పెట్టిన స్టార్ బ్యాటర్.. ఖర్చు తడిసి మోపెడు



**న్యూఢిల్లీ–నవభూమి:** భారత క్రికెట్ ఎన్నడూ లేనంతగా ఈ మధ్య తెగ వార్తల్లో నిలిచింది. దానికి వరుస ఓటములు ఒక కారణమైతే, మరొకటి ఆటగాళ్ల వ్యవహార శైలి అనే చెప్పాలి. న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ సిరీస్‌ల్లో భారత్ దారుణ పరాభవాలు మూటగట్టుకుంది. ఈ రెండు సిరీస్‌ల్లో అట్టర్ ఫ్లాప్ అయిన కొందరు సీనియర్లు జట్టులో నుంచి తప్పుకోకుండా పట్టుకొని వేలాడటం కూడా వివాదాస్పదంగా మారింది. ముఖ్యంగా కంగారూ సిరీస్ ఓటమితో టెస్టుల్లో టీమిండియా ప్రతిష్ట మసకబారింది. ఎన్నో డిస్కషన్స్, కాంట్రవర్సీలకు దారితీసిన ఈ సిరీస్‌కు సంబంధించి మరో ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. అదేంటో ఇప్పుడు చూద్దాం..భారత క్రికెట్ బోర్డుకు కొందరు సీనియర్లు భారీగా బొక్క పెట్టారనే ప్రచారం నడుస్తోంది. బోర్డుకు ఖర్చు తడిసి మోపెడు అయ్యేలా చేశారట బడా స్టార్లు. ఆసీస్ టూర్‌లో అవసరం లేకపోయినా కొందరు ఆటగాళ్లు భారీగా లగేజీలు తీసుకెళ్తూ బోర్డు ఖజానాకు లక్షల్లో నష్టం కలిగించారట. ఒక ఆటగాడైతే ఏకంగా 250 కిలోల విలువైన లగేజీని ఆ టూర్ నుంచి స్వదేశానికి తీసుకొచ్చాడట. ఆ పర్యటనలో 27 బ్యాగుల్ని తనతో ఉంచుకున్నాడట. అందులో కొన్ని బ్యాగులు అతడి ఫ్యామిలీకి చెందినవైతే, మరికొన్ని అసిస్టెంట్స్‌వని తెలుస్తోంది. ఇందులో అతడి సొంత లగేజీ 17 బ్యాగులు అని సమాచారం.

# ఆర్‌సీబీ అదిరే బోణీ



**వడోదర–నవభూమి:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) మూడో సీజన్‌కు అదిరే ఆరంభం. కీలక ఆటగాళ్లు గాయాలతో జట్టుకు దూరమైనా డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) అద్వితీయ ఆటతీరుతో ఆకట్టుకుంది. గుజరాత్ జెయింట్స్‌పై 202 పరుగుల రికార్డు ఛేదనను సైతం మరో 9 బంతులుండగానే ముగించింది. చివర్లో రిచా ఘోష్ (27 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సర్లతో 64 నాటౌట్) బౌలర్లను చెడుగుడు ఆడేసుకుంది. శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 201 పరుగులు చేసింది. గార్డ్‌నర్ (37 బంతుల్లో 3 ఫోర్లు, 8 సిక్సర్లతో 79 నాటౌట్), బెథ్ మూనీ (42 బంతుల్లో 8 ఫోర్లతో 56) అర్ధసెంచరీలు సాధించారు. పేసర్ రేణుకా సింగ్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఛేదనలో బెంగళూరు 18.3 ఓవర్లలో 4 వికెట్లకు 202 పరుగులు చేసి గెలిచింది. ఎలిస్ పెర్రీ (34 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో 57), కనికా అహూజా (13 బంతుల్లో 4 ఫోర్లతో 30 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. గార్డ్‌నర్‌కు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా రిచా ఘోష్ నిలిచింది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**